సత్య
కేంద్రిత
రూపాంతరం
మాడ్యూల్

# ఉప్పు మరియు వెలుగు

# బోధకుని మార్గదర్శి

Truth Centered Transformation—Module: Marriage & Family. Copyright ©2017 Reconciled World, Phoenix, Arizona, United States of America. www.reconciledworld.org

This work is made available under the terms of the Creative Commons Attribution–ShareAlike 3.0 license. You are permitted and encouraged to adapt the work, and to copy, distribute, and transmit it under the following conditions:

**Attribution** – You must attribute the work by including the following statement: Copyright © 2017. Published by Reconciled World (www.reconciledworld.org) under terms of the Creative Commons Attribution–ShareAlike 3.0 license. For more information, see www.creativecommons.org.
**Non-Commercial** – You may not use this work for commercial purposes.

If you are interested in translating this material, please contact info@tctprogram.org.

All scripture quotations, unless otherwise indicated, are taken from the Holy Bible, New International Version®, NIV®. Copyright ©1973, 1978, 1984, 2011 by Biblica, Inc.TM. Used by permission of Zondervan. All rights reserved worldwide. www.zondervan.com. The “NIV” and “New International Version” are trademarks registered in the United States Patent and Trademark Office by Biblica, Inc.TM.

# విషయ సూచిక


**విషయ సూచిక**

**పాఠము -1 ఉప్పు**

పరిచయం : ఉప్పు

మీరు ఉప్పై ఉన్నారు

మీరు ఉప్పువలె ఉండండి

ముగింపు

**పాఠము -2 వెలుగు**

పరిచయం

అంధకారంలో ఉన్న సమాజాన్ని గూర్చిన కథ

ఉప్పు మరియు వెలుగైయున్న సంఘాల కథలు

ముగింపు

**పాఠము -3 దేవునిని మహిమపరచుట**

పరిచయం - దేవునికి విలువైనది

మన జీవితాలు దేవునిని మహిమపరచుట

దేవుని రాయబారులం

ముగింపు

**పాఠము -4 నిజమైన శిష్యత్వం**

పరిచయం

1వ గుణం - ప్రేమ కార్యాలు లేనట్టి నియమాలు

2వ గుణం - ప్రేమ లేనట్టి ప్రేమ కార్యాలు

3వ గుణం - ప్రేమతో నింపబడిన హృదయపు ప్రేమ కార్యాలు

ప్రేమ ఏవిధంగా కార్యంచేస్తుంది

ప్రేమకు మూలాధారం

ప్రేమలో ఎదగడం

మీ గుణం

ముగింపు

**పాఠము -5: పాపమును తీసివేయుట & మనస్సు నూతనపరచుట**

పరిచయం - మన ఉప్పు స్వభావాన్ని కోల్పోవడం

పాపమును తీసివేయుట

పాపమును జయించుటకు మెట్లు

పాపమును తీసివేయుట
మన మనస్సులను నూతనపరచుట
ముగింపు
**పాఠము -6 : చెడుతో మంచిని భర్తీచేయుట**
పరిచయం - చెడుతో మంచిని భర్తీచేయుట
పాపమును జయించుటను సాధన చేయుట
**పాఠము -7 : ప్రేమను అభ్యాసం చేయుట**
పరిచయం
ప్రేమను అభ్యాసం చేయడం అంటే ఏమిటి?
ప్రేమ యొక్క క్రమశిక్షణు అభ్యాసం (సాధన) చేయవలసిన స్థలాల్లు
ముగింపు
**పాఠము -8: ఆజ్ఞలు, పర్యవసానాలు మరియు తీర్మానాలు**
పరిచయం
పర్యవసానాలు
తీర్మానాలు
ముగింపు
**పాఠము -9 : క్రియ చేయుటకు తీర్మానించుకొనుట**
పరిచయం - మార్పు చెందిన గ్రామం
ప్రేమ కార్యాల యొక్క రకాలు
నిరంతరం కొనసాగే బోధ
ప్రణాళిక ప్రక్రియ
తీర్మానమును వ్రాయుట
తీర్మానమును రాయడంలో 20 నిమిషాలు గడపటం
ముగింపు
**పాఠము -10 : ప్రేమించే జీవిత విధానం**
పరిచయం - సేవచేసే జీవిత విధానం
ప్రేమ కార్యాలను ప్రోత్సహించుటకు అయిదు మార్గాలు
ముగింపు
**పాఠము -11 : ముగింపు - నమ్మకంగా నిలిచిఉండటం**
పునఃసమీక్ష
నమ్మకంగా నిలిచి ఉండటం
ముగింపు

## **పాఠము 1 - ఉప్పు**

**ప్రాముఖ్యమైన ఆలోచనలు / ఉద్దేశ్యాలు:**

1. క్రీస్తు ప్రేమను లోకానికి వివరించడానికి సంఘాన్ని (చర్చిని) వాడుకోవాలని దేవుడు తలంచుచున్నాడు.
2. ప్రేమించడానికి మరియు మన జీవితాల్లో మాత్రమే గాక సమాజంలో కూడా మార్పు తీసుకురావడానికి, వ్యక్తిగతంగానూ, సంఘంగానూ పిలువబడ్డాము.

**సామాగ్రి (మెటీరియల్స్):**

- పరిచయం : ఉప్పు డబ్బా
- పాత్రధారణకు సూచనలు / కథ (కార్యచరణ ఎంపిక - 1)
- ఉప్పు వేసిన మరియు ఉప్పు వేయని సాధారణ ఆహారం (కార్యచరణ ఎంపిక - 2)
- చెంచా (స్పూన్)
- పళ్ళెం లేదా గిన్నె

**పరిచయం : ఉప్పు:-**

---

సహాయకునికి సూచనలు : ఉప్పుతో ఉన్న గిన్నెను పట్టుకోవాలి లేదా గదిలో ఉన్నవారంతా ఉప్పును చూచునట్లు దానిని వారి యొద్దకు పంపాలి.

- ఇది ఏమిటి?
- దీనిని దేని కొరకు ఉపయోగిస్తారు? భద్రపరచడానికి / రుచి కోసం / శుద్ధి చేయడానికి / మొ॥నవి

కొన్ని వస్తువులను / పదార్ధాలను ఉత్తమమైన వాటిగా చేయడానికి ప్రాథమిక మరియు అద్భుతమైన మార్గం! వాస్తవానికి, ఉప్పు మన శరీరానికి ఎంతో ప్రాముఖ్యం: <u>ఇది లేకుండా మనం జీవించలేము.</u>

యేసు, క్రైస్తవులు ఎవరైవున్నారో చెప్పడానికి ఉప్పును ఒక సూచనగా, గుర్తుగాను ఉపయోగించారు. మన సమాజానికి మనం ఏవిధంగా ఉప్పుగా ఉండగలమో ఈ రోజు మనం తెలుసుకుందాం.

**మీరు ఉప్పై ఉన్నారు**

---

మత్తయి 5:13 చదవండి

"మీరు లోకమునకు ఉప్పయి యున్నారు,
ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును?
అది బయట పారవేయబడి, మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని మరి దేనికి పనికిరాదు".

ఈ లేఖన భాగంలో, యేసు తనను వెంబడించే వారితో మాట్లాడుతున్నాడు. ఆయనను వెంబడిస్తూవున్న మనతో కూడా ఆయన మాట్లాడుతూ ఉన్నాడు! యేసు ప్రభువు నివసించిన కాలంలో, ఉప్పు ఎంతో విలువైనదిగానూ, అమూల్యమైనది గానూ పరిగణించేవారు. అది ఎంతో విలువైనది. యేసు, ఆయనను వెంబడించేవారు ఎంతో విలువైనవారని తెలుసుకోవాలని ఆశపడుతున్నాడు.

మీరు ధైర్యపరచబడండి! మీ సమాజంలో ప్రేమకు ఉనికిగా ఉండుటకు యేసు మిమ్మల్ని పిలిచాడు, ఎందుకంటే ఆయన మీకు విలువనిస్తున్నాడు!

కొన్ని క్షణాలు సమయాన్ని తీసుకొని, క్రీస్తు తన సంఘమైన మనపై ఉంచిన విలువను బట్టి ఒకరినొకరం ప్రోత్సహించుకొంటూ, ఆనందిద్దాము.

సహాయకునికి (ఫెసిలిటేటర్) సూచనలు: బృంద సభ్యులలో, వారు సాక్ష్యమివ్వగలిగిన ప్రేమ కార్యాన్ని గూర్చిన ప్రోత్సాహకర మాటను పంచుకొనుటకు ఇద్దరు లేదా ముగ్గురికి అవకాశమివ్వాలి లేదా బృంద సభ్యులలో మరొకరిని అభినందించుటకు అవకాశం ఇవ్వాలి.

**ఉప్పు వలె ఉండండి:-**

---

ఉప్పు యొక్క ఉపయోగాన్ని వివరించుట చేత, ఆయన వెంబడించే వారమైన మనకు ఆయన ఇస్తున్న గొప్ప విలువచేత, మన సమాజానికి మనమెంతో చేయగలమని యేసు మనకు బోధిస్తున్నాడు. ఆయన, మనం ఉప్పువలె ఉండగలమని, ఉప్పువలె ఉండాలని స్పష్టం చేస్తున్నాడు.

**కార్యచరణ ఎంపిక:-**

ఈ క్రింది వాటిలో ఆప్షన్ 1 లేదా 2ను ఎంపిక చేసుకొనండి

**ఆప్షన్ - 1: పాత్రను పోషించుట (Role play)**

"నేను లెక్కలు చేయలేను"

అవసరమైనవి : 1) దుకాణదారుడు, 2) కొనేవారు, 3) అమ్మకానికి ఉంచిన ఉప్పు

సన్నివేశం : దుకాణదారుడు, తన దుకాణంలో ఉప్పు అమ్ముతున్నాడు, కొనే వ్యక్తి ఉప్పుకొనడానికి దుకాణం దగ్గరకు వచ్చాడు.

కొనడానికి వచ్చిన మొదటి వ్యక్తి ఉప్పు కొనడానికి దుకాణంలోనికి వచ్చి, ఉప్పు యొక్క ధరను గూర్చి అడిగాడు. దుకాణం యజమాని ఉప్పు ఇస్తాడు, కొనేవ్యక్తి వెల చెల్లిస్తాడు, దుకాణం యజమాని చిల్లర తిరిగి ఇస్తాడు.

ఉప్పుని కొన్న మొదటి వ్యక్తి బయటకు వచ్చి, చిల్లర లెక్కపెట్టుకొని, షాపు యజమాని ఎక్కువ చిల్లర

ఇచ్చాడని గ్రహిస్తాడు. అతను తనలో తాను నవ్వుకొని, ఇలా అంటాడు "ఈ రోజు నాకు ఎంతో మంచి రోజు! ఆ షాపు యజమాని నాకు ఎక్కువ చిల్లర ఇచ్చేసాడు. ఎలాంటి చదువు రాని వ్యక్తి: అతడు / ఆమెకు కనీసం కూడికలు కూడా రాదేమో హా హా!! ఉప్పు కొన్న మొదటి వ్యక్తి అక్కడి నుండి వెళ్లిపోతాడు.

కొనడానికి వచ్చిన రెండవ వ్యక్తి దుకాణం లోపలికి వచ్చి, ఉప్పు కొని అతను కూడా షాపు యజమాని యొద్ద నుండి ఎక్కువ చిల్లర తీసుకున్నాడు.

రెండవ వ్యక్తి కూడా షాపు నుండి బయటకు వెళ్తు, తనకిచ్చిన చిల్లర లెక్కపెట్టుకొని, షాపు యజమాని తనకు ఎక్కువ చిల్లర ఇచ్చాడని గ్రహించాడు!! రెండవ వ్యక్తి దయగలవాడు కనుక ఇలా అనుకున్నాడు, "అయ్యో షాపు యజమాని, నాకు ఇవ్వవలసినదానికంటె ఎక్కువ చిల్లర ఇచ్చాడు. అతను / ఆమె పొరపాటు చేసారు మరియు ఇలానే చేస్తూపోతే తన వ్యాపారంలో నష్టం వస్తుంది".

కొనడానికి వచ్చిన రెండవ వ్యక్తి, షాపు యజమాని దగ్గరకు తిరిగి వెళ్లి, దేవుని గురించి గాని లేదా సంఘం గురించి కాని మాట్లాడలేదు, కానీ తనకు రావలసిన దానికంటే ఎక్కువ చిల్లర వచ్చిందని చెప్పి, ఎక్కువ వచ్చిన చిల్లర తిరిగి ఇచ్చేసాడు.

అప్పుడు ఆ షాపు యజమాని ఇలా చెప్పాడు, 'మీకు చాలా వందనాలు, నేనెప్పుడు చదువుకోవడానికి స్కూల్‌కి వెళ్లలేదు, నాకు లెక్కలు చేయడం అంతగా రాదు. ఇది నా వ్యాపారానికి పెద్ద సమస్యగా ఉంది. లెక్కలు మరింత మంచిగా చేయాలని నేను అనుకొంటున్నాను.

కొనడానికి వచ్చిన రెండవ వ్యక్తి, షాపు యజమాని పట్ల ఎంతో సానుభూతి చూపి, ఇది వాస్తవంగా పెద్ద సమస్యే అని ఒప్పుకొన్నాడు. అతను, షాపు యజమాని, తన వ్యాపారం అభివృద్ధి చేసుకొనునట్లు, లెక్కలు మంచిగా చేయుటకు మరియు ఇతర వ్యాపార మెళకువలు నేర్పుటకు సహాయం చేస్తానని చెప్పాడు.

కొనడానికి వచ్చిన రెండవ వ్యక్తి అక్కడి నుండి వెళుతూ ఉంటే, షాపు యజమాని అతనికి ఎంతగానో కృతజ్ఞతలు చెప్పాడు.

ఈ క్రింది ప్రశ్నలు అడిగి, వారి స్పందన కొరకు వేచి ఉండండి:

- ఇక్కడ ఉన్న పాత్రలలో క్రైస్తవులు ఎవరు అనే విషయం మనం తెలుసుకోగలమా? **లేదు మనకు తెలియదు**
- క్రైస్తవునివలె వీళ్ళలో ఎవరు బాగా నటించారు?
- కొనడానికి వచ్చిన రెండవ వ్యక్తి చాలా యదార్థపరుడు... కాని ఇంకా ఏ ఇతర విషయాలలో ఆయన ఉప్పువలె నటించాడు? **షాపు యజమాని లెక్కలు చేయడంలో నైపుణ్యతను అభివృద్ధి పరచుకొనుటకు మరియు ఇతర విషయాలలో ఉత్తమంగా ఉండగలుగుటకు సహాయం చేస్తానని చెప్పాడు.**

ఆప్షన్ -2: ఆహారాన్ని రుచి చూచుట:

స్థానికంగా ప్రధానమైన ఒక ఆహార పదార్థాన్ని ఉప్పులేకుండా సిద్ధపరచండి, బృంద సభ్యులను, ఆ ఆహారాన్ని రుచి చూడమని చెప్పండి, తరువాత సరిపడినంత ఉప్పు ఆ ఆహార పదార్థంలో వేసిన తరువాత, ఉప్పుతో ఉన్న

ఆ ఆహారాన్ని రుచి చూడమని చెప్పండి. ఆరెండిటిని పోల్చి చూడమని చెప్పండి.

⇨ ఆహారంలో ఉప్పు వేయడానికి ముందు, వేసిన తరువాత రుచి ఎలా ఉంది? చప్పగా / రుచికరంగా ఆస్వాదించదగినట్లు / ఆస్వాదించలేనట్లు

గత పాఠ్యభాగంలో, దేవుని మార్గాలను అనుసరించడం మన వ్యక్తిగత జీవితాలు ఎంతగా అభివృద్ధి చెందుతాయో, చెందగలవో నేర్చుకున్నాం. ఇప్పుడు మనం, మనం జీవితాలు మన చుట్టూ ఉన్న సమాజంలో మార్పు తీసుకొనిరావడానికి ఉద్దేశించబడినవని ఈ నాటిక ద్వారా మరియు వాక్యం ద్వారా నేర్చుకుందాం. ఆహారంలో ఉప్పు వేసినపుడు అది మరింత ఉత్తమమైన రుచిని ఇస్తుంది. మనం మన సమాజాలలోనికి వెళ్ళినప్పుడు, మనం మన చుట్టూ ఉన్నవారిని ఉత్తమంగా మార్చగలము.

ప్రతి రోజు మనం మన సమాజంతో సంభాషిస్తూ ఉంటాం! దీని అర్థం మన సమాజంలో మనం ఉప్పులాగా ఉండగలిగే అవకాశాలు ప్రతిదినం ఉన్నాయి. ప్రతిరోజు మనం చేసేపనులు అంతప్రాముఖ్యమైనవిగా కనబడలేకపోవచ్చు, కాని యేసు, చిన్నదేదైనా గొప్ప మార్పుని తీసుకురాగలడని చెప్పడానికి ఉప్పుని ఒక చిహ్నంగా ఉపయోగించాడు.

**చిన్న బృందాల కార్యచరణ:-**

3 లేదా 4 బృందాలలో, ప్రతిరోజు మీరు సమాజంతో సంభాషించగలిగే సంబంధం కలిగివుండగలిగే కొన్ని ప్రాముఖ్యమైన మార్గాలు చెప్పండి. ఇవి ప్రతిరోజు జరిగేవి కావచ్చు లేదా వారానికి ఒకసారి జరిగేవి కావచ్చు. (మొక్కజొన్నలు పిండి పట్టించడానికి మిల్‌కి వెళ్లడం, మార్కెట్‌లో షాపింగ్ చేయడం, కొనడం, అమ్మడం, నీరు పట్టుకోవడం మొ॥నవి).

తరువాత, మీరు చెప్పిన రోజువారి పనుల్లో ఒకటి ఎంపిక చేసుకొని, ఆ పని చేస్తున్నప్పుడు ప్రేమను కనబరిచే కొన్ని ఆలోచనలను పంచుకొనండి. మీ ఆలోచనలు బృందమంతటితో పంచుకొనండి.

**ప్రదర్శన (Demonstration):-**

ఒకవేళ మీ ఆహారంలో ఉప్పు ఎక్కువ మొత్తంలో పడితే ఏమవుతుంది? (దాని రుచి చాలా చెడ్డగా ఉంటుంది)

ఒక స్పూన్ నిండుగా ఉప్పు తీసుకొనండి, ఈ స్పూన్ నిండా ఉన్న ఉప్పుని తినడానికి ఇష్టపడుతున్నారేమో అడగండి (లేదు).

ఖచ్చితంగా తినలేరు! ఉప్పు వ్యాపించడానికి ఉద్దేశించబడినది, ఉప్పుని ప్లేట్ / గిన్నె / టేబుల్‌పై చల్లడం ద్వారా ప్రదర్శించండి / వివరించండి.

బృందానికి ఈ చిన్న సత్యాన్ని గుర్తుచేయండి: ఉప్పు వ్యాపించుటకు ఉద్దేశించబడినది. ఒకవేళ ఉప్పుని (అంటే స్పూన్‌లోనే ఉంచినట్లయితే), ఇతరులను ప్రేమించమని దేవుడు మనకు ఇచ్చిన ఆజ్ఞకు విధేయతను చూపలేము (అంటే వ్యాపింపచేయడం) ఉప్పు యొక్క అవసరత ఎక్కడ ఉందో ఆలోచించండి. ఉప్పుదనంతో నిండియున్నవాటికి అవసరమా? మన జీవితం యొక్క ఉప్పు (ప్రేమతత్వం). ఇప్పటి వరకూ ఉప్పుని (ప్రేమను) పొందలేనివారికి వ్యాప్తి

చేయడానికి ఉద్దేశించబడింది. ప్రాముఖ్యంగా ఇప్పటికీ ఎవరైతే నమ్మలేదో వారికి అందించడానికి ఉద్దేశించబడింది.

ఒకవేళ మన జీవితాలు, మన చుట్టూ ఉన్నవాళ్ళ జీవితాలను మంచిగా మార్చకపోతున్నట్లయితే, బహుశా, యేసు ప్రభువు ఏవిధమైన క్రైస్తవ జీవితం జీవించాలని ఉద్దేశిస్తున్నాడో ఆ రీతిగా జీవించడం లేదు.

**ముగింపు:**

---

1) మీరు ఉప్పైవున్నారు. దేవుని ప్రజలుగా, మనం ఎంతో ఉన్నతమైన విలువను కలిగివున్నాం.
2) ఉప్పువలె ఉండండి, ప్రేమ కార్యాలు చేయడం ద్వారా, మన సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి మనం ఉద్దేశించబడ్డాము.

బృందం కలిసి ప్రార్థించండి, ఈ విషయాల కొరకు ప్రార్థించమని ముగ్గురు వ్యక్తులను అడగండి.

- ఆయనను వెంబడించేవారిమిగా దేవుడు మనయందు ఉంచిన విలువను బట్టి దేవునికి వందనాలు చెప్పండి.
- సమాజంలో ఉన్న ప్రజల కొరకు ప్రేమ కార్యాలు చేయుట యొక్క ప్రాముఖ్యతను నమ్మునట్లు, దేవుడిని మన హృదయంలో సంచరించమని అడగండి.
- మనల్ని ఎవరికి సేవ చేయడానికి దేవుడు కోరుకుంటున్నాడో వారిని చూపించమని అడగండి మరియు వారికి ఏవిధంగా ఉప్పువలె ఉండగలమో చూపమని అడగండి.

------ // ------

**పాఠము 2 - వెలుగు**

**ప్రాముఖ్యమైన ఆలోచనలు / ఉద్దేశ్యాలు:**

1. సంఘం, మన సమాజంలో క్రీస్తు ప్రేమను వివరించడానికి దేవుడు ఉద్దేశించిన పాత్ర.
2. మన సమాజానికి వెలుగువలె ఉండటం మాత్రమే నిరంతరం నిలిచివుండే మార్పునకు నిరీక్షణ.

**సామాగ్రి (మెటిరియల్స్):**

ముద్రించిన మూడు చిన్న కథలు

**పరిచయం:**

---

దేవుడు చేసిన సృష్టి అంతటిలో, వెలుగు మొట్టమొదటిది. ఉప్పులేకుండా ఎలాగైతే మనం జీవించలేమో, అదేవిధంగా వెలుగు లేకుండా కూడా మనం జీవించలేము - ఇది మన జీవితాలకు ఎంతో ప్రాముఖ్యమైనది!

ఒకవేళ సూర్యకాంతిగాని, విద్యుత్ వెలుగు గాని లేదా చంద్రుని వెలుగు గాని లేకపోయినట్లయితే, జీవితం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి?

ఏమి పెరగవు / ఎప్పటికి ఏమి చూడలేము, కనీసం మనం ముందు 1 మీటరు దూరంలో ఉన్నవాటిని కూడా చూడలేము.

తాను లోకమునకు వెలుగైయున్నానని యేసు చెప్పాడు (యోహాను 8:12). ఆయన లేకుండా మనం ఆత్మీయంగా జీవించలేము, లేదా అభివృద్ధి చెందలేము! మనం ఆయనను వెంబడించినట్లయితే, మనం కూడా జీవపు వెలుగును కలిగి ఉంటామని ఆయన వాగ్ధానం చేసారు! తరువాత, లోకమునకు మనం వెలుగైవున్నామని ఆయన మనల్ని పిలవడం చేత, ఆయన అనుచరులంగా ఆయన మనకు ఎంత విలువనిస్తున్నారో మరలా మనకు చూపించాడు. మరియు మన వెలుగుతో మనమేం చేయాలో కూడా చెప్పాడు:

**మత్తయి 5:14-16ను చదవండి:**

| |
|---|
| మీరు లోకమునకు వెలుగైయున్నారు: కొండమీద నుండి పట్టణం మరుగైయుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి. |

⇨ **లోకమునకు వెలుగై ఉండటం అంటే అర్ధం ఏమిటి?**

- అందరికీ వెలుగు నివ్వడం / రహస్యమైన వాటిపై వెలుగుని ప్రకాశింపజేయడం / సత్యాన్ని వెల్లడి పరచడం / అభివృద్ధికి సహాయపడటం.

- ⇨ **ఎవరికి వెలుగు ఉండాలి?**
  - ఇంటిలో ఉన్నవారికందరికీ, ప్రజలందరికీ
- ⇨ **యేసు మాటల ప్రకారం, మనం సత్యవెలుగును ప్రకాశింపజేస్తే ఏమవుతుంది?**
  - ఇతరులు మన సత్క్రియలను చూచి, పరలోకమందున్న తండ్రిని ఘనపరుస్తారు, దేవునిని మహిమపరుస్తారు.

దేవుడు సంఘానికి (అంటే క్రైస్తవులకు) ఈ ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన పనిని బాధ్యతను అప్పగించాడు! వెలుగుగా ఉండాలి! యేసు, తన ప్రేమ యొక్క వెలుగును, ఆయనను వెంబడించేవారికి ఇచ్చాడు. సంఘం లేకుండా, వేరే వెలుతురు లేదు: లోకంలో కేవలం చీకటి మాత్రమే ఉంది. ఒకవేళ, దేవుని ప్రజలు, వారి వెలుగుని ప్రకాశింపజేయాలని అనుకోకపోతే, వారి సమాజాలు చీకటిలోనే ఉండిపోతాయి. జీవపు వెలుగు లేకుండా, సమాజానికి నిరీక్షణ లేదు.

యేసు, తనను వెంబడించేవారిని (సంఘాన్ని) వారి సమాజానికి జీవపు వెలుగుగా ఉండుటకు ఉద్దేశించాలని ఎంతో స్పష్టంగా తెలియజేస్తున్నాడు. అవసరతలో ఉన్నవారికి సహాయం చేయడానికి, ఆరోగ్యం గురించి బోధించడానికి, విధవరాండ్రకు, అనాధలకు సేవచేయడానికి మొ॥లగు వాటికి ఉద్దేశించాడు.

ఈ పాఠ్యాంశంలో లోకం (ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు మొ॥నవి) ప్రయత్నాలు మరియు సంఘం (చర్చి) యొక్క ప్రేమ కార్యాల ద్వారా ప్రభావితం చేయబడిన అంధకారంలో / చీకటిలో ఉన్న కొన్ని సమాజాలను గూర్చిన కథలను విందాము. ప్రతి సమాజంలో వచ్చిన మార్పులలో ఉన్న తేడాలను గూర్చి చర్చిద్దాం మరియు ఏ సమాజం చీకటిలో నుండి వెలుగులోనికి వచ్చిందో చూద్దాం.

**చీకటిలో ఉన్న ఒక సమాజం యొక్క కథ:-**

---

**ఈ క్రింది కథను చదవండి: (లేదా తరగతిలోని ఒక వ్యక్తిని చదవమని చెప్పండి)**

ఒకానొకప్పుడు ఒక ద్వీపపు దేశం ఉండేది, అది ప్రపంచంలోనే అత్యంత పేద దేశం. 40 సంవత్సరాల పాటు దేశం యొక్క మరియు దాని ప్రజల యొక్క సమస్యలను, స్థితిని మెరుగుపరచడానికి, ప్రభుత్వము మరియు వేల సంఖ్యలో స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పథకాలను, ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాయి. మీరు ఊహించిన దానికంటె ఎక్కువ ధనం - మిలియన్ మిలియన్ల డాలర్ల ధనం - దేశాన్ని స్థిరపరడానికి, మెరుగుపరచడానికి ఖర్చుచేసారు. కాని ఏది కూడా మెరుగుపడలేదు. అక్కడి పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు.

ఆ ద్వీపంలోని ప్రజలు అతిగా శ్రమపడుతున్నారు మరియు వారికి భవిష్యత్‌పట్ల ఆశ, నిరీక్షణ కొద్ది మాత్రమే ఉన్నాయి. ప్రతి 10 మందిలో ఎనిమిది మంది సంపూర్ణంగా పేదరికంలోనే జీవిస్తున్నారు. దాదాపుగా అన్ని వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూసి వేయబడ్డాయి. ప్రతి 10 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే, ఏదో ఒక ఉద్యోగం కలిగివున్నారు. పిల్లలు కూడా శ్రమలు అనుభవిస్తున్నారు. ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరు నాలుగు సంవత్సరాల వయస్సు రాకమునుపే చనిపోతున్నారు.

వాళ్ళచుట్టూ చూస్తే పట్టణాలలో, గ్రామాలలో కూడా ఎటుచూసినా నిరాశనే వాళ్ళకు కనబడుతుంది. పట్టణాలలో, దాదాపు భయంకరంగా అధిక జనాభాతో నిండిన మురికివాడల్లో జీవిస్తున్నారు. ఇళ్ళు నివాసయోగ్యం కానివిగానూ,

స్థిరంగా లేనివిగానూ ఉన్నాయి, వీధులైతే చెత్తతో నిండివున్నాయి. నేరాలు నియంత్రించలేనివిగా మారాయి. రోడ్లు భయంకరమైన స్థితిలో ఉన్నాయి. అక్కడ త్రాగడానికి సరిపడినన్ని శుద్ధమైన నీళ్ళులేవు. గ్రామాల్లో పరిస్థితులు ఏమాత్రం మంచిగా లేవు. సంవత్సరాలుగా ప్రజలు చెట్లను నరికివేసారు, దాదాపుగా అడవులన్ని అంతరించిపోయాయి. దీనివల్ల నేల కోతకు గురై వాటివాటి కాలాల్లో వచ్చే వరదలు, తుఫానులు మృత్యుపాశాలుగా మారడంవల్ల ప్రజలకు ప్రకృతి నుండి భద్రత లేకుండాపోయింది. అక్కడి నేల సారాన్ని కోల్పోయి, పంటలు పండే పరిస్థితి లేకుండాపోయింది, మరియు రైతులు, తమ కుటుంబాలకు సరిపడ ఆహారాన్ని కూడా పండించలేకపోతున్నారు.

ఒకరోజు ఒక పెద్ద భూకంపం, ఆ చిన్న ద్వీపాన్ని కుదిపివేసింది. ప్రపంచంలో మునుపు వచ్చిన భూకంపాల్లో ఇది అత్యంత బలమైనది, పెద్దది. వేలమంది చనిపోయారు, మరియు అత్యవసర పరిస్థితిలో మిగిలివున్న కొన్ని కుటుంబాలను పూర్తిగా నాశనం చేసింది. పిల్లలు అనాథలైపోయారు, కుటుంబాలు పిల్లల్ని కోల్పోయాయి, కొన్ని ఫ్యాక్టరీలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు సంపూర్ణంగా నాశనమయ్యాయి, మరియు వ్యాధులు విస్తరించాయి. చాలా ధనం ఖర్చుచేసారు. చాలా కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. చాలా సంస్థలు సహాయం చేయడానికి వచ్చాయి. ప్రపంచమంతట ఉన్న చాలా ప్రభుత్వాలు వారి సహాయాన్ని అందించాయి. ఎంతో ధనాన్ని వెచ్చించినప్పటికీ, ఎంతో మంది అనుభవజ్ఞులు ఆలోచనలు చేసినప్పటికీ, అక్కడి పరిస్థితిలో ఏవిధమైన మార్పు కనబడలేదు.

ధనవనరులు, మరియు అనుభవజ్ఞుల ఆలోచనలు ఈ పేద దేశాన్ని బాగుచేయలేకపోయాయి. ఆలోచనలు మంచివైనప్పటికీ, అవి ఎక్కువ కాలం నిలబడలేదు. ఈ చిన్న దేశానికి ప్రపంచం ఏం చేసినప్పటికీ, ఏ మార్పు అక్కడ కనబడలేదు.

ఇది అమెరికా సంయుక్త రాష్ట్రాల దక్షిణ తీరప్రాంతానికి దగ్గర్లో ఉన్న హయాతి ద్వీపం యొక్క వాస్తవ కథ. పశ్చిమార్ధ గోళంలో ఇదే అత్యంత పేద దేశం.

**పెద్ద బృంద చర్చ:-**

ఈ వాస్తవ కథలో మార్పుకొరకు ఉపయోగించినది ఏమిటి? (ధనం, ఆలోచనలు, ప్రభుత్వం, సంస్థలు మొ॥నవి)

ఈ వాస్తవ కథ, ఈ దేశం అంధకారంలో ఉందని వివరిస్తుంది. బిలియన్ల డాలర్ల ధనం మరియు వేలకొద్దీ అనుభవజ్ఞుల ప్రయత్నాలు, ఈ దేశ పరిస్థితిని మెరుగుపరచలేదు. ఇలాంటి పరిస్థితి కేవలం హయాతి ద్వీపంలోనే కాదు, ప్రపంచమంతటా ఉంది. ఆఫ్రికాలో సంవత్సరాలుగా, ప్రభుత్వాలు, సంస్థలు, 50 బిలియన్ డాలర్ల ధనం ఖర్చుపెట్టి, వేల సంఖ్యలో అనుభవజ్ఞులైన వ్యక్తులను పంపిన తరువాత కూడా చాలా దేశాలు, అవి 20 సంవత్సరాల క్రితం కంటె ఇప్పుడు మరింత పేదరికంలో ఉన్నాయి!

- అంధకారాన్ని / చీకటిని తొలగించేది ఏమిటి? వెలుగు
- వెలుగు ఎవరు? సంఘం (చర్చ్)
- ఈ కథలో సంఘం పనిచేసిందా ? లేదు
- ఇతరులు, నిరంతరం నిలిచివుండే మార్పుని తీసుకొచ్చారా? (అంటే దేశానికి వెలుగుని తీసుకురాగలిగారా?) లేదు.

- ఎందుకు కాదు? ఎందుకంటే వారు వెలుగు కాదు కనుక

**ముగింపు :**

మానవ జ్ఞానం మరియు మానవ వనరులు, ప్రపంచాన్ని బాగుచేయడానికి సరిపోవు. కేవలం, దేవుడు - లోకానికి వెలుగైవున్న ఆయన సంఘం మాత్రమే చీకటిని వెలుగుగా మార్చి, నిరంతరం నిలిచివుండే మార్పుని తీసుకువస్తుంది.

## ఉప్పుగా మరియు వెలుగుగా ఉన్న సంఘాల కథలు:-

---

**చిన్న బృందాల కార్యచరణ:**

బృందాన్ని, మూడు చిన్న బృందాలుగా విభజించండి, ప్రతి బృందంలో చదివే వ్యక్తి ఒకరు ఉండాలి. ప్రతి బృందం క్రింద ఇవ్వబడిన కథలలో ఒకదానిని చదివి, ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. తరువాత బృందం ఆ కథను చదివి, బృందం మొత్తానికి సమాదానాలు ఇవ్వాలి. చదివే వ్యక్తి ఒకరు చదువుతున్నప్పుడు, ఒక గ్రామాన్ని సూచించే విధంగా బృందమంతా లేచి నిలబడాలి.

**1వ సమాజం:**

మా గ్రామంలో, ఎప్పుడైనా, ఎవరైనా అనారోగ్యం పాలైనప్పుడు, బూతవైద్యుడు, వచ్చి మందులు ఇవ్వడానికి బదులు, ఒదో ఒక జంతువును బలి ఇవ్వమని సలహా ఇచ్చేవాడు. క్రైస్తవులు వారి సంఘంలో టిసిటి కార్యక్రమం ద్వారా ఆరోగ్య సూత్రాలను గురించి నేర్చుకున్నప్పుడు, వారు నేర్చుకున్న పాఠాలను ఉపయోగించి వారికి, వారి ఇరుగుపొరుగు వారికి సాధారణంగా వచ్చే అనారోగ్యాలకు వైద్యం చేయడం మొదలుపెట్టారు. మా గ్రామంలో ఉన్నవాళ్ళమంతా, జంతువును బలి ఇవ్వకుండానే, మా సలహాను పాటించడం ద్వారా బాగుపడం మేము చూసాము. ఇప్పుడు మా గ్రామమంతా, అనారోగ్యానికి బలులు అర్పించడం మాని, అనారోగ్యానికి వైద్యం చేయించుకొనుటకు ప్రయత్నం చేస్తుంది. ఇది మా ధనాన్ని పొదుపు చేయడం మాత్రమే గాక, మమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది! ఇది, వారు వారి దేవుళ్ళను సేవించడం, వారి జీవితాలను ఉత్తమంగా మారుస్తున్నట్లు అనిపిస్తుంది. ఇది మన జీవితాలను కూడా ఉత్తమంగా మారుస్తుంది.

**2వ సమాజం:**

మా గ్రామంలో ఏదైనా పంటపోలాన్ని కోతకోయడానికి వచ్చినప్పుడు, ఆ పంట పొలం యజమాని ఊరి మొత్తానికి భోజనం, సోడాలు మరియు మద్యం ఏర్పాటు చేయాలి. కొన్నిసార్లు దీనికి పెట్టే ఖర్చు, పంట నుండి వచ్చిన లాభం కంటే మించిపోయేది! ప్రేమ కార్యాలు చేయడాన్ని గూర్చి చదివిన తరువాత, మా సమాజంలో ఉన్న క్రైస్తవులు, ఎలాంటి ధనం తీసుకోకుండా, పేద రైతులపోలాల్లో పనిచేయాలని నిర్ణయించుకున్నాం. త్వరలోనే, మా గ్రామంలో ఉన్న ఇతర ప్రజలు మేము చేసేదానిని చూసి, భోజనం, మందు అడగడం మానేసారు. వారు మా పొలాలలో కూడా సహాయం చేయడం మొదలు పెట్టారు! ఇప్పుడైతే, మా గ్రామంలో ఉన్న ప్రతివ్యక్తి వేరేవాళ్ళ పొలాల్లో ఉచితంగా పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. మేమంతా మా భోజనాన్ని మేమే తెచ్చుకొని, కలిసి పనిచేస్తున్నాం. దీని ఫలితంగా నేను లాభం పొందుతున్నాను, అదే విధంగా నా ఇరుగుపొరుగువారు కూడా లాభం పొందుతున్నారు! ఇప్పుడు పంట కోతకాలం మాకు ఒక భారంలా చింతలా కాకుండా, ఆశతో ఎదురుచూసేదిగా ఉంది, మరియు మాకు వచ్చిన

లాభంతో మా అవసరతలు తీర్చగలుగుతున్నాం. క్రైస్తవులు కాని వారికి కూడా సహాయం చేయాలని సంఘం ఎందుకు నిర్ణయించిందో నాకు ఆశ్చర్యంగా ఉంది? వీలైతే నేను వారిని అడుగుతాను.

**3వ సమాజం:**

మా గ్రామం, ప్రేమ కార్యాలను మా దైనందిన జీవితంలో బాగంగా చేసిది. ప్రేమ కార్యాలను మేము ప్రతివారం చేస్తాము. వాస్తవానికి, ఇలా చేయడం, ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితంలో సర్వసాధారణమైపోయింది. ఎవరైనా, ఎప్పుడైనా ఏదైనా సమస్యను చూస్తే వెంటనే ఆగి, ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. ఏమైనా రాళ్ళుగాని, చెత్తగాని రోడ్లపై ఉన్నట్లయితే, వారు ఆగి వాటిని తీసివేస్తారు. దీని ఫలితంగా, మా గ్రామమంతా, చుట్టూ ఉన్న గ్రామాలలోకెల్లా అపరిశుభ్రంగాను, అభివృద్ధిలేని స్థితిలోనూ ఉండే స్థాయి నుండి పరిశుభ్రంగానూ, అభివృద్ధి జరుగుతూ ఉన్న గ్రామంగా మారింది! ఈ మధ్యనే మేమంతా కష్టపడి పనిచేసి, ఒకరినొకరం సహాయం చేసుకోవడం ద్వారా సమకూర్చిన ఆదాయంతో చక్కటి చర్చి భవనాన్ని నిర్మించుకున్నాం! మేము మార్పుని చూడగలిగాము, అంతేకాకుండా ఒకరితో ఒకరం ప్రవర్తించే విధానంలో కూడా మార్పుని చూసాము. మేము చాలా ఆనందంగా ఉన్నాము మరియు మేము ఉన్నతంగా జీవించునట్లు మమ్ముకు ఎంతగానో ప్రేమిస్తున్న సంఘ ప్రజలకు మేము వందనస్థులమైవున్నాము.

- సంఘం ఏం చేసింది?
- దేవుని దీవెనలను సంఘం ఎలా చూసింది?
- సమాజంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి?
- గ్రామంలో ఉన్న ప్రజలు ఎలా స్పందించారు?
- మనం ఏవిధంగా ఈ సంఘాల వలె మార్పుచెందగలము?

మనం సమాజాలు బాగుపడటం దేవుడు చూడాలనుకుంటున్నాడు, మనం గత శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న రీతిగా, యేసు అన్నింటిని సమాధానపరచుటకు వచ్చాడు. ఈనాటి మన లేఖన భాగం నుండి, దేవుడు ఆ పనిని మనద్వారా చేయాలనుకోవడం చూడగలం!

- ⇨ మీ స్వంత గ్రామాలలో, జీవపు వెలుగును ప్రకాశింపజేయడం, మీ ఇరుగుపొరుగు వారిని ఏ విధంగా ప్రభావితం చేసాయో వివరించే ఏ కథలను మీరు పంచుకోగలరు?
- ⇨ ఏదైనా ఒక ప్రేమకార్యం మీ గ్రామంలో మార్పుని తీసుకువచ్చిందా?
- ⇨ మీ చుట్టూ ఉన్నవారికి వెలుగువలె మీ ప్రేమకార్యాలను ఎలా చూపుతారు?
- ⇨ మీ ప్రేమ కార్యాలు సంఘం వెలుపల ఉన్నవారికి చేరువయ్యాయా?

## వ్యక్తి స్పందన:

మిమ్మల్ని మీరు స్వీయపరీక్ష చేసుకొనండి. దేవుడు, తనను వెంబడించేవారు (అంటే నువ్వు, నేను, మనం, మన సంఘం) సమాజంలో చీకటిని పారద్రోలి, మార్పుని తీసుకురాగలిగే వారిగా ఉండాలని కోరుకుంటున్నాడని మీరు నిజంగా నమ్ముతున్నారా?

దేవుడు మన ద్వారా సమాజంలో చీకటిని పారద్రోలి, వెలుగును తీసుకురావడానికి శక్తివంతముగా

పనిచేస్తున్నాడని, మన హృదయాలు, ఒప్పింపబడాలని ప్రార్థన చేయండి. ప్రత్యేకంగా లేఖన భాగంలోని ఈ సత్యాన్ని గూర్చిన అనుమానాలను తీసివేయాలని ప్రార్థన చేయండి.

**ముగింపు:**

---

మీ సమాజంలో జీవపు వెలుగుని తీసుకురావడానికి మీరు, సంఘం ఎంతో ప్రాముఖ్యం మరియు అవసరం! మనం ఉప్పుగా, వెలుగుగా దేవుని శక్తిద్వారా ఈ సమాజంలో మార్పును తీసుకురావాలని యేసు స్పష్టం చేసారు.

ముగింపులో ప్రార్థనతో, ఉప్పు మరియు వెలుగు అని పిలువడం ద్వారా ఆయనను వెంబడించే వారికి దేవుడు అనుగ్రహించిన విలువను బట్టి వందనాలు చెబుతూ, సంఘాలు వారి సమాజాల్లో ఏ విధంగా వెలుగుని ప్రకాశింపజేయాలని దేవుడు కోరుకుంటున్నాడో అడగండి.

------ // ------

## పాఠం 3 - దేవుని మహిమపరచుట

**ప్రాముఖ్యమైన ఆలోచనలు / ఉద్దేశ్యాలు:**

1. ఇతరులకు వెలుగుగా ఉండటం యొక్క ఉద్దేశ్యం దేవునిని మహిమపరచడం
2. మనం చేసే పని అంతటిలో మనం దేవుని మహిమపరచవలసిన వారము

**సామాగ్రి (మెటిరీయల్స్):**

మనం ఈ పాఠ్యాంశం ప్రారంభించడానికి ముందు, కొంత సమయం తీసుకొని, మనము ఎవరమని యేసు చెప్పారో గుర్తు చేసుకుందాం.

- మొదటి పాఠ్యాంశంలో, యేసు మనల్ని ........... అని పిలిచాడు (లోకమునకు ఉప్పై ఉన్నారని)
- రెండవ పాఠ్యాంశంలో యేసు మనల్ని ........ అని పిలిచాడు (లోకమునకు వెలుగైయున్నారని)

తన అనుచరులుగా మనలను వివరించుటకు ఉపయోగించిన ఈ పోలికలు / చిహ్నాల ద్వారా యేసు మనకు ఎంతో విలువను ఇస్తున్నాడు! ఇప్పుడు, విశ్వాసులముగా మనమెవరమో అపొస్తలుడైన పేతురు ఏం చెబుతున్నాడో విందాము.

**1 పేతురు 2:9ని చదవండి:**

> అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తం, ఏర్పర్చబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తైన ప్రజలునైయున్నారు.

దేవునికి మనమెంతో విలువైన వారమని పేతురు దృవీకరిస్తున్నాడు! ఆయన మనల్ని చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచాడు. కాబట్టి ఇప్పుడు మనం, సంఘం, లోకానికి వెలుగైవున్నాం! దేవునికి స్తుతులు!

**పెద్ద బృంద కార్యచరణ:**

లేచి నిలబడి, మీచుట్టూ ఉన్నవారితో ఈ వచనాల ప్రకారం వారేమైవున్నారో చెప్పు వారిని అభినందించండి. క్రింద పేర్కొనబడిన అభినందనల్లో ఒకటి లేదా రెండు ఉదాహరణలు ఇవ్వండి. (అంటే మీరు లోకమునకు ఉప్పై ఉన్నారు లేదా మీరు ఎన్నుకోబడిన వారు లేదా మీరు లోకానికి వెలుగై వున్నారు లేదా మీరు రాజులైన యాజక సమూహం మొ॥నవి)

**ప్రార్థన కొరకు బృందమంతా కలుసుకోవాలి:**

వెలుగుగా ఉండుటకు గాను చీకటిలో నుండి పిలువబడుట యొక్క ఆధిక్యతను బట్టి, ఈ అద్భుతమైన వరాన్ని బట్టి దేవునికి వందనాలు చెల్లించుటలో సమయాన్ని గడుపుదాం. (బృందాన్ని వారి సమాజాల్లో ఉప్పుగాను,

వెలుగుగాను ఉపయోగించాలని దేవుడు కోరుకుంటున్నాడని బృందం నమ్మినట్లు బృందం కొరకు ప్రత్యేకంగా ప్రార్థించండి).

మనం ఎన్నుకొనబడిన ప్రజలుగా ఉండటం ఎంతో అద్భుతమైన విషయం: కానీ దేవుడు మనల్ని ఎందుకు చీకటిలో నుండి పిలిచాడు? దేవుడు మనల్ని చీకటిలో నుండి తన వెలుగులోనికి ఎందుకు పిలిచాడో పేతురు చెబుతున్నాడు. లేఖన భాగాన్ని మరలా చదివి, ఈ క్రింది ప్రశ్నలు అడగండి:

⇨ దేవుడు మనల్ని ఎందుకు చీకటిలో నుండి పిలిచాడు?

ఎందుకంటే ఆయన గుణాతిశయములను ప్రచురపరచుటకు!

మత్తయి 5:16వ వచనాన్ని మరలా జ్ఞాపకం చేసుకొనండి:

"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి".

⇨ ఇతరుల కొరకు మంచి క్రియలు చేయడం చేత మనం ఎందుకు మన వెలుగుని ప్రకాశింపజేయాలి? తద్వారా వాళ్ళు దేవుని మహిమపరుస్తారు.

సత్క్రియలు చేయడం యొక్క ఉద్దేశ్యం, ఉప్పువలె మరియు వెలుగు వలె ఉండటం యొక్క ఉద్దేశ్యం మరియు ప్రేమకార్యాలు చేయడం యొక్క ఉద్దేశం - ఇతరులు దేవునిని ఘనపరచాలి. మనం ప్రేమ కార్యాలు చేయడం ద్వారా దేవుడు మహిమపరచబడతాడు. ఈ పాఠ్యాంశంలో దేవుని మహిమపరచడం, మన జీవితాలకు ఎందుకు అంతప్రాముఖ్యమైన లక్ష్యమో చూద్దాం.

## మన జీవితాలు దేవునిని మహిమపరచాలి

---

**సంఖ్యాకాండం 14:1-20ని చదవండి**

ఈ లేఖనభాగంలో ఇశ్రాయేలు ప్రజలు పాపం చేసారు. దీనికి స్పందనగా, దేవుడు ఇశ్రాయేలు ప్రజలందరిని నాశనం చేసి, వీరికి బదులుగా మోషే ద్వారా మరొక జనాంగాన్ని తయారుచేస్తానని చెప్పాడు. మోషే దేవుని దగ్గరకు వెళ్ళి, అలా చెయొద్దని బతిమిలాడాడు.

⇨ **13-16 వచనాలలో, ఏ కారణాన్ని బట్టి మోషే, వారిని నాశనం చెయొద్దని దేవుడిని అడిగాడు?**

⇨ **దేని కొరకు మోషే చింతపడుతున్నాడు?**

ఒకవేళ దేవుడు ఇశ్రాయేలీయులను నాశనం చేసినట్లయితే, అప్పుడు వారు ఎక్కడ నుండి అయితే వచ్చారో, ఆ ఐగుప్తీయులు, దేవుడు వాగ్దాన దేశానికి నడిపిస్తానని తన ప్రజలకు చేసిన వాగ్దానం నిలబెట్టుకోలేకపోయాడని అనుకుంటారని మోషే ఆలోచిస్తున్నాడు. మోషే దేవుని గౌరవం గురించి, ఆయన మహిమను గురించి ఆలోచిస్తున్నాడు! ఇది గనుక జరిగితే, క్రైస్తవేతరులు దేవుని గురించి ఏమనుకుంటారోనని ఆలోచిస్తున్నాడు. మోషే "మేము మంచి ప్రజలం గనుక మమ్మల్ని తుడిచివేయవద్దు" అని అనడం లేదు, లేదా "ఎందుకంటే అలా జరిగితే నేను చెడ్డ నాయకుడినవుతాను" అని అనడం లేదు. మోషే యొక్క ముఖ్యమైన ఆలోచన - దేవునికి మహిమ!

⇨ మీరు ఎప్పుడైనా దేవుని గౌరవాన్ని గూర్చి ఆలోచించారా?

⇨ క్రైస్తవులుగా మనం దేవుని గౌరవాన్ని గూర్చిన ఆలోచన కలిగి ఉండగలమా?

(అంటే ఆయన మహిమను గూర్చి)

నాటకీయ పరిణామాలు, పరిస్థితులు ఉన్నప్పుడు, మోషే దేవుని మహిమను గూర్చి ఆలోచన, చింత కలిగివున్నాడు. బహుశా మనం, ఏదైనా గొప్ప కార్యం జరిగినప్పుడే దేవుని మహిమను గూర్చి ఆలోచన కలిగివుంటాము. యేసుని వెంబడించేవారు దేవుని గౌరవం వైపు దృష్టి సారించినప్పుడు ఏం జరుగుతుందో అపొస్తలుడైన పౌలు చెబుతున్నాడు.

**1 కొరింథీ. 10:31 చదవండి**

పౌలు ప్రకారం, ఎప్పుడు మనం దేవుని మహిమను గూర్చి ఆలోచన కలిగివుండాలి? ఏదైనా పనిని చేసినప్పుడల్లా - సాధారణంగా ప్రతిరోజూ చేసే తినడం, త్రాగడం విషయంలో కూడా దేవుని మహిమను గూర్చి ఆలోచించాలి.

**మాట్లాడే అంశాలు:**

బైబిల్‌లో పదేపదే దేవునికి మహిమను తీసుకొనివచ్చే విధంగా మనం జీవించాల్సిన అవసరం ఉందని మనకు చెప్పబడింది. దానిని మనం ఎలా చేయగలం?

ఒక సమాజంలో, క్రైస్తవుల ఇళ్ళు ఎంతో మురికిగా ఉన్నట్లయితే, వారికున్న ఆస్తి పట్టించుకోకుండా ఉన్నట్లయితే, వారి పిల్లలు మురికి బట్టలతో ఉన్నట్లయితే, వారి సమాజంలో ఉన్నవాళ్ళు ఎవరైనా దేవుని గూర్చి ఆలోచిస్తారా? దేవుడు వారి ప్రజల గురించి నిజంగా జాగ్రత్త తీసుకుంటాడని అనుకుంటారా? మనం జీవించే విధానం, దేవుని గౌరవంపై ఏవిధంగా ప్రభావం చూపుతుంది? దీని అర్థం, ప్రజలు మనల్ని ప్రశంసించి, దేవునిని మహిమపరచడానికి మనం పరిపూర్ణులుగానూ, ధనవంతులుగానూ ఉండాలా? కాదు! వాస్తవానికి, యేసు ప్రభువు కూడా బహుశా అంతమంచిగా లేని కుటుంబంలోనే పుట్టాడు. వాళ్ళు ఖచ్చితంగా ధనికుల మధ్యలో ఉండి ఉండకపోవచ్చు. అయినప్పటికీ, దేవుడు మనకు ఇచ్చిన దానిని ఉత్తమమైందిగా చేయాల్సిన అవసరం ఉంది. మన సామర్థ్యానికి మించి, దేవుని నామాన్ని మహిమపరచుటకు గానూ, మన నైపుణ్యాతలను మనకు అందుబాటులో ఉన్న వనరులను శక్తికి మించి ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

నా ఉద్దేశాన్ని వివరించడానికి ఈ కథ ఉపయోగపడవచ్చు:

(మీరు లేదా తరగతిలోని వేరే ఎవరైనా దీనిని చదవవచ్చు)

> నేనొకసారి ఒక కుటుంబం గురించి విన్నాను - ఈ కుటుంబం, వారి దేశంలోని యుద్ధం ముగిసే సమయంలో ఒక శరణార్థుల క్యాంపుకి చేరారు. యుద్ధానికి ముందు ఈ కుటుంబం ఎంతో ధనిక కుటుంబం, ఇప్పుడు వాళ్ళు ఒక మంచి అందమైన ఇంటి నుండి ఒక మట్టి ఇంటిలో నివాసముంటున్నారు. భార్య ఆ చిన్న ఇంటిని సరిగా పట్టించుకోకపోవడం వల్ల అది త్వరగానే పడిపోయే స్థితికి వచ్చింది. ఆమె తనకున్న అందమైన ఇల్లు పోగొట్టుకుంది మరియు కేవలం ఆమె కలిగిలేని దాని గురించే ఆలోచిస్తూవుంది. కొంత కాలం తరువాత, ఆమె సోదరుడు వాళ్ళతో ఉండడానికి వచ్చాడు, అతని దగ్గరున్న వాటినే ఉపయోగించి, అతడు చేయగలిగినంతగా ఇంటిని శుభ్రం చేసాడు మరియు బయటకు వెళ్ళి, పువ్వులు తెచ్చి ఇంటిని అలంకరించాడు. అతను ఉన్న కొన్ని వారాలు కూడా, ధనం ఏమాత్రం ఉపయోగించకుండా

సాధారణ పనులుచేస్తూవచ్చాడు: ఆ స్థలాన్ని ఊడ్చేవాడు, ఇంటిని బాగుచేసి తనకు అందుబాటులో ఉన్నవాటితోనే ఆ ఇంటిని అందంగా ఉంచేవాడు. చెట్లను, పువ్వులు ఇంటిలో పెట్టడం ద్వారా శుభ్రంగాను, మంచిగాను ఉంచేవాడు. తద్వారా ఆ ఇంటిలో ఉండే భావన మారింది. ఆ కుటుంబం ఇంకా పేదరికంలోనే ఉన్నప్పటికీ, వాళ్ళు ఉన్న ఇల్లు చిన్నది, సాధారణమైంది అయినప్పటికీ, ఆమె సోదరుడు, తనకు అందుబాటులో ఉన్నవాటితోనే దేవునికి మహిమను తీసుకొచ్చాడు! ఇది సోదరుని యొక్క భార్యకు నిరీక్షణ ఇవ్వడం మాత్రమే కాదు కాని క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఇరుగుపొరుగువారికి కూడా నిరీక్షణనిచ్చింది.

**చిన్న బృంద కార్యచరణ:**

చిన్న బృందాలలో, ఈ రెండు ప్రశ్నలకు వీలైనన్ని ఆలోచనలతో రండి, సాధ్యమైతే, అందరూ కలిసి కొన్ని ఆలోచనలు చెప్పండి, అప్పుడు ఏ విధమైన సమాధానాలు వస్తాయో అర్థం చేసుకుంటారు. బృందాలు అలా చేయడం ముగించినప్పుడు, తిరిగి వారిని తరగతిలో చెప్పమనాలి.

| క్రైస్తవేతరుల మధ్యలో దేవుని గౌరవాన్ని పెంచే కొన్ని మార్గాలు | క్రైస్తవేతరుల మధ్యలో దేవుని గౌరవాన్ని పాడు చేసే కొన్ని మార్గాలు |
|---|---|
| ▪ మన పిల్లల్ని సంరక్షించడం | ▪ మన కుటుంబాలను పట్టించుకోకపోవడం |
| ▪ మన భార్యలను ప్రేమించడం | ▪ పర్యావరణాన్ని పాడుచేయడం |
| ▪ కష్టపడి పనిచేయడం | ▪ మన శరీరాలను పట్టించుకోకపోవడం (మద్యపానం, ధూమపానం) |
| ▪ ఇతరులకు పరిచర్య చేయడం | ▪ త్వరగా కోపపడటం |
| ▪ ఆరోగ్యకరమైన పద్ధతులు పాటించడం | ▪ అన్యాయంగా వుండటం (దినచర్యల్లో/వ్యాపారంలో) |
| ▪ పర్యావరణాన్ని / జంతువులను / ప్రాణులను సంరక్షించడం | ▪ భార్యలతో అపనమ్మకస్థులుగా ఉండటం |
| ▪ మన ఆస్థిని మంచిగా ఉంచుకోవడం మొ॥నవి | ▪ మన పిల్లల్ని /కుటుంబాలను / జంతువులను వేధించడం మొ॥నవి |

పెద్ద బృందంగా (బృందాన్ని, ఈ ప్రశ్నలకు స్పందించమని అడగండి)

ప్రజలు మీ జీవితాలను చూసినప్పుడు, "దేవుడు అద్భుతమైనవాడు: గౌరవించదగిన మరియు విధేయత చూపదగిన" వాడనుకొంటారా! లేక దేవుడు అంతశక్తిమంతుడు కాదు లేదా అంత ప్రాముఖ్యమైనవాడు కాదనుకుంటారా?

మన జీవితంలోని ప్రతి విషయంలో దేవునికి విధేయత చూపుతూ ఉన్నామా? మనం బాగా కష్టపడుతున్నామా? ఇతరుల పట్ల మనం ప్రేమను కనబరుస్తున్నామా? మన ధనాన్ని మనం జ్ఞానయుక్తంగా ఖర్చు చేస్తున్నామా? మనం యదార్థంగా ఉన్నామా? మనం దాతృత్వం కలిగి జీవిస్తున్నామా? మనం విభిన్నంగా ఏం చేయగలం?

**దేవుని రాయబారులు:**

---

దేవుని గౌరవం చాలా ప్రాముఖ్యం. ఆయన మనల్ని ఆయన రాయబారులనుగా పిలిచాడు 2 కొరింథీ. 5:20ని చదవండి

రాయబారి అంటే ఏమిటి? (విధ్యార్ధులను దృష్టిలో ఉంచుకొని, వారికి పరిచయమున్న దేశాల పేర్లు వాడండి)

రాయబారి అంటే ఒక వ్యక్తి తన దేశం నుండి మరొక దేశానికి వెళ్ళి, తన స్వంత దేశానికి ప్రాతినిద్యం వహిస్తాడు. ఉదాహరణకు ఆమెరికాలో, భారత దేశ రాయబారి ఒకరు ఉంటారు. అతను, అమెరికాలో భారతదేశానికి ప్రాతినిత్యం వహించే బాధ్యత కలిగివుంటాడు. ఒకవేళ భారతదేశం ఏదైనా ఒక నిర్ణయం తీసుకున్నట్లయితే, అప్పుడు అతను అమెరికాలో భారతదేశం తరపున మాట్లాడతాడు, అతను భారతదేశ ప్రజల గురించి చెబుతాడు. మనం కూడా రాయబారులము, కానీ దేవుని రాజ్యానికి రాయబారులం. ప్రజలు మనల్ని మన జీవితాల్ని చూసినప్పుడు దేవుని రాజ్యం ఎలా ఉంటుందో అర్ధం చేసుకుంటారు.

దేవుని రాజ్యం ఎలా ఉంటుందో మన జీవితాలు ప్రజలకు తెలియజేస్తాయి?

మీరు ఏవిధంగా లోకానికి దేవునిని చూసిస్తున్నారో ఈ వారమంతా ఆలోచించండి. ప్రజలు మీ జీవితాలను చూచినప్పుడు, దేవుడు ఎవరని, ఎలాంటి వాడని వారు అర్ధం చేసుకుంటారు?

**భాగస్వామి కార్యచరణ:**

ఇద్దరిద్దరిగా, ఈ వారంలో మీకున్నవాటినే విభిన్నంగా ఎలా ఉపయోగించగలరో కొన్ని నిర్దిష్టమైన అంశాలను గూర్చి ఆలోచించండి. దేవునికి మహిమను, ఘనతను తీసుకురావడానికి మీరు ఏ విషయాలనైతే మార్చాలని కోరుకుంటున్నారో, వాటి విషయంలో సహాయం చేయమని కలిసి ప్రార్థించండి.

భాగస్వాములుగా ఉన్న కొందరిని పిలిచి, వారి యొక్క కొన్ని ఆలోచనలను బృందం మొత్తానికి పంచుకొనమని అడగండి

**ముగింపు:**

---

దేవుని మహిమ కొరకు జీవించడం, మనల్ని అన్ని పరిస్థితులలో వెలుగు యొక్క సంతోషంతో నింపగలదు మరియు మన చుట్టూ ఉన్నవారి జీవితాలను వెలుగు యొక్క నిరీక్షణ ఇవ్వగలదు ఈ పాఠ్యాంశాన్ని 1 పేతురు 2:9వ వచనాన్ని చదవడంతో ప్రారంభించాను. పేతురు, శ్రమలతోనూ, క్లిష్టపరిస్థితులతోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక క్రైస్తవ సమూహానికి / గుంపుకి రాస్తున్నాడు. వారి జీవితాలు అంత సులభంగా ఏమి లేవు.

> "మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును
> పిలిచిన వాని గుణాతిశయమును ప్రచురము చేయునిమిత్తము
> ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును,
> పరిశుద్ధ జనమును, దేవుని సొత్తైన ప్రజలునై ఉన్నారు"

12వ వచనంలో పేతురు ఇంకా ఈ విధంగా చెబుతాడు

> "అన్యజనులు మిమ్మును ఏ విషయములలో దుర్మార్గులని దూషింతురో,
> ఆ విషయములలో వారు మీ సత్క్రియలను చూచి వాటిని బట్టి
> దర్శన దినమున దేవుని మహిమపరచునట్లు, వారి మధ్యను మంచి
> ప్రవర్తన గలవారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను"

దేవుని మహిమ కొరకు జీవించుటలో మన ఉద్దేశం, ఇతరులు కూడా ఆయనను మహిమపరచాలని! ఈ విధంగా జీవిస్తూ ఉన్నప్పుడు, దేవుడు మనల్ని దీవిస్తూ ఆయనను సేవించడంలో మన సంతోషం మరియు నిరీక్షణ ఇవ్వడం అనేది అద్భుతమైన విషయం కాదా?

ఆయనకు చెందిన ప్రజలుగా జీవించడం ఎలాగో మరియు మహిమా ఘనతలకు అర్హుడైన దేవునిని చూపిస్తూ, ఆయనకు చెందిన వారంగా జీవించడం ఎలాగో చూపించమని దేవునిని అడుగుతూ ప్రార్థన చేద్దాం!

------ // ------

## పాఠము 4 - నిజమైన క్రైస్తవ్యం

**ప్రాథమిక ఆలోచనలు:**

1. ఉప్పు మరియు వెలుగైవున్న ప్రజలు దేవుని మహిమను వెదకుతారు మరియు వారి హృదయాలు ప్రేమతో నిండివుంటాయి.
2. దేవుని ప్రేమతో నింపబడిన హృదయాలు, ప్రేమ కార్యాల ద్వారా వేరేవారికి ప్రేమను చూపగలుగుటకు దోహదపడతాయి.
3. పూర్తిగా ప్రేమతో నిండిన హృదయాలతో చేసే ప్రేమ కార్యాలు దేవుని మహిమపరుస్తాయి.

**అవసరమైన పరికరాలు / మెటీరియల్స్:**

- నటించేవారికి సూచనల కార్డులు
- మూడు కొవ్వొత్తులు
- అగ్గిపుల్లలు

**పరిచయం :**

ఈ క్రింది ప్రశ్నలను తరగతిలో ఉన్న వారిని అడగండి, కొన్ని సమాధానాల కొరకు కొంత సమయాన్ని ఇవ్వండి.

⇨ మీ సమాజంలో ఉన్నటువంటి క్రైస్తవేతరులు క్రైస్తవ్యాన్ని గూర్చి ఏమని వివరిస్తారు?

⇨ ఒక క్రైస్తవుడు ఏం చేస్తాడని వారు చెప్తారు?

ఈ రోజు మనం క్రైస్తవ ప్రవర్తనను గూర్చిన మూడు సాదారణ ఉదాహరణలు చూద్దాం.

నాటిక / డ్రామా:

**సూచనలు:** మీకు ముగ్గురు సహాయకులు (వాలంటీర్లు) కావాలి. నాటికలో పాత్రను పోషించే వ్యక్తులకు కార్డులు ఇస్తున్నప్పుడు, సహాయకులు ఈ క్రింది విధంగా నటించడానికి సిద్ధంగా ఉండేలా చూడండి.

- మొదటి వ్యక్తి : చాలా గర్వంగా నటించాలి
- రెండవ వ్యక్తి : తీర్పు తీర్చే వ్యక్తిగాను, చిరాకుపడే వ్యక్తిగాను నటించాలి.
- మూడవ వ్యక్తి : తగ్గింపుగల వ్యక్తిగాను, పశ్చాత్తాపపడే వ్యక్తిగా నటించాలి.

**మొదటి వ్యక్తి : ప్రేమ కార్యాలు లేకుండా నియమాలు కలిగివుండటం.**

నాటిక:

మొదటి వ్యక్తి (ఎంతో గర్వంగా నటించాలి)

ఎంత సంతృప్తికరంగా ఉంది. ఈ రోజు పట్టణంలో కొంతమంది ప్రజలకు బోధించాను, నా దగ్గరున్న సౌండ్ బాక్సులు, నా అందమైన ప్రార్థనలను మరియు ఆత్మీయ నియమాలను ప్రతి ఒక్కరు వినడానికి సహాయకరంగా ఉన్నాయి. వారు జీవించవలసిన మార్గాలన్నింటిని వారికి చెప్పాను. వారిని ఒప్పించానని నాకు తెలుసు, ఎందుకంటే, నేను బోధించడం ముగించినప్పుడు, క్రైస్తవులుగా మారడానికి గాను వారంతా చేతులు ఎత్తారు. నేను ఈ ప్రాంతంలోనే ఎంతో ఉత్తమమైన సువార్తికుడనని నేను అనుకుంటున్నాను. నాకంటే ఉత్తమంగాను, ఫలభరితంగాను సేవచేసిన వారు ఎవరూ లేరు! ఇది అంతగా ఆశ్చర్యపోయే సంగతికాదు. నేను ప్రతిరోజు 2 గంటలు ప్రార్థనలోనూ, మరియు 1 గంట సేపు బైబిల్ చదవడంలోనూ సమయం గడుపుతాను. గతవారం మూడు రోజులు ఉపవాసం ఉండి, ఈ నెలలో 50 మంది మారుమనస్సు పొందునట్లు సహాయం చేయమని దేవుడిని అడిగాను. దేవుడు నేను చేసిన ప్రార్థనను, ఉపవాసాన్ని చూసి, నాకు సమాధానమిచ్చాడని నేను ఖచ్చితంగా చెప్పగలను. వేరేవాళ్ళు నా అంత ఆత్మీయంగా ఉండకపోవడం నిజంగా బాదాకరమైన విషయం - దేవుని సేవకు పరిపూర్ణంగా సమర్పించుకోవడం ఎలాగో నిజంగా వారికి తెలియదు - అయ్యో మా పొరుగున ఉన్న వ్యక్తి మరలా మరలా త్రాగుతున్నాడు. ఇప్పటికే ఉదయం 5.00 అయ్యింది, అతను తన ఇంటికి వెళ్ళే మార్గాన్ని కూడా తెలుసుకోలేకపోతున్నాడు. అతను ఖచ్చితంగా నా ప్రసంగాల్లో ఒక ప్రసంగం వినాలి! మంచిది, అతనితో సమయం గడపడానికి ఇప్పుడు నాకు సమయం లేదు - ఇది ప్రార్థించే సమయం!

**మొదటి పాత్రను గూర్చి క్లుప్తంగా వివరించండి:**

తన వ్యక్తిగత మహిమను గూర్చి ఇతను ఎక్కువ ఆలోచన కలిగివున్నాడు; ఆత్మీయ విషయాలపట్ల ఆసక్తి కలిగివున్నాడే కాని ప్రేమ కార్యాల పట్ల ఆసక్తి కలిగిలేడు.

తన నాటికలోని మొదటి పాత్ర, పరిసయ్యుల లాంటి వ్యక్తి. పరిసయ్యులు, యేసు జీవించిన కాలంలో సంఘ నాయకులుగా ఉండేవారు. సంపూర్ణంగా తమ జీవితాలను మోషే ధర్మశాస్త్రమును చదవడానికి మరియు బోధించడానికి సమర్పించుకొన్నవారు గనుక వారిని ఎంతో పరిశుద్ధులుగా పరిగణింపబడెవారు. వీళ్ళు దేవుని నియమాలను, ఆజ్ఞలను, అనుసరించడానికి, మరియు పరిపూర్ణమైన పరిశుద్ధ జీవితాలు జీవించడం గూర్చి ఎక్కువ ప్రాధాన్యత కలిగివుండేవారు. కాబట్టి వారు ఉన్న 10 ఆజ్ఞలకు అదనంగా 365 నిషేదాజ్ఞలు మరియు 250 ఆజ్ఞలను వారు జోడించారు, మరియు అందరు వీటిని అనుసరించాలని వారు కోరుకునేవారు. పరిసయ్యులు వారే అత్యంత పరిశుద్ధులైన ప్రజలనుకునేవారు. ఒక సాధారణ వ్యక్తి వాళ్ళంతగా పరిశుద్ధంగా ఉండలేరు.

ఏది ఏమైనప్పటికీ, బైబిల్‌లో యేసు ప్రభువు, ఆ సమాజంలోనే అత్యంత పరిశుద్ధులైన ప్రజలుగా పరిగణించే పరిసయ్యులను పదే పదే విమర్శించడం మనం చూడగలం. వాస్తవానికి యేసు వ్యభిచారులు లేదా త్రాగుబోతులైన ప్రజలను గూర్చి కఠినమైన మాటలు మాట్లాడలేదు కానీ పరిసయ్యులతో ఆరీతిగా మాట్లాడాడు. వాళ్ళతో ఆయన ఏం మాట్లాడాడో మనం చదువుదాం:

**మత్తయి 23:1-7, 23-28:**

ఈ వచనాల ఆధారంగా, పరిసయ్యుల పాపం ఏమిటని మీరు అనుకుంటున్నారు? (గర్వం, లోభం, వీరే పరిశుద్ధమైన ప్రజలని అందరూ అనుకోవాలనుకొనేవారు; న్యాయం, దయ, నమ్మకత్వం చూపించేవారు కాదు; ప్రజలను గూర్చి జాగ్రత్త తీసుకొనేవారు కాదు కానీ, వారికి కఠినమైన నియమాలు పెట్టేవారు; ఈ నియమాలన్ని అనుసరించడం వల్లనే మీరు పరిశుద్ధులవుతారని బోధించేవారు).

యేసు పరిసయ్యులను, వారు తమ వ్యక్తిగత మహిమను వెదుకుతున్నందుకు మరియు దేవుని దృష్టికి ప్రాముఖ్యమైనదాన్ని చేయనందుకు వారిని విమర్శిస్తున్నాడు. ఇప్పుడు మత్తయి 5:20ని చదువుదాం.

యేసు, పరిసయ్యులను ఎంతో కఠినంగా విమర్శించాడు, కాని ఇక్కడ వారికంటే మనం ఎక్కువ నీతిగా ఉండాలని చెప్తున్నాడు! అలా చెప్పడంలో యేసు ఉద్దేశం ఏమిటి? మత్తయి 23:23లో పరిసయ్యులకు యేసు ఏం చెప్తున్నాడో మరొకసారి విందాం.

“అయ్యో, వేషదారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు పుదీనాలోను, సోపులోను జీలకర్రలోను పదియవవంతు చెల్లించి, దర్మశాస్త్రములో ప్రధాన విషయములను అనగా న్యాయమును, కనికరమును విశ్వాసమును విడిచిపెట్టితిరి; వాటిని మానక వీటిని చేయవలసియుండెను”.

యేసు ప్రభువు, “ఆత్మీయ విషయాలను సాధన చేయడం అవసరమే కానీ, ప్రేమ కార్యాలు చేయడం మాత్రం ప్రాముఖ్యం” అని చెబుతున్నాడు. పరిసయ్యులు ప్రేమ కార్యాలు (న్యాయం, కనికరం, విశ్వాసం) చేయకుండా, ఆత్మీయంగా ఉండడానికి నియమాలను అనుసరిస్తున్నారు. పరిసయ్యుల వలె, నాటికలో మొదటి వ్యక్తి, వ్యక్తిగత మహిమకొరకు ఆసక్తి కలిగివున్నాడు. దీనివలన, ప్రేమకార్యాలు చేయుటయందు ఆసక్తి కలిగిలేడు; అతను కేవలం “ఆత్మీయ విషయాలను గూర్చి మాత్రమే గుర్తించబడాలని ఆసక్తి కలిగివున్నాడు. యేసు మనలను ఆయన మహిమ వెదికే ఉత్తమ స్థాయికి రావడానికి, ప్రేమ కార్యాలను సాధన చేసే స్థాయికి రావడానికి పిలుస్తున్నాడు.

**రెండవ వ్యక్తి: ప్రేమలేని ప్రేమ కార్యాలు:**

**నాటిక / డ్రామా :**

**రెండవ వ్యక్తి : (చెడ్డ దృక్పథం కలిగి, మాట్లాడేటప్పుడు కోపపడుతూ, విసుగుగా నటించాలి)**

ఏమి రోజు ఇది - బాగా అలసిపోయాను! సంఘంలో భాగస్థుడనై ఉండటం నా సమయంలో ఎంతో భాగాన్ని తీసుకుంటుంది!! ప్రతివారం ఇతరులకు సహాయం చేయడంలోనూ, సంగీత బృందంలో ఉండి పాటలు పాడటంలోనూ నా సమయాన్ని గడుపుతున్నాను. పాస్టర్ గారు, నేను సంఘానికి ఒక దీవెన అని చెప్పడంలో ఆశ్చర్యంలేదు! ఈ రోజు అనారోగ్యంతో ఉన్న ముగ్గురిని దర్శించి, వారికి ఆహారం తెచ్చాను. గతవారమే, ఒక విధవరాలికి ఇల్లు కట్టే పని చేసాను (కోపపడటం ప్రారంభించాలి)... ఆమె పిల్లలు ఆమెకు ఎందుకు సహాయం చేయరో అర్థం కాదు - ఆమెకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. వారు ఆమెకు సహాయం చేయవలసివుది. నేను నా కుటుంబానికి దూరంగా ఉండవలసివస్తుంది. కాని వారికి సహాయం చేయడానికి నేను ఎంతో త్యాగం చేస్తున్నానని ఎవరూ గుర్తించరు! నేను చేసే పనికి వారెప్పుడు నాకు కృతజ్ఞతలు చెప్పలేదని నేను ఖచ్చితంగా చెప్పగలను. కనీసం, సంఘ కాపరికాని, సంఘంలో ఉన్నవాళ్ళు కానీ నేను ఎంత మంచివాడినో గుర్తించాలి. మంచిది పాటలు ప్రాక్టీసు (సాధన) చేయడానికి సమయమిది. నేను వెళ్లడం మంచిది.

రెండవ పాత్రను గూర్చి క్లుప్తంగా వివరించండి: సంఘ కార్యక్రమాలలో ఎంతో కష్టపడి పనిచేస్తున్నాడు కానీ చెడు ఉద్దేశ్యాలు, ఆలోచనలు కలిగివున్నాడు.

రెండవ వ్యక్తి తన వ్యక్తిగత ప్రసిద్ధిని గూర్చి మాత్రమే ఆసక్తి కలిగివున్నాడు. అతను ప్రేమ కార్యాలను చెడు

దృక్పథంతో, తప్పుడు కారణాల కొరకు చేస్తున్నాడు - అందువల్ల ఇతరులు అతనిని ఘనపరుస్తారు. ఈ సమస్యను గూర్చి మాట్లాడే మరొక లేఖన భాగాన్ని మనం చూద్దాం.

**1 కొరింథీ. 13:1-3ని చదవడం**

ఈ లేఖనభాగం ఆధారంగా, రెండవ పాత్రలో లోపించింది ఏమిటి? (ప్రేమ)

హృదయంలో ప్రేమ లేకుండా ఇతరుల కొరకు మంచి పనులు చేయడం (ప్రేమ కార్యాలు) సరిపోదు అని బైబిల్ ఎంతో స్పష్టంగా మనకు బోధిస్తుంది. ఈ లేఖన భాగం నుంచి, మన ప్రేమ కార్యాలు యోగ్యమైనవిగా ఉండాలి అంటే మనం ఖచ్చితంగా ప్రేమను కలిగిఉండాలని అర్ధం చేసుకుంటాము.

## మూడవ వ్యక్తి: హృదయం నిండా ప్రేమతో, ప్రేమకార్యాలు చేయడం

---

నాటిక / డ్రామా:

మూడవ వ్యక్తి: (పశ్చాత్తాపం, తగ్గింపు కలిగినట్లుగా నటించాలి)

మొదటి మరియు రెండవ వ్యక్తుల జీవితాలను బట్టి నేనెల్లప్పుడు ప్రభావితం చేయబడతాను. వారు ఎంతో ఆత్మీకంగా ఉండి, సంఘం కొరకు ఎన్నో మంచి పనులు చేస్తున్నారు. కాని నేను వాళ్ళవలె మంచిగా ఉండలేకపోతున్నానని భావిస్తున్నాను. ఈ రోజు ప్రార్థనలో సమయం గడపాలని ప్రయత్నం చేసాను, కాని కొన్ని నిమిషాలు ప్రార్థనలో ఉన్న తరువాత, నా కూతురు క్రిందపడి, కాలు కొసుకుందని తన గాయం కడిగి, కట్టు కట్టడానికి ప్రార్థన చేయడం ఆపివేసాను. అది అయ్యేలోపు, పిల్లల్ని స్కూల్‌కి తీసుకెళ్ళే సమయం అయ్యింది. ఆ తరువాత పనిచేయడానికి పొలానికి వెళ్ళాను, నేను ఇంటికి తిరిగి వస్తూవుండగా ప్రక్కగదిలో ఉండే ఒక విధవరాలిని దర్శించడానికి ఆగాను. ఈ పేద స్త్రీ ఈ మధ్యనే తన భర్తను పోగొట్టుకొని ఎంతో బాధలో ఉంది. ఆమె విషయమై నేనెంతో బాదపడ్డాను. బట్టలు ఉతకడంలో ఆమెకు సహాయం చేస్తూ కొన్ని గంటలు ఇద్దరం మాట్లాడుకున్నాము, తరువాత ఇద్దరం కలిసి ప్రార్థన చేసాము. ఆమె చాలా ఆనందంగా ఉన్నట్లు అనిపించింది. కాని ఆమె కొరకు నేను ఇంకా ఎంతో చేయవలసి ఉంది. ఆమె విషయమై నా హృదయం ఎంతో బాధతో నిండి ఉంది. ఇతరులవలె నేను ఆత్మీయంగా ఉన్నట్లయితే నేను ఇంకా ఎన్నో కార్యాలు చేయగలను (తలవంచి) తండ్రి, నేను పరిపూర్ణంగా లేని విషయాలను బట్టి నన్ను క్షమించండి, మిమ్మల్ని ఘనపరచే జీవిత విధానం కలిగివుండాలని ఆశపడుతున్నాను. మీరు కోరుకున్న విధంగా సమయాన్ని గడపడం మరియు ఇతరులను ప్రేమించడం ఎలాగో నాకు చూపించండి. నాకు నీ సహాయం కావాలి, నాకు నేనుగా ఏమి చేయలేనని నాకు తెలుసు.

మూడవ పాత్రను క్లుప్తంగా వివరించండి: వినయం, జాగ్రత్త, దైనందిన జీవితంలో భాగంగా ప్రేమను చూపడం, ఆమె నిజమైన ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉంది.

⇨ మూడవ వ్యక్తి ఎవరిని మహిమపరచాలనుకుంటుంది? దేవుడిని

⇨ ఆమె తన సమయాన్ని ఎలా గడిపింది? (ప్రేమ కార్యాలు చేయడం, ప్రార్థనలో సమయం గడపాలనుకుంది)

⇨ ఆమె హృదయం ప్రేమతో నిండివుందని మీకెలా తెలుసు? (తన పొరుగు వ్యక్తిని బట్టి బాధపడింది. దేవుని మహిమను వెదకింది)

మూడవ వ్యక్తి, దేవునిని మహిమ పరచాలనే హృదయంతో తన దైనందిన సాధారణ పనులు చేయడానికి వెళ్ళింది. ఆమెకు ప్రత్యేకమైన అర్హతలేమి లేవు మరియు ఎవరో ఒక అసాధారణమైన వ్యక్తిలా నిలబడలేదు కాని ఆమె హృదయం ప్రేమతో నిండివుంది మరియు ప్రేమతో పని చేయాలనే  కోరిక కలిగి మనస్సు కలిగివుంది. ఆమె కనికరంతో పనిచేసింది మరియు ప్రార్థనలో దేవునిని వెదకింది. ఆమె తన రోజువారి పనిలో నమ్మకంగా ఉంది, అయినప్పటికీ తన చుట్టూ ఉన్నవారి యొక్క అవసరతల విషయంలో స్పందించింది. ఈ మూడవ పాత్ర, మనం దేవుని సేవ చేయడానికి పరిపూర్ణంగా ఉండవలసిన అవసరం లేదు అనడానికి ఒక ఉదాహరణగా ఉంది. దేవుడు ఆయన మహిమ కొరకు మనం ఏం కలిగివున్నామో (మన దైనందిన జీవితాలలో) దాన్ని సమర్పించాలని కోరుకుంటున్నాడు.

హృదయం నిండా ప్రేమతో మనం చేసే ప్రేమ కార్యాలు, దేవునికి మహిమను తీసుకొస్తాయి మరియు ప్రజలు ఆయనను ఘనపరుస్తారు. హృదయంలో ప్రేమ లేకుండా మనం లోకానికి నిజమైన వెలుగుగా ఉండలేము. మనం వ్యక్తిగత మహిమను కాక, దేవుని మహిమను వెదకడమే, హృదయం నిండా ప్రేమ కలిగి ఉండడానికి ఏకైక మార్గం.

## ప్రేమ ఏ విధంగా పనిచేస్తుంది / కార్యం చేస్తుంది?

---

మనం ప్రేమలో ఎదగాలనుకున్నట్లయితే, ప్రేమకు మూలాధారమైన దాని యొద్దకు వెళ్ళాలి.

1 యోహాను 4:7-9ని చదవండి

⇨ ప్రేమ ఎక్కడ నుండి వస్తుంది? ప్రేమ దేవుని యొద్ద నుండి వస్తుంది, దేవుడే ప్రేమ!

ప్రేమకు మూలమైన దానిని వెదకినప్పుడు, దేవుని మహిమను కోరినప్పుడు మనం ప్రేమతో నింపబడతాము, మనం ప్రేమతో నింపబడినప్పుడు మనం ప్రేమ కార్యాలను అర్థవంతముగా చేయగలుగుతాము ఎందుకంటే అవన్నీ ప్రేమతో చేయబడ్డాయి. వెలుగును గూర్చిన లేఖన భాగాలు జ్ఞాపకం చేసుకొనండి “.... మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి” మనం ప్రేమిస్తాం (అంటే మన వెలుగు ప్రకాశింపజేయాలి) ఎందుకంటే ఆయన మనల్ని ప్రేమించాడు, కాబట్టి ఆయన మహిమపొందుతాడు.

వివరణ (Demonstration):

ఒకరిని ముందుకు రమ్మని అడగండి, అతనికి / ఆమెకి వెలిగించని కొవ్వొత్తిని ఇవ్వండి.

ఆ వాలంటీర్‌ని కొవ్వొత్తిని వెలిగించమని అడగండి (వెలుగుకి మూలాధారమైనది లేకుండా ఆమె ఆ కొవ్వొతిని వెలిగించలేదు).

⇨ నువ్వెందుకు నీ కొవ్వొత్తిని వెలిగించలేకపోయావు? ఎందుకంటే దీన్ని వెలిగించడానికి నా దగ్గర వెలుగు లేదు.

⇨ నీకేం కావాలి? వెలుగు / వెలుగుకి ఆధారమైంది.

వాలంటీర్‌ని అక్కడే నిలబడమని చెప్పండి, గదిలో ఉన్న మరొక వ్యక్తికి వెలిగించని మరొక కొవ్వొత్తి ఇవ్వండి.

వాలంటీర్‌ని మరొక వ్యక్తికి ఇచ్చిన కొవ్వొత్తిని వెలిగించమని చెప్పండి. (ఆమె ఆ కొవ్వొత్తిని వెలిగించలేదు, ఎందుకంటే ఆమె దగ్గర వెలుగు యొక్క ఆధారం లేదు).

అడగండి:

⇨ నీ పక్కనున్న వ్యక్తి కొవ్వొత్తిని ఎందుకు వెలిగించలేకపోయావు? ఎందుకంటే నా కొవ్వొత్తి వెలిగించబడలేదు

⇨ నీ కొవ్వొత్తిని వెలిగించబడకుండా మరొకరి కొవ్వొత్తిని వెలిగించడానికి ప్రయత్నించండంలో ఏమైనా అర్థం ఉందా? లేదు

ఇలా చెప్పండి: వెలుగునకు మూలాధారమైంది లేకుండా మనం కొవ్వొత్తిని ఎలా వెలిగించలేమో, అలాగే ప్రేమకు మూలాధారమైంది లేకుండా మనం ప్రేమతో నింపబడలేము. మీరు ఉన్న ఒక గదికి ముందు ఒక టేబుల్‌పై ఒక పెద్ద కొవ్వొత్తి వెలిగించి పెట్టండి. యేసు లోకానికి వెలుగై ఉన్నాడు. మన వెలుగు యొక్క మూలం యేసుక్రీస్తు ద్వారా దేవుని యొద్ద నుండి వస్తుంది అని చెప్పండి.

మీరు వెలుగునకు మూలాధారమైన దీనిని వెదకిన యెడల, నీ కొవ్వొత్తిని వెలిగించగలవా? (అవును), కొవ్వొత్తిని వెలిగించమని వాలంటీర్‌కి చెప్పండి

మీరు ఇప్పుడు వెలుగు చేతను, ప్రేమ చేతను నింపబడ్డారు ఎందుకంటే మీరు ప్రేమకు మూలాధారమైన దానిని వెదకారు "ఇప్పుడు మీరు మీ ప్రక్కనున్న వ్యక్తి కొవ్వొత్తిని వెలిగించగలరా?" అని అడగండి (అవును) గదిలో ఉన్న మరొక కొవ్వొత్తిని వెలిగించమని వాలంటీర్‌కి చెప్పండి.

మనం ప్రేమలో ఎదగాలి అనుకుంటే, మనం ప్రేమ యొక్క మూలాధారం యొద్దకు వెళ్ళాలనే విషయం మనకు స్పష్టమైంది. అప్పుడు మాత్రమే క్రీస్తు ప్రేమను ఇతరులకు చూపించగలము.

**ప్రేమలో ఎదగడం (grow in love):**

---

మనం ప్రేమలో ఎలా ఎదుగుతాం? క్రీస్తుని వెదకడానికి, ఆయన ప్రేమలో ఎదగడానికి కొన్ని మార్గాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి:

బోధకునికి గమనిక: ఈ క్రింది అంశాలను గుర్తు చేయడానికి చేతి కదలికలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీరు ప్రతి అంశాన్ని చెప్పేటప్పుడు, క్రింద పేర్కొనబడిన చేతి కదలికలు వారికి నేర్పించండి మరియు తరువాత అంశానికి వెళ్ళేముందు వాటిని గుర్తు చేయండి. ఉదాహరణకు:

- చేతి కదలికతో మొదటి అంశాన్ని బోధించండి, రెండవ అంశానికి వెళ్ళేముందు మొదటి చీతి కదలికను పునరాలోచన చేయండి.
- రెండవ అంశానికి క్రొత్త చేతి కదలికను బోధించండి, రెండవ అంశం తరువాత, మొదటి రెండు చేతి కదలికలను గూర్చి సమీక్షించండి, తరువాత మూడవ అంశానికి వెళ్ళండి.
- మూడవ అంశానికి కూడా క్రొత్త చేతి కదలికలు నేర్పండి, మూడవ అంశం తరువాత, 1-3 వరకు చేతి కదలికలు పున:సమీక్షించండి, తరువాత నాల్గవ అంశాన్ని పరిచయం చేయండి.

**స్వీకరించడం (Receive):**

పై నుండి ఏదో పొందుకుంటున్నట్లుగా చేతులు పైకి చాపడం

- ప్రేమ దేవుని నుండి వస్తుంది. ఒకవేళ దేవుడు మీలో నివసించనట్లయితే, అప్పుడు మొదట దేవునిని తన సన్నిధితో మిమ్మల్ని నింపమని ఆ దేవుని అడగవలసిన అవసరం ఉంది. దేవుడే ప్రేమ.

**మీ హృదయం కొరకు ప్రార్థించుట : (Pray for your own Heart)**

చేతులు ప్రార్థించినట్లుగా పెట్టి, ముందుకు తీసుకురావాలి

- తన ప్రేమతో మిమ్మల్ని నింపమని పరిశుద్ధాత్మను ప్రార్థించండి, అప్పుడు మాత్రమే మీరు నిజంగా ప్రేమించగలరు.

**ఇతరుల కొరకు ప్రార్థించండి (Pray for others):**

రెండు చేతులను ప్రార్థించే విధంగానే వుంచి, మీ ఛాతివైపు నుంచి బయటకు కదలించండి.

- ప్రజల కోసం, మీరు ఇష్టపడే వ్యక్తుల కొరకు కూడా ప్రార్థించినప్పుడు ప్రేమ పెరుగుతుంది వారి కొరకు ప్రేమను ఇవ్వమని దేవుడిని అడగండి, ప్రతిరోజు వారికొరకు మీరు ప్రార్థిస్తూవుండగా వారిపట్ల మీ దృక్పథాన్ని దేవుడు మార్చే విధానం ఆశ్చర్యం కలిగిస్తుంది. దీనికి సమయం పడుతుంది!

**క్రియ చేయడం / విధేయత చూపడం:**

రెండు చేతులను వేరుచేసి బయటి వైపుకి పెట్టి (చేతులు బయటకు చూపి / అరచేతులను బయటకు చూపాలి) ఇతరులకు కార్యం చేస్తున్నట్లుగా పెట్టాలి

- మనం క్రియలు చేస్తువుంటే ప్రేమ పెరుగుతుంది. ప్రేమ అనేది కేవలం ఒక మంచి భావన మాత్రమే కాదు, కొన్నిసార్లు ప్రేమ అంటే క్రియలు అవసరం. కాబట్టి, మనం ప్రేమను అనుభవించకపోయినప్పటికీ, మనం ఎవరో ఒకరి మీద ప్రేమ చూపించుటయే ప్రయత్నించగలు మరియు ఆ ప్రేమ పెరగాలని ప్రార్థించండి.

**దేవుని వాక్యం అర్థం చేసుకొవడానికి అధ్వయనం చేయుట:**

చేతులను అలాగే బయటకు చాచి ఉంచి, తెరిచిన పుస్తకంవలె ఉంచండి, మరియు చేతులను బయటనుండి చదువుతున్నట్లుగా శరీరంవైపుకి లాగండి

- దేవుని వాక్యాన్ని చదువుతూ, అర్థం చేసుకుంటూ ఉంటే ప్రేమ పెరుగుతుంది మనం వాక్యాన్ని ధ్యానిస్తూ ఉంటే దేవుని మనస్సుని పొందుకుంటాం మరియు ఆయన ప్రజలను ఎలా ప్రేమిస్తాడో ఆ రీతిగా మనం ఇతరులను ప్రేమించడం నేర్చుకుంటాము.

ఒక వ్యక్తిని ప్రేమించడం అంటే, వారు చేసే ప్రతి పనిని అంగీకరించడం అని కాదని మనస్సులో ఉంచుకొనండి. ఎవరైనా పాపం చేసినట్లయితే, మనం పాపంతో ఏకీభవించము కాని పాపిని ప్రేమిస్తాము. యేసు, వ్యభిచారులతోనూ, సుంకరులతోను మరియు సాంఘిక దురాచారాలు చేసేవారితోనూ సమయం గడిపాడు. ఆయన వారి పాపాన్ని అంగీకరించలేదు కాని, వారిని ప్రేమించాడు. వారితో కలిసి భోజనం చేసాడు. వారితో తన జీవితాన్ని పంచుకొన్నాడు,

వారిపట్ల ఆయనకున్న గొప్ప ప్రేమను బట్టి వారికి సేవ చేసాడు.

**మీ పాత్ర (your character):**

**వ్యక్తిగత స్పందన:**

---

మన నాటికలోని పాత్రలను గూర్చి ఒక్కసారి ఆలోచించండి. మిమ్మల్ని మీరు పరిశీలించుకోవడానికి సమయం తీసుకొనండి. మిమ్మల్ని మీరు ఈ క్రింది ప్రశ్నలను అడుగుకొనండి:

- ప్రేమ కార్యాలు చేయడానికి నన్ను నేను సమర్పించుకున్నానా లేదా చర్చికి వెళ్ళడం ఆత్మీయ విషయాలలో పాలుపొందటం ప్రాముఖ్యమని నమ్ముతున్నానా?
- నేను చేసే పనులను బట్టి దేవుడు మహిమ, ఘనతలు పొందాలని కోరుకుంటున్నానా? లేదా ఇతరులు నన్ను పొగడాలని మాత్రమే ఆసక్తి కలిగి ఉన్నానా?
- నేను యధార్ధంగా దేవునిని వెదుకుతూ ఉన్నానా లేదా కేవలం బాహ్యంగా మాత్రమే మంచి పనులు చేస్తున్నానా? ఎవరూ నిన్ను చూడనప్పుడే నీ అసలు వ్యక్తిత్వం తెలుస్తుంది. ఎవరికీ తెలియనప్పుడు, నీ కుటుంబంతో నీవు ఎలా వ్యవహరిస్తావు? ఎవరూ చూడనప్పుడు దేవుని విషయాల పట్ల ఎంత సమర్పణ కలిగివున్నావు. నువ్వు నిజంగా ప్రేమిస్తున్నావా లేదా నువ్వు ఇంకా ఇతరులు నిన్ను పరిశుద్ధుడవనుకోవాలి అని కోరుకుంటున్నావా?
- నేను నిజంగా నా పొరుగువానిని ప్రేమించగలనా? లేదా నేను నిజంగా ప్రేమించగలుగునట్లు, నేను హృదయాన్ని మార్చమని దేవుడిని అడగవలసిన అవసరం ఉందా?

దేవుని యొక్క ప్రేమ వెలుగుని మన సమాజంలో నిజంగా ప్రదర్శించగలుగునట్లు, మన హృదయాలను, మన క్రియలను సంపూర్ణంగా మార్చమని వ్యక్తిగతంగాను, ఇద్దరిద్దరుగాను మరియు బృందంగాను ప్రార్ధించండి.

**ముగింపు:**

---

ఉప్పువలె, వెలుగువలె జీవించడం అంటే అర్ధం, మనం సంపూర్ణంగా దేవునిని వెదకడం మరియు ఆయన మహిమ కొరకే యదార్ధంగా ఇతరులను ప్రేమించడం. మనం దేవుని మహిమను వెదకినప్పుడు, ఆయన తన ప్రేమతో మనల్ని నింపుతాడు. ప్రేమతో నిండిన హృదయాలతో మనం చేసే ప్రేమకార్యాలు, ఇతరులు ఆయనను మహిమపరచుటకు కారణమవుతాయి! ఆ విధంగానే మనం భూమికి ఉప్పుగానూ, లోకమునకు వెలుగుగాను మారతాము.

మన తరువాతి పాఠ్యాంశాలు, దేవునిని సంతోషపెట్టె హృదయాలు కలిగి ఆత్మీయంగా ఎలా ఎదగాలో మనకు నేర్పిస్తాయి.

------ // ------

## పాఠము 5 – పాపమును తీసివేయుట మరియు మన మనస్సులను నూతనపరుచుట

**ముఖ్య ఆలోచనలు:**

1. పాపం, మనల్ని ఉప్పదనం (సారం) లేకుండా చేస్తుంది. అంటే దానర్థం మనం తక్కువగా దేవునిని మహిమపరచగలం, తక్కువగా ఇతరులను ప్రేమించగలము.
2. మన సమాజంలో ఉప్పువలె, వెలుగువలె ఉండగలుగునట్లు, పాపమును జయించగలుగునట్లు కొన్ని అడుగులు వేయవలసి ఉంటుంది.

**పరికరాలు / మెటిరియల్స్:**

- ఉప్పు, రాళ్ళు / ఇసుక, నీళ్ళు
- చుక్కలతో ఉన్న కార్డులు (పెద్ద బృంద కార్యచరణ చూడండి)
- చార్ట్ / బోర్డు (white board)
- మార్కర్
- ప్రింట్ చేసిన బొమ్మలు (పాల్గొన వ్యక్తికి ఒకటి, సలహాదారునికి ఒకటి ఇవ్వాలి)
- ప్రింట్ చేసిన వచనాలు (పెద్ద బృంద కార్యచరణ నెం.5 చూడండి)
- పాపాన్ని జయించుటకు 9 అడుగులను ముద్రించిన పేజి (ప్రతి మెట్టు తరువాత ఖాళీ స్థలం ఉంచాలి)
- టేప్ (అవసరమైతే వాడాలి)

**గమనిక:**

ఈ వివరణను, తరగతి గదిలో ప్రదర్శించడానికి ముందు మీరు అభ్యాసం చేయడం చాలా ప్రాముఖ్యం, అప్పుడు మాత్రమే వాళ్ళు చెప్పబడిన విషయాన్ని ఎంతో ప్రభావవంతంగా అర్థం చేసుకోగలరు. అదేవిధంగా పెద్ద బృంద కార్యచరణకు కూడా సలహాదారుడు / బోధకుడు ముందుగా సిద్ధపడటటం చాలా అవసరం. కాబట్టి సమయానికంటె ముందే అన్ని పరికరాలు / మెటిరీయల్స్ అందుబాటులో ఉండెలా చూసుకోవాలి.

**పరిచయం: మన ఉప్పదనాన్ని కోల్పోవడం / మన సారాన్ని కోల్పోవడం**

---

మత్తయి 5వ అద్యాయం నుండి మనం మొదటి పాఠంలో చదివిన లేఖన భాగాన్ని జ్ఞాపకం చేసుకొనండి: ‘మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు’ ఉప్పు యొక్క అవసరత మరియు విలువను నేర్చుకున్నాం, అదే విధంగా మన జీవితాలు సమాజానికి ఎలా ఉప్పు వలె ఉంటాయో నేర్చుకున్నాం. లేఖన భాగంలోని రెండవ భాగంలో ఉప్పు నిస్సారమైతే ఏం జరుగుతుందో వివరిస్తుంది.

**ప్రదర్శన (Demonstration):**

- కొంచెం ఉప్పు తీసుకొని, దానిని చిన్న రాళ్ళుతోనూ, ఇసుకతోను కలపండి
- ఇప్పుడున్న ఉప్పు దేనికైనా ఉపయోగపడుతుందా?

ఉప్పు వేరేదానితో కలిసి చెడిపోయినప్పుడు మాత్రమే తన సారాన్ని కోల్పోతుంది. ఇదే విధంగా, మనం కూడా పాపాన్ని మనలోనే ఉండనిచ్చినప్పుడు మనం క్రైస్తవులుగా మన సారాన్ని కోల్పోతాము. మనం నిజంగా ఉప్పువలె ఉండాలి అనుకొంటే, మనం పాపం వలన వచ్చిన అపవిత్రతను ఖచ్చితంగా తీసివేయాలి. అక్కడొక శుభవార్త ఉంది!

**<u>ప్రదర్శన (Demonstration)</u>:**

- కొంచెం ఉప్పు తీసుకొని రాళ్ళతో కలుపండి
- రాళ్ళను వేరుచేయడానికి దానిని జల్లించండి.

మలినాలను తీసివేసినప్పుడు, ఈ ఉప్పు మరలా ఉపయోగపడుతుంది! అదేవిధంగా, మన జీవితాలలో నుండి పాపము తీసివేయబడినప్పుడు, మన హృదయాలు శుద్ధిచేయబడతాయి, మరియు మనం మన సమాజానికి మరలా ఉప్పువలె మారతాము.

**పాపమును తీసివేయుట:**

---

పాపము, మన హృదయముల యొక్క శాశ్వత స్థితి, ఇది మనం అపవిత్రమైన నమ్మకాలను మరియు ప్రవర్తనలను ఆశించుటకు కారణమయ్యి, నాశనకరమైన అలవాట్లవైపుకి నడిపిస్తుంది (చివరిగా చెప్పబడిన మాటను అవసరమైతే, మరొక సారి చెప్పండి). పాపం మనల్ని మన సమాజానికి సహాయపడకుండా నిస్సారముగానూ మరియు అసమర్థులుగాను చేస్తుంది. ఎవరి జీవితాలలో పాపం లేదో, ఎవరి జీవితాలలో పాపం జయించవలసిన అవసరం ఉందో తెలుసుకోవడానికి ఒక చిన్న ఆట ఆడదాము.

**పెద్ద బృంద కార్యచరణ : ఒక నల్లటి మచ్చ ఆట**

బృందానికి రెండు కార్డులను చూపించండి: 4 ఖాళీగా ఉన్న చుక్కను కలిగివున్నకార్డు ఒకటి, నల్లటి చుక్కను కలిగివున్న మరొక కార్డు. ఖాళీగా ఉన్న చుక్క, పాపం లేని, పవిత్రమైన హృదయాన్ని సూచిస్తుంది మరియు నల్లరంగుతో నింపబడిన చుక్క పాపము హృదయాన్ని సూచిస్తుంది.

గది ముందు ఉన్న స్థలాన్ని రెండు భాగాలుగా విభజించండి:

1) పాపంతో నింపబడింది (నల్లటి చుక్క)

2) పాపంలేనిది (ఖాళీ చుక్క)

తరగతిలో ఉన్నవారికి, చుక్క ఉన్న కార్డు ఒకటి ఇవ్వబడుతుంది అని చెప్పండి. గది బయటున్న రెండు భాగాల్లో (పాపం లేదా పాపంలేని) వారు ఏ భాగంలో ఉండాలో నిర్ణయిస్తుంది. వాళ్ళకు ఇవ్వబడిన కార్డుని రహస్యంగా ఉంచమని వాళ్ళకి వివరించాలి; వాళ్ళు వెళ్ళి ఆ భాగాల్లో నిలవబడడానికి వారి సమయం వచ్చేవరకూ వారు కార్డుపైన

ఉన్న చుక్కను చూడకూడదు. నల్ల చుక్క ఉన్న కార్డుని వారికి చూపించి, ఈ కార్డు మిమ్మల్ని పాపం నిండియున్న భాగంలోకి నడిపిస్తుందని చెప్పండి. ఖాళీ చుక్క ఉన్న కార్డు చూపించి, ఈ కార్డు మిమ్మల్ని 'పాపం లేని' భాగంవైపుకి నడిపిస్తుందని చెప్పండి.

ఒక్కొక్క వ్యక్తికి ఒక్కొక్క కార్డు ఇవ్వండి. వారు కార్డుని చూడకూడదని వారికి గుర్తు చేయండి. అందరూ తమ కార్డులను పొందుకున్నప్పుడు, వారి కార్డుపై ఉన్న చుక్కను వేరేవాళ్ళు చూడకుండునట్లు దాని దాచిపెట్టండి (వారందరూ నల్ల చుక్కనే కలిగి ఉండాలి). ఒకరి తరువాత ఒకరిని పిలిచి, వారి కార్డుని చూసి, తరగతి అంతటికి చూపించమని చెప్పండి. వారి కొరకు నిర్ణయించబడిన భాగం వైపుకి వెళ్ళి వారి కార్డుని తరగతి అంతా చూడగలుగునట్లు పట్టుకొని నిలబడాలి.

ప్రతి ఒక్కరి యొక్క వంతు వచ్చినప్పుడు, వారందరూ 'పాపం' కొరకు నిర్ణయించబడిన స్థలంలో ఉంటారు. తరువాత ఈ క్రింది వచనాలు చదవండి.

**1 యోహాను 1:8 ప్రకారం మనమందరము పాపం చేసాము**

> "మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము మరియు మనలో సత్యముండదు"

మనమందరం పాపం కలిగినవారము కనుక, ఆ పాపం మనం తీసివేసుకొనవలసిన అవసరం ఉంది అని మనం తెలుసుకోవాలి, అప్పుడు మాత్రమే మనము ఉప్పు యొక్క సారాన్ని పొందుకుంటాము.

పౌలు, రోమా 3:23, 24లో చెప్పిన మాటలను పాల్గొన్నవారికి గుర్తు చేయండి "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" మరియు ఆయన కృపచేతనే క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులుగా తీర్చబడతాము అని తెలుసుకొనే గొప్ప నిశ్చయత - మనకు ఉంది. ఎంత గొప్ప త్యాగం, ఎంత గొప్ప వాగ్దానం ! దీన్ని బట్టి ఎవరూ గర్వపడవలసింది లేదు. పాపాన్ని కలిగివుండటం గూర్చిన విషయానికి వచ్చినప్పుడు మనకందరికి దేవుని క్షమాపణ అవసరం.

నిలబడి ఉండగానే కొంత సమయం తీసుకొని ప్రార్థన చేయండి. క్షమాపణ నిమిత్తం దేవుడు ఇచ్చిన వాగ్దానాలను బట్టి దేవునికి వందనాలు చెప్పండి, మరియు పాపాన్ని జయించడానికి ఇష్టపడే హృదయాలను మరియు స్పష్టమైన సలహాలను తెలుపమని అడగండి.

**పాపాన్ని జయించుటకు మెట్లు / సలహాలు:**

---

మనమందరం సారాన్ని కోల్పోయి ఉన్నాం గనుక మరలా తిరిగి సారాన్ని ఎలా పొందుకుంటాం?

మనం దేనికి పనికిరాని వారంగా, బయట పారవేయబడి, త్రొక్కబడతామా? మన పాపం ఎంతో గొప్పదైనప్పటికీ, పాపాన్ని మనం ఎలా తీసివేసుకోవాలి బైబిల్ ఎంతో స్పష్టమైన సలహాలను ఇస్తుంది మరియు దేవుని యొక్క శక్తి, మనలోని అన్ని పాపాలను జయించగలుగుటకు శక్తినిస్తుందనే నిశ్చయత మనకు ఇస్తుంది! ఆయన శక్తి మనలను సారవంతముగా మారుస్తుంది.

మనం మన జీవితాలలో పాపాన్ని జయించుటకు మూడు సులభమైన పద్ధతులను నేర్చుకోబోతున్నాము.

1) పాపాన్ని తొలగించుట లేదా తీసివేయుట

2) మన మనస్సులను నూతనపరచుట

3) చెడుకి బదులు మంచిని స్థాపించుట

ఈ మూడు అడుగులను / అంశాలను మీరు మరలా చెప్పండి, మీ తరువాత చెప్పమని బృంద సభ్యులను అడగండి.

వీటిలోని ప్రతి అంశంలో మరలా మూడు అడుగులు ఉంటాయి, అంటే మనం మొత్తం తొమ్మిది అడుగులు నేర్చుకుంటాము. ఈ పాఠ్యభాగంలో, పాపాన్ని తీసివేయడంలో మూడు అడుగులను, మనస్సుని నూతనపరచుటలో మూడు అడుగులను నేర్చుకుందాం.

**బోధకునికి సూచనలు:**

మీరు ఈ క్రింది అంశాలను బోధించుటకు సిద్ధపడుతున్నప్పుడు, ప్రతిదాని వరుస సంఖ్యను మరియు, దాని శీర్షికను (టైటిల్) బోర్డు లేదా చార్టుపైన రాసి, ఈ క్రొత్త అంశాన్ని సూచించే, బొమ్మను పరిచయం చేయండి, తరువాత దానిని గూర్చి వివరించండి. 4వ పాఠంలో చేతికదలికలను నేర్పించిన విధంగానే, ప్రతి అంశాన్ని / మెట్టుని బోధించేటప్పుడు కూడా ఉపయోగించండి:

- మొదటి అడుగుని దాని బొమ్మతో పరిచయం చేయండి. రెండవ అడుగుకి వెళ్ళడానికి ముందు మొదటి బొమ్మను ప్రస్తావించడి.
- రెండవ అడుగు, క్రొత్త బొమ్మతో పరిచయం చేయండి, రెండవ అడుగుని బోధించిన తరువాత మొదటి, రెండవ బొమ్మను ప్రస్తావించి మూడవ అడుగుకి వెళ్ళండి.
- మూడవ అడుగుని క్రొత్త బొమ్మతో పరిచయం చేయండి. మూడవ విషయం తరువాత, మొదటి నుండి మూడవ బొమ్మ వరకు ప్రస్తావించి నాల్గవ విషయానికి వెళ్ళండి.

## పాపాన్ని తొలగించుట లేదా తీసివేయుట:

---

పాపాన్ని తీసివేయుటకు మూడు స్టెప్స్ (మెట్లు)తో ప్రారంభిద్దాము.

1. **పాపాన్ని గుర్తించండి:** (బొమ్మ : నల్ల చుక్క / మచ్చతో ఉన్న చెయ్యి)
మీ జీవితంలో ఏ పాపానైతే దేవుడు మార్చాలని కోరుకుంటున్నాడో ఆ పాపాన్ని చూపించమని దేవుడిని అడగండి. అది మన చేసే పని ఏదైనా కావచ్చు. ఉదా:- పుకార్లు పుట్టిచడం లేదా మనం చేయలేకపోతున్నదైనా కావచ్చు. ఉదా: క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్లుగా మనం మన భార్యలను ప్రేమించలేకపోవడం.

దావీదు ఇలా చేయడం కీర్తన 139:23-24లో చూస్తాము. ఈ వచనాలలో “దేవా నన్ను పరిశోధించి, నా హృదయమును తెలిసికొనుము, నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము’.

2. **పాపాన్ని ఒప్పుకొని క్షమాపణ పొందటం:** (బొమ్మ : నల్లచుక్క ఉన్న డైలాగ్ బాక్స్)

పాపాన్ని గుర్తించినప్పుడు మొదట దేవునితోనూ, సాధ్యమైతే ఇతరులతోనూ ఒప్పుకోవాలి. 1 యోహాను 1:9 "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును". ప్రోత్సహం పొందండి! ఏ పాపము దేవునికి ప్రాముఖ్యమైనది కాదు! మన పాపమంతటిని క్షమించుటకు ఆయన నమ్మదగినవాడు. ఎవరి పట్లనైనా మనము పాపం చేసినట్లయితే, వారి క్షమాపణ కొరకు కూడా ప్రయత్నించడం అవసరం అవ్వొచ్చు. మీ పాపం వల్ల ఏ సంబంధమైనా పాడవడం కాని, తెగిపోవడం కాని, జరిగినట్లయితే, ఆ సంబంధం మరలా కట్టబడునట్లు పాపాన్ని ఒప్పుకొని, క్షమాపణను వెదకడం చాలా ప్రాముఖ్యం.

3. **పశ్చాత్తాపపడటం మరియు సమర్పించుకోవడం:** (కొట్టివేయబడిన నల్లచుక్క ఉన్న డైలాగ్ బాక్స్)

పశ్చాత్తాపపడి, చేసిన పాపాన్ని మరెన్నడూ చేయమని నిర్ణయం తీసుకోవడం చాలా అవసరం. పశ్చాత్తాపం నేను దీనిని ఇక చేయను అని చెప్పుట చేత దానినుండి తొలగిపోవడం తీర్మానం చేయడం అంటే ఇక దానినెన్నడూ చేయాలని కోరుకొనని చెప్పడం. మీరు ఒకటి లేకుండా మరొకటి చేయలేరు.

యోబు 31:1లో "నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని, కన్యకను నేనెలాగు చూచుదును?" అని చదువుతాము ఇక్కడ యోబు, కామంతో స్త్రీని చూడను అని తీర్మానం చేసుకున్నాడు. యోబు, దేవుని చేత "యదార్ధవంతుడు, న్యాయవంతుడు" అని పిలువబడినవాడు. (యోబు 1:8), అయినప్పటికీ ఈ పాపాన్ని గూర్చి ఒక తీర్మాణం చేసుకోవడం ఉపయోగకరమని యోబు గుర్తించాడు. పాపాన్ని జయించాలి అనే కోరిక గలవారిని దేవుడు ఘనపరుస్తాడు అనే విషయాన్ని బట్టి మనం ప్రోత్సహించబడ్డాం! దేవుడు మాత్రమే మనలను నిర్దోషులనుగాను, నిందారహితులుగానూ చేస్తాడు గనుక ఆయనకు వందనాలు చెల్లిద్దాం.

**మన మనస్సులు నూతన పరచుట:**

---

తరువాత మూడి మెట్లు / స్టెప్స్, మనస్సుని నూతనపరచుటను గూర్చినవి

4. ప్రతిరోజు ప్రార్థించండి : (బొమ్మ, ప్రార్థించే చేతులు)

మన స్వంత శక్తిచేత, సామర్ధ్యం చేత పాపాన్ని జయించలేము. పౌలు కూడా రోమా 7:19-20లో "నేను చేయగోరు మేలు చేయక చేయగోరని కీడుచేయుచున్నాను. నేను కోరని దానిని చేసిన యెడల, దానిని చేయునది నా యందు నివసించు పాపమే గాని యికను నేను కాదు".

మన హృదయాల్లో నుండి పాపాన్ని తీసివేసుకోవడానికి దేవుని సహాయం అవసరం అనేది స్పష్టమైన విషయం. ప్రతిరోజు మనం శోధన ఎదుర్కొంటాం అనే విషయం మనకు తెలుసు గనుక దేవుని సహాయం కొరకు ప్రార్థన చేయుట ద్వారా ప్రతిరోజూ మనల్ని మనం సిద్ధం చేసుకొనవలసిన అవసరం ఉంది. ఇది దేవునిపై మనం ఆధారపడడాన్ని మరియు ఆయనతో మనం చేసుకున్న తీర్మానాలను జ్ఞాపకం చేస్తుంది. యేసు తన శిష్యుడైన మత్తయికి చేసిన హెచ్చరికను మనం అనుసరించాల్సిన అవసరం ఉంది 'మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి' (మత్తయి 26:41)

ప్రతి రోజు ప్రార్థన చేయడం, పాపాన్ని జయించుటకు శక్తిగలిగిన వ్యక్తితో సంబంధం కలిగి ఉండెలా చేస్తుంది. ఆయన పాపాన్ని మరణాన్ని జయించారు కాబట్టి మనం మన జీవితాల్లో పాపాన్ని జయించుటకు దేవుడిని నమ్మగలము.

**5.** మన ఆలోచనలను నియంత్రించుకోవాలి (ఖాళీ చుక్కలతో నిండివున్న డైలాగ్ బాక్స్)

ప్రతిపాపం రెండు సార్లు చేయబడుతుంది - మనస్సులో ఒకసారి, ప్రవర్తనలో రెండవసారి, కాబట్టి, మన పాపపు ఆలోచనలు, పాపపు క్రియలుగా మారకుండా, మనం మొదట మన ఆలోచనలను నియంత్రించుకొనవలసిన అవసరం ఉంది.

ఈ క్రింది వచనాలను ఒకసారి గమనించండి

రోమా 12:2 మీరు ఈ లోక మర్యాదను అనుసరించక, ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతము పొందుడి.

కొలొస్స 3:2 పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి

2 కొరింథీ 10:5 మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...'

మన ఆలోచనలను గూర్చి బైబిల్ ఎన్నో విషయాలు చెప్తుంది. అందుకే మన మనస్సులో ఉన్నది చాలా ప్రాముఖ్యం. మనం మన ఆలోచనలను నియంత్రించుకోకపోతే, మనం మన క్రియలను కూడా నియంత్రించుకోలేము. కాని అదే విషయాన్ని గూర్చి, పౌలు ఫిలిప్పి 4:8లో ఫిలిప్పీ సంఘానికి చెప్తున్న మాటలను బట్టి ప్రోత్సహించబడండి! మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను, మెప్పైనను, ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి..." అది ముగింపు కాదు. పౌలు ఇంకా ఈ విషయాలు కూడా చెప్పాడు "మీరు నావలన ఏవి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో, ఏవి చూచితిరో అట్టివాటిని చేయుడి. అప్పుడు సమాధాన కర్తయగు దేవుడు మీకు తోడైయుండును! ఈ చివరి మాటను విన్నారా? మీరు ఇవి చేసినప్పుడు సమాధానకర్తయగు దేవుడు తానే మీతో కూడా ఉంటాడు! ఎంతటి ఆదరణకరమైన వాగ్దానం ఇది!

**6.** **వాక్యాన్ని కంఠస్తం చేయండి** (బొమ్మ : తెరచిన పుస్తకం కలిగివున్న డైలాగ్ బాక్స్)

వాక్యాన్ని కంఠస్తం చేయడం మన ఆలోచనలను నియంత్రిచడమే గాక, మన మనస్సుల్లో సత్యాన్ని ఎల్లప్పుడూ ఉంచుతుంది. మనమెప్పుడైనా చెడు ఆలోచనలను ఆలోచించినప్పుడు, మనం కంఠస్తం చేసిన వాక్యభాగాలతో మన మనస్సుని నింపుకొనగలుగునట్లు వాటిని వల్లిస్తాము. ఈ విధంగా చేయడం ద్వారా, మన మనస్సులో ఉన్న చెడుస్థానంలో మంచిని నింపి, మన మనస్సులను నూతనపరచుకొనగలము.

యేసు ప్రభువు అరణ్యానికి వెళ్ళినప్పుడు, సాతాను వచ్చి ఆయనను శోధిస్తూ ఉంటే, పాపం చేయుటకు సాతాను పెట్టే శోధనను జయించుటకు యేసు లేఖన భాగాన్ని ఉపయోగించాడు. కీర్తన 119:11 "నీ యెదుట పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను".

లేఖనాలను కంఠస్తం చేయడం, పాపాన్ని జయించుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని బైబిల్ స్పష్టం చేస్తుంది. మనం జయించాలి అనుకొని పాపానికి సంబంధించిన లేఖన భాగం మనం ఎల్లప్పుడు వాక్యంలో కనుగొనగలము. ఒకవేళ మీరు కనుగొనలేకపోయినట్లయితే, మీ సంఘకాపరిని కాని, లేదా నీకు సహాయం చేయగలిగే స్నేహితునికి గాని అడగండి. వాక్యాన్ని కంఠస్తం చేయండి, ఇది శోధన ఎదురైనప్పుడు, దానిని జయించుటకు మీకు సహాయపడుతుంది.

**పెద్ద బృంద కార్యచరణ / ఆటలు:**

ఈ క్రింద పేర్కొనబడిన సూచనలు "పాపాన్ని తీసివేయడం మరియు మనస్సులను నూతనపరచడం"లోని అడుగులను (steps) పునరాలోచన చేయడానికి ఉపయోగపడుతుంది.

క్రింద ఇవ్వబడిన 5 సూచనల్లో ఒకటి లేదా రెండింటిని (సమయాన్ని బట్టి ఎన్నుకోగలిగినన్ని) ఎన్నుకొనండి అది మీ బృందానికి ఉన్నతంగా పనిచేస్తాయి:

1. ఇప్పటి వరకూ బోధించిన 6 సోపానాలను (steps) ఒకదాని తరువాత ఒకటి పిలుస్తూ, పాల్గొన్నవారిని, దానికి తగిన బొమ్మ పట్టుకొని చూపించమని చెప్తూ పునరాలోచన చెయ్యండి. ఉదాహరణకు, "పాపాన్ని గుర్తించుట అని పిలువండి అప్పుడు పాల్గొన్నవారందరూ, నల్లటి చుక్కను కలిగివున్న చేతి బొమ్మను ఎత్తిపట్టుకుంటారు. చాలా వేగంగా ఈ పనిచేయండి. వాళ్ళలో పోటీపెరగడం కొరకు స్కోర్ కూడా ఇవ్వండి: ఎవరైతే పిలిచిన దానికి సరైన బొమ్మను మొదటిగా చూపుతాడో అతను ఒక పాయింట్ గెలుగుకుంటాడు!

2. పైన తెలిపిన విధంగానే చెయ్యండి, కాని ఈసారి కొంచెం భిన్నంగా చేయండి. బోధకుడు బొమ్మను పట్టుకొగానే, తరగతిలో ఉన్నటువంటివారందరూ అది ఏ అంశాన్ని సూచిస్తుందో గట్టిగా చెప్పాలి. ఉదాహరణకు, నల్లచుక్క గలిగిన చెయ్యి బొమ్మను పట్టుకొనండి, అప్పుడు పాల్గొన్నవారు 'పాపమును గుర్తించుట' అని గట్టిగా చెబుతారు. దీనిని పోటీతత్వం గలదిగా చేయడానికి మీరు స్కోర్ ఇవ్వండి. ఆ బొమ్మ సూచించె అంశాన్ని మొదటిగా తెలిపిన వ్యక్తి ఒక పాయింట్ గెలుచుకుంటాడు!

3. మీరు మొదటి కొన్ని స్టెప్స్‌ని పునరాలోచన చెయ్యవచ్చు. పాల్గొన్నవారిని కార్డ్‌లను వెనక్కి తిప్పమని చెప్పి, వాటిని కలిపివేయాలి. మీ 'గో' అని చెప్పగానే వారు కార్డులను త్రిప్పి, వాటిని క్రమంలో పెట్టి నిలబడమని చెప్పాలి.. ఒకవేళ అతను / ఆమె సరియైన క్రమంలో పెట్టినట్లయితే, అతడు లేదా ఆమె గెలిచినట్లు! ప్రతి బొమ్మ దేనిని సూచిస్తుందో, చెప్పమని గెలిచిన వ్యక్తిని అడగాలి. మీరు ఈ ఆటను మరింత సులభంగా మార్చి, సభ్యులను 6 అడుగులను (steps) పాపాన్ని తీసివేయుట మరియు మనస్సులను నూతనపరచుట అనే రెండు తరగతులుగా విభజించమని అడగాలి.

4. ఈ చివరి దానికి చెప్పబడిన అడుగులను కేవలం క్రమంలో పెట్టడం మాత్రమే కాదు బోధించిన అంశాలపట్ల కొంత లోతైన అవగాహన అవసరం, బోధకుడు వచనాన్ని చెబుతాడు. పాల్గొన్నవారు ఆ వచనం ఏ అంశానికి చెందినదో చెప్పాలి. ఉదాహరణకు బోధకుడు కీర్తన 119:11లో ఉన్న వచనం 'నీ యెదుట పాపము చేయకుండునట్లు నా హృదయంలో నీ వాక్యముంచుకొనియున్నాను అని చదువుతాడు, అప్పుడు పాల్గొన్నవారు, ఈ వచనాన్ని గదికి ముందు ఉన్న బోర్డు లేదా చార్టుపై దానికి సంబంధించిన సోపానానికి (steps) జతపర్చాలి.

5. మీ తరగతిలో చదువుకున్న వారు ఉన్నట్లయితే పైన పేర్కొనబడిన దానిని ఇద్దరిద్దరుగా కూడా చేయమనవచ్చు. వచనాలను ప్రింట్ చేసి, ఇద్దరు ఉన్న చిన్న బృందానికి పంచాలి. ప్రతి చిన్నబృందం పాపాన్ని జయించుటకు తెలుపబడిన తొమ్మిది సోపానాలు, ఒక్కొక్క దాని మధ్య కొంత ఖాళీస్థలంతో ముద్రించాలి. ఆ ఖాళీ స్థలంలో పైన స్టెప్‌కి సంబంధించిన వచనాన్ని పెట్టాలి. ప్రతి చిన్న బృందం, వచనాన్ని సరైన శీర్షిక (Heading) క్రింద పెట్టాలి.

**ముగింపు:-**

---

మనమందరం మన హృదయాల్లో పాపాన్ని కలిగిఉన్నాము. మనలో ఏ ఒక్కరూ కూడా పరిశుద్ధంగా, నిందారహితంగా లేరు. మన పాపం యొక్క మలినాలు, మనం ఉప్పులో చూసిన మలినాలు వలె ఉన్నాయి: పాపం మన సారాన్ని తీసివేసింది. దేవుడు మన పాపపు క్రియలను క్షమించి, మన జీవితాలలో నుండి పాపాన్ని తీసివేయడానికి సహాయం చేస్తాడు. జీవితాలలో నుండి పాపాన్ని తీసివేయడం మనల్ని మరలా ఉప్పువలె సారవంతముగా మారుస్తుంది. మరియు మన సమాజంలో ప్రేమకార్యాలు చేయుటలో మరింత ప్రభావవంతముగా మారుస్తుంది.

మన జీవితాలలో పాపాన్ని జయించడానికి శ్రమ, సాధన అవసరం. పాపాన్ని జయించడం మొదట పాపాన్ని తీసివేయడం ద్వారా మరియు మనస్సులను నూతనపరచుట ద్వారా జరుగుతుంది. ఈ పద్ధతులు సమయాన్ని తీసుకుంటాయి కాని ప్రోత్సహించబడండి! యేసు, పాపాన్ని మరియు మరణాన్ని జయించాడు! ఆయన శక్తి మీ జీవితంలో ఉన్న పాపాన్ని కూడా జయించగలుగుతుంది.

ఈ పాఠ్యాంశం ముగింపులో, ఎవరైనా ఒకర్ని బృందం యొక్క జీవితాలలో ఏ పాపాన్ని జయించుటకు సహాయం చేయడానికి దేవుడు ఇష్టపడుతున్నారో ఆ పాపాన్ని తీసివేసుకొనుటకు సహాయం చేయమని ప్రార్థించమని అడగండి. ప్రాముఖ్యంగా ఆయన వాక్యము, ఆయన జీవితము మన హృదయాలను నూతనపరచి, ఆయన సత్యంతోనూ, ప్రేమతోను నింపాలని ప్రార్థించండి.

------ // ------

## పాఠము 6 చెడు స్థానంలో మంచిని స్థాపించుట

**ముఖ్య ఆలోచనలు:**

1. చెడు అలవాట్లను మంచి అలవాట్లతో భర్తీ చేయడం, మన జీవితాలలో పాపాన్ని జయించుటకు అవసరం.
2. మన సమాజాలలో ఉప్పు వలె, వెలుగువలె ఉండడానికి గానూ, పాపాన్ని జయించుటకు కొన్ని అడుగులు వేయాలి / నేర్చుకోవాలి.

**మెటీరియల్స్:**

- పాపాన్ని జయించుటకు 6-9 అడుగుల (steps) కొరకు బొమ్మలు
- 5వ పాఠ్యాంశంలో నుండి పెద్ద బృంద ఆట నుండి తీసుకున్న పునరాలోచనల పత్రాలు (అవసరమైతే)
- పునరుత్పాదక విద్యార్థి పట్టిక (విధ్యార్థి పుస్తకంలో)

**పరిచయం:**

---

గత పాఠ్యాంశంలో, మనందరి హృదయాలలో పాపం ఉందని గుర్తుచేసే ఆటను ఆడాము: పాపాన్ని తీసివేయడం మరియు మనస్సును నూతనపరచడం ద్వారా మని పాపాన్ని జయించగలమని చూసాము. ఇప్పుడు మన పాపపు మార్గాల యొక్క చెడు అలవాట్లను ఎలా భర్తీచేయాలో చూద్దాం.

**పెద్ద బృంద కార్యచరణ:**

ఈ కథను వినండి.....

పాపాన్ని జయించుటకు చివరి మూడు సోపానాలను (steps) ని నేర్చుకుందాం.

ఒకవేళ అవసరమనిపిస్తే, ఇప్పుడు ఇంతకుముందు నేర్చుకున్న ఆరు సోపానాలను (steps)ని గుర్తుచేయడం చేయడం మంచిది. ఈ క్రింది అంశాలను కూడా ముందు నేర్పిన 6 సోపానాలను (steps) నేర్పిన విధంగానే నేర్పండి - తరువాత అంశానికి వెళ్ళడానికి ముందు అంశానికి సంబంధించిన బొమ్మను పరిచయం చేయాలి (5వ పాఠమును చూడండి)

**బోధకునికి గమనిక :** ఈ కథను మీరు మాములుగానైనా చదివి వినిపించవచ్చు లేదా మీరు చదువుతుండగా కొంత మంది వాలంటీర్లు మౌనంగా ఏమి మాట్లాడకుండా నటించవచ్చు.

**ఈ క్రింది కథను చదవండి**

అనగనగా ఒక వ్యక్తి ఉన్నాడు, అతను ఒక ఇల్లు కట్టాడు. అతను సరిపడినంత ధనం సంపాదించినప్పుడు అతడు ఆ ధనాన్ని ఇల్లు కొంచెం కొంచెంగా కట్టడానికి ఉపయోగించెవాడు. ఆ ఇల్లు కట్టడం పూర్తయినప్పుడు అతను, తన కుటుంబంతో ఆ ఇంటిలో నివసించడానికి వెళ్ళాడు. ఆ రోజు కొరకు అతను ఎంతగా

ఎదురుచూసాడో! అక్కడ ఒక చిన్న సమస్య ఉంది: అతను ఈ క్రొత్త ఇంటికి దూరంగా ఉండటం వల్ల, ఇల్లు కట్టినప్పుడు ప్రతి రోజూ ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షించలేకపోయేవాడు. ఇది ఆ వ్యక్తికి ఎంతో ఇబ్బందిని కలిగించింది.

మొదటగా, గోడలు ఇంకా పూర్తిగా కట్టబడకముందు, ఇంటి యజమాని పక్కింటి వారి మేకలు కోళ్ళు ఇంటి లోపల బయట తినడానికి వచ్చాయేమో అని చూడడానికి వచ్చేవాడు. ఇది పెద్ద సమస్య కాదు గాని, అవి ఇంటిని చెత్తచెత్తగా చేసేవి. ఈ వ్యక్తి గోడలు కట్టడం పూర్తిచేసి, జంతువులు ఇంకా లోపలికి రాకుండా ద్వారాన్ని మూసివేసాడు.

కొన్ని వారాల తరువాత, ఇంటి పనిచేయడానికి వచ్చి చూస్తే ఎలుకలు గుంపు ఒకటి, ఇంటికి ఒక మూలన నివాసం ఏర్పాటు చేసుకున్నాయి. అతను వాటి నివాసాన్ని తొలగించి ఇంటిపైకప్పు వేయించాడు. ఈసారి అవి ఇక రావు అనే ఆలోచనతో తిరిగి వెళ్లాడు.

తరువాతిసారి అతను ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు, ఆ ఊరిలో ఉన్న గబ్బిలాలన్నీ తన ఇంటిలో క్రొత్తగా వేసిన పైకప్పుని నివాసంగా చేసుకున్నాయి. అతను ఈ గబ్బిలాలను తరిమివేసి ఇంటి చూరులకు తెరలు ఏర్పాటుచేశాడు.

మరలా అతను ఇంటికి వచ్చినప్పుడు ఇంటి పక్కన ఉండే మహిళ, ఆ ఊరిలో ఉన్న మగవాళ్ళకు సారా అమ్మే దుకాణం ఒకటి ప్రారంభించింది. అతని అనుమతి లేకుండా అతని ఇల్లువాడుకోవడాన్ని బట్టి అతను ఎంతో ఆగ్రహంతో, ఆమెను తన వ్యాపారాన్ని అక్కడి నుండి తీసివేయవలసిందిగా డిమాండ్ చేసాడు. అతని తలుపుకి తాళంవేసి బద్రపరచి తిరిగి వెళ్ళిపోయాడు.

కొన్ని నెలలు గడిచిపోయాయి, మరొకసారి ఆ వ్యక్తి ఇంటికి వచ్చి చూసినప్పుడు, ఇంటికి వేసిన తాళం పగిలిపోయి ఉంది. మరియు తలుపులు వాటి మడతబొందులకు వ్రేలాడుతూ ఉన్నాయి. అనారోగ్యంతో ఉన్న ఒక వ్యక్తి తన ఇంటిని విశ్రాంతి భవనంగా మార్చుకున్నాడు. త్రాగుబోతు మరియు క్రూరమైన ఒక వ్యక్తి ఇంటి లోపలి భాగమంతా ద్వంసం చేసాడు. మరియు ఇంటి యజమానికి తన చెడ్డమాటలతోనూ, కిరాతకమైన ప్రవర్తనతోనూ బెదిరించాడు. ఆ అనామకుడైన వ్యక్తిని ఖాళి చేయించడానికి ఇంటి యజమాని, స్థానిక అధికారులను సహాయం తీసుకొనవలసి వచ్చింది.

చివరకు ఇంటి యజమాని తన ఇల్లు ఖాళీగా ఉంచినంతవరకూ ఏదో ఒకటి దానిని నింపుతుంది అని అర్థం చేసుకున్నాడు. అతని ఇల్లు దేనితో నింపబడాలో తాను నిర్ణయించుకుఓకపోతే, అది ఆహ్వానించని క్రిమి కీటకాలతోను, భయంకరమైన అతితులతోను నిండిపోవడంలో ఎలాంటి అనుమానం లేదు.

అతను తన సొంత అద్దెవాళ్ళైన, ఎంతో మృదు స్వభావులైన భార్యభర్తలను ఆ చిన్న ఇంటిని వారు వచ్చే వరకూ సంరక్షించుటకు గానూ వారిని పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

కొన్ని నెలలు గడిచిన తరువాత, ఇంటిని గృహప్రవేశం కొరకు సిద్ధపరచుటకు మిగిలిఉన్న పనులు పూర్తి చేయుటకు వచ్చాడు. ఆ భార్యభర్తలు, ఇంటిని ఎంతో మంచి స్థితిలో ఉంచుటను చూసి ఎంతో సంతోషించాడు. తలుపు మడత బొందులు ఎంతో భద్రంగా ఉన్నాయి, కిటకాలు చక్కగా ఉండి, దుమ్ము లోనికి రాకుండా

తెరలు కట్టబడివున్నాయి. లోపల కూడా, కిటకీలు ఏం రాకుండా ఉంచారు, బయట ఆవరణ అంతా శుభ్రంగా ఊడ్చారు. ఇంటి యజమాని ఎంతో విలువైన కఠినమైన పాఠం నేర్చుకున్నాడు.

ఖాళీ ఇల్లు ఎంతో మందిని ఆకర్షిస్తుంది. దాని ఎంతో జ్ఞానయుక్తంగా నింపాలి. మన హృదయాలు మరియు మనస్సులు ఈ యజమాని ఇంటి వలె ఉంటాయి. ఈ కథలో ఇంటి యజమాని, కీటకాలను, పురుగులను తీసివేసి, అవి మరలా రాకుండా ఇంటిని శుభ్రం చేసి నూతనపరిచేవాడు, కానీ ఆయన తిరిగి వచ్చిన ప్రతిసారి, అతని ఇంటిలో వేరొక కీటకాలు ఉండడం చూసేవాడు. కీటకాలు మరలా రాకుండా, తన ఇంటిని ఎంతో జ్ఞానంతో మంచి వ్యక్తులను ఆ ఇంటిలో ఉంచాడు. అదేవిధంగా మనం కూడా మన జీవితంలో పాపాన్ని జయించుటకు మంచి అలవాట్లతో చెడు అలవాట్లను భర్తీచేయవలసిన అవసరం ఉంది. మన హృదయాలను మరియు మనస్సులను దేవుని సత్యంతోనూ మరియు ప్రేమతోను నింపడమే, పాపం మన హృదయంలోనికి రాకుండా ఎదుర్కొనడానికి ఉత్తమమైన పద్ధతి.

**చెడు స్థానంలో మంచిని స్థాపించుట (replacing Bad with Good):**

7. శోధన నుండి పారిపోండి (బొమ్మ : నల్లటి చుక్క నుండి దూరంగా పారిపోతున్న వ్యక్తి)

శోధనను జయించుట ఒక పోరాటం లాంటిది. యుద్ధంలో మీ శత్రువుని గూర్చి తెలుసుకొనవలసిన అవసరం ఉంది. పాపమును జయించుట దీనికి భిన్నమైనదేమి కాదు. మనం మన గురించి మన బలహీనతల గురించి తెలుసుకొనవలసిన అవసరం ఉంది. యాకోబు 4:7 “కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని (సాతాను) ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును” అని చెబుతుంది.

శోధనకు కారణమయ్యే వ్యక్తులకు, స్థలాలకు దూరంగా ఉండాలి. మీకు త్రాగుడుతో సమస్య ఉన్నట్లయితే, బార్ కి వెళ్ళి, మీ స్నేహితులతో కలవకండి, ఒకవేళ మీకు అసూయతో సమస్య ఉన్నట్లయితే, దేవుడిచ్చిన దానితో తృప్తి పొందేవరకూ, మీకు అసూయను కలిగించే వాటికి దూరంగా ఉండాలి. 1 కొరింథి. 10:13లో వ్రాయబడిన మాటలను బట్టి ప్రోత్సహించబడండి ***“సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు: అంతేకాదు సహింపగలుగుటకు ఆయన శోధనలో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును.***

8. క్రొత్త అలవాట్లను అభివృద్ధి చేసుకొనండి: (బొమ్మ: ఛాతిపైన నల్లచుక్క ఉన్న వ్యక్తి నుండి ఛాతిపై ఖాళీ చుక్క ఉన్న వ్యక్తిని బాణం గుర్తు చూపించాలి)

మన పాపపు అలవాట్లకు బదులు మనం నూతన అలవాట్లను అభివృద్ధి చేసుకోవాలి. ఉదాహరణకు ఇంటికి వచ్చిన భార్య భోజనం సిద్ధపరచలేదని కోపపడడానికి బదులు, భోజనం త్వరగా సిద్ధపరచుటకు ఆమెకు సహాయం చేయగల మార్గాలు చూడండి. సాయంత్ర సమయంలో బార్‌కి / క్లబ్‌కి వెళ్ళడానికి బదులు మన స్నేహితులను దర్శించడం లేదా మన పిల్లలతో సమయాన్ని గడపాలి. సణుగుచు, చిరచిరలాడుతూ ఉండడానికి బదులు, ప్రతిదినం సాయంత్రం ఆ దినంలో మూడు విషయాలను బట్టి దేవునికి వందనాలు చెప్పె అలవాటు చేసుకోవడం.

క్రొత్త అలవాట్లను గూర్చి బైబిల్ ఎన్నో విషయాలు చెబుతుంది. పౌలు కొలస్సీయులకు రాసిన పత్రికలో, యేసుని వెంబడించేవారు విడిచిపెట్టవలసిన కొన్ని అలవాట్ల జాబితాను, మరియు పాత అలవాట్ల స్థానంలో

స్థాపించవలసిన నూతన అలవాట్ల పట్టికను రాసాడు. కొలొస్స 3:1-16 చదవండి. 10వ వచనాన్ని మీరు విన్నారా. "మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును దరించుకొనండి. మన సృష్టికర్త లోకానికి వెలుగైవున్నాడని జ్ఞాపకం చేసుకొనండి. మరియు ఆయన వెలుగును ప్రచురం చేసే నూతన అలవాట్లను మనం అభివృద్ధి చేసుకొన్నప్పుడు, మనం కూడా లోకానికి వెలుగై ఉండగలము.

9. **జవాబుదారీతనం** (Accountability) (బొమ్మ: ఛాతిపైన స్పష్టమైన చుక్కగల వ్యక్తి పక్కన ఇద్దరు లేదా ముగ్గురు నిల్చున్న బొమ్మ)

పాపమును జయించుటతో విజయం సాధించుటకు ఇది చాలా ప్రాముఖ్యం.

పాపాన్ని దూరం పెట్టడానికి, మనం మంచి అలవాట్లను అభివృద్ధి చేసుకున్నప్పుడు, మంచి నిర్ణయాలు తీసుకున్నప్పుడు మరో సమయంలో పాపాన్ని జయించుట కొంత సులభం అవుతుంది. ప్రతిసారి మీరు మంచి నిర్ణయాలు తీసుకున్నప్పుడు, పాపాన్ని జయించుట కొంత సులభం అవుతుంది. మంచి నిర్ణయాలు తీసుకోవడమనే అలవాటు మిమ్మల్ని ప్రోత్సహిస్తూ, మీకు సహాయం చేయగల వ్యక్తితో కలిసి చేసినట్లయితే అది మరింత సులభమవుతుంది. మీరు కోరుకున్న మంచి అలవాట్ల విషయంలో మిమ్మల్ని లెక్క అడిగే వ్యక్తిని మరియు విషయంలో మంచి నిర్ణయాలు ఎప్పుడ తీసుకోవాలో తెలిపే వ్యక్తిని మీరు కనుగొనండి.

పాపాన్ని జయించుట కష్టం కనుక, కష్టసమయంలో మీకు సహాయం చేయగలగే ఒక్కరు లేదు ఇద్దరు స్నేహితులు మీకు అవసరం. ఈ స్నేహితులు పరిశుద్ధతలో శిక్షణ కొరకు మన సమర్పణను పంచుకోగలిగే విశ్వాసులై ఉండాలి. వారు మీకు పాపాన్ని జయించుటకు ప్రయత్నించే వారిగానూ, వారి వ్యక్తిగత శ్రమలను ఇబ్బందులను మనతో పంచుకొనే వ్యక్తులై ఉండాలి. ప్రసంగి 4:9-10ని చదవండి.

"కష్టము చేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగాడై యుండుటకంటె ఇద్దరు కూడి యుండుట మేలు; వారు పడిపోయినను ఒకడు తన తోడివానిని లెవనెత్తును, అయితే ఒంటిగాడు పడిపోయిన యెడల వానికి శ్రమయే కలుగును, వాని లేవనెత్తువాడు లేకపోవును"

మీరు ప్రతిరోజు కలిసే వారు ఎవరైనా ఉన్నారా? శోధనను జయించుటకు మీతో కలిసి ప్రార్థిస్తూ, ప్రోత్సహించే వ్యక్తి ఎవరైనా ఉన్నారా?

అవసరమైతే చేయదగిన కార్యచరణ: మీ బృందంలో చదువుకున్నవారు గాని మరియు లేఖనాలను చూడడం తెలిసినవారు ఉంటే మీరు వారిని చిన్న బృందాలుగా విభజించి ఈ క్రింది వచనాలను చూచి, పాపానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటంలో ఒకరినొకరం సహాయం చేసుకోగలిగే కొన్ని మార్గాలను చెప్పమనండి.

- కొలొస్స 3:16 — బోధించడం మరియు హెచ్చరించడం
- హెబ్రీ. 3:13 — ప్రోత్సహించడం
- యాకోబు 5:16 — ఒప్పుకోవడం మరియు ప్రార్థించడం
- గలతీ 6:2 — ఒకరి భారాలు మరొకరు మోయడం
- ఎఫెసీ 4:29 — వారి అవసరాలను బట్టి ఒకరినొకరిని కట్టుకోవడం

## పాపాన్ని జయించుటకు సాధన చేయడం:

---

### పెద్ద బృంద కార్యచరణ:

5వ పాఠ్యాంశంలో పాపాన్ని జయించుటకు పేర్కొనబడిన 9 సోపానాలను (steps) పునరాలోచన చేయుటకు ఒక సామాన్యమైన పద్ధతిని ఎన్నుకొనండి (ఇక్కడ ఈ స్టెప్స్‌ని పునరాలోచన చేయడానికి కార్యచరణ / ఆటల కొరకు 5 విషయాల జాబితా ఉంది).

### చిన్న బృంద కార్యచరణ:

ఒక పాపాన్ని జయించుటకు ఈ 9 సోపానాలను / మెట్లు ఎలా అన్వయించుకోవాలో బృందానికి వివరించండి (ఈ పాఠ్యాంశం చివర ఉన్న నమూనా పట్టికను చూడండి)

2 లేదా 3 చిన్న బృందాలను విభజించండి. ప్రతి బృందము, వారి దగ్గర ఉన్న బొమ్మలు అన్ని క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసెలా లేదా వారి దగ్గరున్న చార్టు నింపబడి ఉండేలా (వారు చదువుకున్న స్థాయినిబట్టి ఏర్పాటు చేయాలి) చూసుకోవాలి. సర్వసాదారణంగా ఉండే పాపాన్ని ప్రతి బృందానికి ఇవ్వండి (ప్రతి బృందం వేరేవేరే పాపాన్ని కలిగివుండాలి) ప్రతి బృందం, ఆ పాపాన్ని జయించుటకు 9 మెట్లు అన్నింటి ద్వారా వెళ్ళాలి, మరియు ఒకరినొకరు కలిసి మాట్లాడుకోవాలి.

ఒక బృందాన్ని, వారికివ్వబడిన పాపం కొరకు ప్రతి మెట్టు ద్వారా ఎలా వెళ్ళారో తెలుపమని అడగండి.

### వ్యక్తిగత కార్యచరణ:

ఈ నెల మీరు జయించాలి అనుకుంటున్న ఒక పాపాన్ని ఎన్నుకోనండి, కొన్ని క్షణాలు సమయాన్ని తీసుకొని, మౌనంగా ప్రతి స్టెప్‌ని మీ మనస్సులో ఆలోచించండి.

### ముగింపు:-

---

మనమందరం పాపంతో నిండినవారమని మనకి తెలుసు. దేవుని హృదయానుసారుడైన దావీదు రాజు కూడా పాపం కలిగిన వ్యక్తి. అతను వివాహమైన స్త్రీతో వ్యభిచారం చేసాడు తరువాత, ఆమెను వివాహం చేసుకోవడానికి గానూ ఆమె భర్తను చంపాడు!!

దేవుడు, నాతాను ప్రవక్త ద్వారా దావీదు యొక్క పాపపు స్థితిని బయలుపరచాడు. రాజైన దావీదు దీనికి ఎలా స్పందించాడో కీర్తన 51 మనకు వెల్లడిపరుస్తుంది. దేవుడిని, దావీదు ఏమి తీసివేయమని, దేనిని నూతనపరచమని, దేనిని మరలా స్థాపించమని అడుగుతున్నాడో జాగ్రత్తగా వినండి. (మీరు ఈ కీర్తనను రెండు భాగాలుగా చదవవచ్చు. దావీదు ఏమి తీసివేయాలని, వేటిని నూతన పరచాలని కోరుకుంటున్నాడో 1-9 వచనాలలో చదవగలము. దేనిని పున:స్థాపించమని, మరలా పుట్టించమని అడుగుతున్నాడో 10-13 వచనాలలో చదవగలము.

కీర్తన 51

1. దేవా, నీ కృప చొప్పున నన్ను కరుణించుము,
నీ వాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము.

2. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము
నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము.

3. నా అతిక్రములు నాకు తెలిసేయున్నవి.
నా పాపమెల్లప్పుడును నా యెదుటనున్నది

4. నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను
నీ దృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను. కావున ఆజ్ఞ ఇచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా అగపడుదువు తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగపడుదువు.

5. నేను పాపములో పుట్టినవాడను, పాపములోనే నా తల్లి నన్ను గర్భమును ధరించెను

6. నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు.
ఆంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయుదువు

7. నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము
హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము

8. ఉత్సాహ సంతోషములు నాకు వినిపింపుము
అప్పుడు నీవు విరిచిన ఎముకలు హర్షించును.

9. నా పాపములకు విముఖుడవు కమ్ము
నా దోషములన్నిటిని తుడిచివేయుము

10. దేవా, నాయందు శుద్ధ హృదయము కలుగజేయుము
నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము

11. నీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము
నీ పరిశుద్ధాత్మను నా యొద్ద నుండి తీసివేయకుము

12. నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము
సమ్మతిగల మనస్సు కలుగజేసి నన్ను దృఢపరచుము

13. అప్పుడు అతిక్రమము చేయువారికి నీ త్రోవలను బోధించెదను
పాపులును నీ తట్టు తిరుగుదురు

⇨ **తనలో నుండి ఏం తీసివేయాలని దావీదు అడుగుతున్నాడు?** (అతని పాపం, దోషం, అతిక్రమము)

⇨ **తనలో దేనిని నూతనముగా పుట్టించమని దేవుడిని అడుగుతున్నాడు?**
(శుద్ధహృదయం, స్థిరమైన మనస్సు, రక్షణానందం, సమ్మతిగల మనస్సు)

ఈ లేఖన భాగం మనకొక గొప్ప నిరీక్షణను ఇస్తుంది!! దేవుడు, దావీదు చేసిన వ్యభిచారాన్ని, హత్యను క్షమించాడు. ఆయన నిశ్చయంగా మనల్ని కూడా క్షమించి స్థిరపరుస్తాడు. ఇది మనం మన పాపమును జయించుటకు ఒక మాదిరిని కూడా ఇస్తుంది. మన జీవితంలో ఉన్న అపవిత్రమైన వాటిని ఖచ్చితంగా తీసివేసి, నూతనపరచి దైవీకమైన వాటితో స్థిరపరచాలి. పాపాన్ని సత్యంతో పున:స్థాపించనంత వరకూ మనం పాపాన్ని జయించలేము.

చివరి వచనాన్ని మరొకసారి వినండి "**.......అప్పుడు అతిక్రమము చేయువారికి నీ త్రోవలను బోధించెదను. పాపులును నీతట్టు తిరుగుదురు**". దావీదు వలె మన లక్ష్యం పాపాన్ని జయించడం, అప్పుడు మన సారం పునరుద్ధరించబడుతుంది మరియు దేవుని మహిమ కొరకు మన వెలుగు ప్రకాశిస్తుంది; అప్పుడు ప్రజలు దేవునివైపు తిరుగుతారు. దేవునికే మహిమ కలుగును గాక!

ఆప్షన్ : ఈ పాఠం ముగించుటకు పై లేఖన భాగాన్ని ముగింపు ప్రార్థనా ఉపయోగించండి.

**నెం.1: పాపాన్ని జయించుటకు నమూనా పట్టిక**

| సోపానాలు | బొమ్మ / చిత్రం | పాపం |
|---|---|---|
| పాపమును తొలగించుట: | | |
| 1. పాపమును గుర్తించుట | | కోపం |
| 2. ఒప్పుకొని, క్షమాపణ పొందుట | | నేను... అని ఒప్పుకుంటున్నాను దయచేసి... కొరకు నన్ను క్షమించు |
| 3. పశ్చాత్తాపపడి & సమర్పించుకొనుట | | నా చుట్టూ వున్నవారి పట్ల కోపపడను. నా చుట్టు ఉన్నవారి పట్ల దయతోనూ కనికరంతోను వ్యవహరిస్తాను. |
| మన మనస్సులను నూతన పరచుట: | | |
| 4. ప్రతి రోజు ప్రార్థిస్తాను | | ఈ రోజు....తో నాకు సహాయం అవసరం |
| 5. మన ఆలోచనలు నియంత్రించుకొనుట | | నేను కోపపడినప్పుడు, నేను....... గూర్చి ఆలోచిస్తాను. దీనికి బదులు, నేను యేసు కోపపడకుండా.... చేత సహనాన్ని చూపిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి అనుకుంటున్నాను. |
| 6. లేఖనాలను కంఠస్తం చేయడం | | సామెతలు 15:18, కోపోద్రేకియగువాడు కలహము రేపును. దీర్ఘశాతుడు వివాదము నలిచివేయును. |

| | | |
|---|---|---|
| చెడు స్థానంలో మంచిని స్థాపించుట: | | |
| 7. శోదన నుండి పారిపోవడం | | నేను కోపపడుతున్నాను అని అనిపించినప్పుడు నేను చల్లబడే వరకు ఆ సంఘటన నుండి వెళ్లిపోతాను. |
| 8. క్రొత్త అలవాట్లను అభివృద్ధి చేసుకోవడం | | నేను కోపపడుతున్నాను అనిపించినప్పుడు ఒక 5 నిమిషాలు వాకింగ్‌కి వెళతాను మరియు దేవుడు కోరుకొనె విధంగా నేనుండుటకు సహాయం చేయమని దేవుడిని అడుగుతాను. |
| 9. జవాబుదారీ తనం | | నేను ఎలా చేస్తున్నానో మరియు నేను నా సహనాన్ని కోల్పోయిన సమయంలో ఎలా వ్యవహరిస్తున్నానో చర్చించడానికి ప్రతివారం ...............ని కలుస్తాను. |

**నెం.2: పాపమును జయించుటకు నమూనా పట్టిక**

| మెట్లు/ సోపానాలు | బొమ్మ/చిత్రం | పాపము |
|---|---|---|
| పాపమును తొలగించుట: | | |
| 1. పాపమును గుర్తించుట | | ఫిర్యాదు చేయడం |
| 2. ఒప్పుకొనుట & క్షమాపణ పొందుట | | నేను.... అని ఒప్పుకుంటున్నాను ........... కొరకు నన్ను క్షమించు |
| 3. పశ్చాత్తాపడి & సమర్పించుకొనుట | | పిర్యాదులు చేసే హృదయం నేను కోరుకోవడం లేదు. ఫిర్యాదులు చేయడానికి బదులు, నేను సానుకూలంగా మాట్లాడాలి అనుకుంటున్నాను మరియు నేను కలిగి ఉన్నదానిని బట్టి కృతజ్ఞతలు చెబుతాను. |
| మన హృదయాలను నూతన పరచుకొనుట: | | |
| 4. ప్రతిరోజు ప్రార్థన చేయుట | | ఈ రోజు నాకు సహాయం కావాలి |
| 5. మన ఆలోచనలను నియంత్రించుకొనుట | | నేను ఫిర్యాదు చేసినప్పుడు, నేను కేవలం నా కొసమే ఆలోచిస్తాను. దానికి బదులు, నాముందు ఉన్న పనిని దేవుని మహిమ కొరకు |

| | | |
|---|---|---|
| | | ఎలా వాడగలనో ఆలోచించాలి అనుకుంటున్నాను. నా గురించి బదులు దేవుని గురించి ఆలోచించాలి అనుకుంటున్నాను. |
| 6. వాక్యాన్ని కంఠస్తం చేయుట | | ఎఫెసి 4:29, వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి. |
| **చెడు స్థానంలో మంచిని స్థాపించుట:** | | |
| 7. శోధననుండి పారిపోవుట | | నేను...తో ఉన్నప్పుడల్లా ఫిర్యాదు చేస్తాను. నేను అతను/ ఆమెతో సమయం గడపకపోవడం లేదా నేనింక ఫిర్యాదు చేయనని వారితో చెప్పవలసిన అవసరం ఉంది. |
| 8. క్రొత్త అలవాట్లను అభివృద్ధి | | నేను ఫిర్యాదు చేయాలని శోధించబడినప్పుడు, నేను కృజ్ఞతలు చెప్పదగిన మూడు విషయాలు జ్ఞాపకం చేసుకుంటాను. నేను దేవునికి కృతజ్ఞతలు చెప్పి ఆ సమయాన్ని ఆయన మహిమ కొరకు వాడుకుంటాడు. |
| 9. జవాబుదారీతనం | | ఈ వారంలో నేను ఫిర్యాదు చేసిన సమయాలను రాసిపెట్టుకొని .................తో పంచుకుంటాను. ఈ సంఖ్య సున్నాకి వచ్చేవరకు సంఖ్యను తగ్గించుటకు ప్రయత్నం చేస్తాను. |

------ // ------

## పాఠము 7 - ప్రేమను ఆచరించుట

**ముఖ్య ఆలోచనలు:**

1. ఒకరినొకరం ప్రేమించుకొనవలెనని యేసు మనకు చెప్పాడు.
2. ప్రేమించడాన్ని ఆచరణలో పెట్టుట ద్వారా మన చుట్టూ ఉన్నవారికి ఉప్పుగాను, వెలుగుగాను ఉండగలం.

**అవసరమైన పరికరాలు / మెటీరియల్స్:**

- మాడ్యూల్ 1 నుండి వ్యక్తిగత అభివృద్ధి చార్ట్ యొక్క ఉదాహరణలు / సేవ మాత్రికలు
- ఈ పాఠ్యాంశానికి అవసరమైన సేవ మాత్రికల కాపీలు (సాధన కొరకు బృందానికి ఒకటి + ఒక్కొక్కరికి ఒకటి)
- అవసరమైతే, మ్యాట్రిక్స్ నుండి బొమ్మల కార్డులు (వ్యక్తిగత పనికొరకు క్రింద ఇవ్వబడిన సలహాలు చూడండి)

**పరిచయం:**

---

ముందటి పాఠంలో, పాపాన్ని తీసివేసుకోవడాన్ని గూర్చి మరియు సత్యంతో పున:స్థాపించుటపై ఎక్కువ సమయాన్ని గడిపాము 1 పేతురు 1:22

> "మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి" అని చెబుతున్నది.

ఈ పాఠ్యాంశంలో ఒకరినొకరం ఎలా ప్రేమించుకోవాలో కలిసి ఆలోచించబోతున్నాం. ఇప్పటివరకు ప్రేమకు ఆధారమైన దేవుని విషయాలతో మన హృదయాన్ని నింపుకోవడంపై దృష్టిని కేంద్రీకరించడంలో ఎక్కువ సమయం గడిపాము కనుక ఇప్పుడు మనం ఒకరినొకరం ప్రేమించుట కొరకు సిద్ధపడదాం.

**ప్రేమను ఆచరించుట / అభ్యాసం చేయుట అంటే ఏమిటి?**

---

**పెద్ద బృంద ఆట:**

మూడు సార్లు!

| |
|---|
| ఆటలో నాయకులుగా ఉండడానికి ముగ్గురిని ముందుకు రమ్మని అడగండి. వారు తరగతిలో ఉన్న మిగిలిన వారికి సూచనలు ఇవ్వాలని నెమ్మదిగా చెప్పండి (నిలబడండి, కూర్చొండి, గెంతండి, చెప్పట్లు కొట్టండి, పాడండి లాంటివి). కాని వారు అదే సూచనను మూడుసార్లు చెప్పాలి, చెప్పె ప్రతీసారి ఎంతో గట్టిగా నొక్కిచెప్పాలి. మీరు చెప్పేది వారు ఖచ్చితంగా చేయాలని వారికి వివరించండి: నిలబడండి, నిలబడండి! నిలబడండి! ఈ విధంగా సులభమైన సూచనలు ప్రతి నాయకుడు ఇవ్వాలి. ఇది వినోదాన్ని పంచేది కనుక చేయగలిగినంత వరకూ కొనసాగించండి. |

⇨ ప్రతి సూచనను గూర్చి మీరు ఏం గమనించారు? అది మూడుసార్లు చెప్పబడింది.

యోహాను 13:34-35లో యేసు చేసిన సూచనను ఒక్కసారి వినండి. "ఆయన మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరూ తెలిసికొందురు" అని చెప్తున్నాడు (ఆటలో నొక్కిచెప్పిన విధంగానే ఈ క్రింది వాక్యాలను నొక్కిచెప్పండి).

⇨ యేసుయొక్క సూచన ఏంటి?

⇨ ఒకే విషయాన్ని యేసు మూడుసార్లు ఎందుకు చెప్పారని మీరు అనుకుంటున్నారు?

ఒక సూచనను మరలా మరలా చెప్పడం, ఆ సూచన ఎంత ప్రాముఖ్యమైనదో తెలియజేస్తుంది. యేసు తన సూచనను మనకు ఎంతో స్పష్టంగా చెబుతూ ఉన్నాడు! మనమందరం ఒకరినొకరం ప్రేమింపబద్దులమై ఉన్నాము!

మన జీవితంలోని అన్ని విషయాలలో ఇతరులను ప్రేమించడం, ఈ ఆజ్ఞను నెరవేర్చడం మాత్రమే కాదు, కానీ మనం మన సారాన్ని మంచిగా ఉపయోగిస్తున్నామని, మరియు మనం క్రీస్తు శిష్యులమని అందరూ చూడగలుగునట్లు మన వెలుగును ప్రకాశింపజేస్తున్నామని ఇది నిర్ధారిస్తుంది!

జ్ఞాపకం చేసుకొండి: ప్రేమతో నిండిన హృదయాలతో మనం చేసే ప్రేమకార్యాలు దేవునిని మహిమ పరుస్తాయి.

## ప్రేమ అమలుపరచవలసిన / చూపవలసిన ప్రాంతాలు:

---

మాడ్యూల్-1లో వ్యక్తిగత అభివృద్ధి చార్ట్‌ని జ్ఞాపకం చేసుకోగలరా? (వారు చూడగలుగునట్లు ఒక కాపిని చేతితో పట్టుకొనండి). మీరు ఆ కాపీని కలిగివున్నట్లయితే బయటకు తీయండి. ఒకవేళ ఇప్పుడు మీ దగ్గర లేకపోయినట్లయితే, దానిలో మీరేమి నింపారో జ్ఞాపకం చేసుకొనండి. మన ప్రేమను క్రియలలో పెట్టడానికి ఇదొక మంచి సాధనం.

ఒకసారి పునరాలోచన చెద్దాం: లూకా 2:52, "యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను" అని చెప్తుంది.

⇨ యేసు అభివృద్ధి చెందుతున్న నాలుగు విధాలు / మార్గాలు ఏమిటి?
(మానసికమైన, శారీరకమైన వాటి అనుసందానించడంలో సహాయం చేయండి)

- జ్ఞానంలో (మానసికమైన) వయస్సునందు (శారీరకం), దేవుని దయయందు (ఆత్మీయం) మనుష్యుల దయయందును (సాంఘికం)

యేసు ప్రభువు మనకు మాదిరి కనుక, ఈ నాలుగు ప్రాంతాలలో మనం అభివృద్ధి చెందుటలో ఆయనను అనుసరించాలి... ఈ నాలుగు ప్రాంతాలో / విషయంలో మనం ఎలా అభివృద్ధి చెందాలో నేర్చుకొనుటలో చాలా సమయం వెచ్చించాము. ఇప్పుడు మిమ్మల్ని మించి ఆలోచించండి. ఉప్పు వ్యాపించుటకు ఉద్దేశించబడినదని, వెలుగు ప్రజలందరితో పంచుకొనుటకు ఉద్దేశించబడినదని జ్ఞాపకం చేసుకొనండి.

⇨ మన కుటుంబం కూడా ఆత్మీయంగా, శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేది దీని అర్ధమా?

⇨ మరి మన సంఘం (చర్చ్) సంగతేంటి?

⇨ మరి మన చుట్టూ ఉన్న సమాజం పరిస్థితి ఏంటి?

అవును! మనం మాడ్యూల్ 1లో మన పరిచర్య మ్యాట్రిక్స్‌ని చూస్తే ఎవరు అభివృద్దిని అనుభవిస్తారో మనం చూడగలం (వ్యక్తిగతం, కుటుంబం, సంఘం, సమాజం) ఒకరినొకరు, ప్రేమించాలి అన్న యేసు ఆజ్ఞను నెరవేర్చుటకు, ఉప్పుని, వెలుగుని వ్యాపింపజేయడానికి కొన్ని ఆచరణీయ మార్గాలను గూర్చి ఆలోచన చెద్దాం.

**పెద్ద బృంద కార్యచరణ:**

సూచనలు : బృందంగా, అభివృద్ధి చార్టుని మరియు దాని ఉదాహరణలను పునరాలోచన చేయండి,చ సాధ్యమయ్యే ఇతర కార్యచరణలను గూర్చి ఆలోచించండి.

| సేవచేయుట కొరకు సందర్భం | యేసు అభివృద్ధి చెందిన ప్రాంతాలు | | | |
|---|---|---|---|---|
| | జ్ఞానం | శారీరకం | ఆత్మీయం | సామాజికం |
| కుటుంబం | నేను నేర్చుకున్న కొన్ని ఆరోగ్య సూత్రాలు నా కుటుంబంతో పంచుకుంటాను | మంచి పోషకాహారాన్ని సిద్ధపరచుటలో నా భార్యకు సహాయం చేస్తాను | నేను దేవుని గురించి ఏం నేర్చుకున్నానో నా పిల్లలలో ఒకరితో పంచుకొనుటకు సమయాన్ని గడుపుతాను | దగ్గరలో ఉన్న గ్రౌండ్‌లో నా పిల్లలతో ఆటలు ఆడతాడు |
| సంఘం (చర్చి) | ఆరోగ్యాన్ని గూర్చి సంఘంలో ఒక చిన్న బృందానికి నేర్పించుటలో సహాయపడాలి | సంఘం యొక్క ఆవరణాన్ని శుభ్రం చేయాలి | ప్రతిరోజూ సంఘ సంఘ కాపరి మరియు సంఘ పెద్దల కొరకు ప్రార్థించాలి | సంఘం కొరకు ఫుట్ బాల్ ఆటను నిర్వహించాలి |
| సమాజం | వివాహ శిక్షణ గూర్చి ఇరుగు పొరుగు వారితో మాట్లాడాలి | ఇరుగు పొరుగున ఉన్న రోడ్లన్ని చెత్త లేకుండా శుభ్రంగా ఉండెలా చూడాలి | నా పక్కింటి వ్యక్తితో దేవుని గూర్చి మాట్లాడాలి | త్వరగా కోపపడే స్వభావం ఉన్న వ్యక్తి తో కలిసి కాఫీ త్రాగడం |

**వ్యక్తిగత పని:**

మ్యాడ్యూల్ 1లో, ఈ బాక్సులలో మీరు రాసిన విషయాలను గూర్చి ఆలోచించుటలో కొంత సమయం గడపండి. మీరు ఎలా చేసారు? మీరు కొనసాగించవలసిన విషయాలు ఏమైనా ఉన్నాయా? లేదా మీరు మరింత ఎక్కువగా చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

సూచనలు:

ప్రతి ఒక్కరూ, వారి వ్యక్తిగత సేవా మ్యాట్రిక్స్‌ని నింపి, రాబోయే మూడు నెలల కాలంలో వారేమి చేయాలనుకుంటున్నారో నిర్ణయం తీసుకొనమని చెప్పండి. మనం ఖచ్చితమైన తీర్మానం తీసుకొని, తరువాత దానిని కొనసాగించాల్సినవసరం ఉందని వారికి గుర్తు చేయండి. మిగతావాటిలాగానే ఇది చాలా కష్టమైన పని, కాని మనం ఉప్పువలె, వెలుగువలె ఉండే వ్యక్తులుగా మారాలి అని నిజంగా కోరుకున్నట్లయితే, మన తీర్మానాలను మనం ఖచ్చితంగా అనుసరించాలి.

తరువాతి 15-20 నిమిషాల సమయం మీ వ్యక్తిగత సేవా మ్యాట్రిక్స్ (పట్టికను) నింపుటలో గడపండి.

పాల్గొన్నవారిలో, వారు నింపిన వాటిలో ఒకటి లేదా రెండు ప్రేమ కార్యాలను లేదా వారి కుటుంబం, సంఘం సమాజం కొరకు వారు కలిగివున్న ఆలోచనలను పంచుకోగలరేమో అడగండి, పంచుకొన్న విషయాలను దృవపరచండి!

**సహాయకునికి సూచనలు:**

ఒకవేళ మీ తరగతిలో ఉన్నవారు రాయలేనివారైతే బొమ్మలున్న కార్డులను ఉపయోగించి, వివిధ రకాల కాంబినేషన్స్ చేసి ప్రేమించుటను సాధన చేయుటలో అభివృద్ధి చెందుటకు, ప్రతివారం వారు చేయగలిగిన పనిని / క్రియలను గూర్చి చెప్పమని / పంచుకొనమని ఆహ్వానించండి. వారికి, ఎడమ నిలువు వరుసకు అవసరమైన (కుటుంబం, సంఘం, సమాజం) కొన్ని బొమ్మలున్న కార్డులు, మరియు పైన ఉన్న అడ్డవరుసకు అవసరమైన (జ్ఞానం, శారీరక, ఆత్మీయ మరియు సామాజిక) బొమ్మలున్న కొన్ని కార్డులు అవసరం. ఒక కలయికను సృష్టించడం కొరకు ప్రతి బొమ్మల కార్డులున్న పోగునుండి ఒక కార్డుని ఎన్నుకొని (అంటే సంఘం మరియు శారీరకం), ఆకలయికతో ఒక నూతన ఆలోచనతో రావాలి. 10-15 నిమిషాల తరువాత, వారు జతపర్చిన బొమ్మలను తరగతిలో ఉన్నవారు చూపాలి. (అంటే సంఘం మరియు శారీరకం) మరియు వారి ఆలోచనను బృందముతో పంచుకోవాలి. ఇతరులు కూడా ప్రోత్సహించబడి, చెప్పిన ఆలోచనలను దృవీకరించునట్లు, ప్రతి ఒక్కరూ వారి ఆలోచనలను పంచుకొనే అవకాశం ఇవ్వండి.

ప్రశ్నలు:

1) మీ స్వంత సమయంలో సేవా పట్టికను నింపడం పూర్తిచేయండి (లేదా క్రొత్త ఆలోచనలతో వచ్చుటకు గ్రాఫిక్స్ వాడటం కొనసాగించండి)

2) మీ ప్రతిరోజు చూడగలిగే స్థలంలో దానిని పెట్టండి (మీ బైబిల్‌లో, అద్దం ప్రక్కన, మీరు తరచుగా పనిచేసే టేబుల్ దగ్గర అతికించండి, మొ॥ విధంగా)

3) ఆ పట్టికను చూసినప్పుడల్లా ఆ క్రియల / పనుల కొరకు ప్రార్థించునట్లు తీర్మానించుకొనండి.

4) మీరు ఎలా చేస్తున్నారో తెలుసుకోవడానికి మరియు మీరు తీసుకున్న తీర్మానాలలో ఏమైనా మార్పులు చేయాలేమో పరీక్షించుకోవడానికి గానూ ప్రతి 1-3 నెలలకు పునఃసమీక్షించుకొనండి.

**ముగింపు:**

---

మన ప్రేమను క్రియలలో పెట్టడం అంటే మన సారం (ఉప్పు స్వభావం) మన చుట్టూ ఉన్న స్థితిని మెరుగుపరుస్తుందని మరియు మనలో ఉన్న క్రీస్తు వెలుగు ఆయన శక్తి అవసరమున్న ప్రాంతాల్లో ప్రకాశించి, ఆయనకు మహిమను తెస్తుందని అర్ధం !

సేవా పట్టికలు / జతపర్చిన బొమ్మలు ఉపయోగించడం:

- మనం ఇంకా ఎక్కడ మన దృష్టిని కేంద్రీకరించాలో గుర్తు చేస్తుంది.
- వాస్తవానికి మనం ఏం చేస్తున్నామో స్పష్టతనిస్తుంది.
- మనం ఏం చేస్తామని చెప్పామో దానిని మరచిపోయినప్పుడు, మనకు మరలా గుర్తు చేస్తుంది.
- మనం నమ్మకంగా ఉన్న విషయాలలో వస్తున్న మార్పుని చూడగలుగుటలో సహాయం చేస్తుంది.

సమయాన్ని తీసుకొని, మన పట్ల దేవుని ప్రేమను బట్టి, మనం ఇతరులను ప్రేమించగలుగునట్లు బలపరచమని దేవునిని అడుగుతూ ప్రార్ధించండి.

------ // ------

## పాఠము 8 - ఆజ్ఞలు, పర్యవసానాలు మరియు తీర్మానాలు

**ముఖ్య ఆలోచనలు:**

1. మన సంఘం, సమాజంలో ఉప్పువలె, మరియు వెలుగు వలె ఉండాలని ఆజ్ఞాపించడింది.
2. దీనులైన వారిని ప్రేమించి, సంరక్షించమనే ఆజ్ఞకు మనం విధేయత చూపకపోతే దానికి కొన్ని పర్యవసానాలు ఉంటాయి.
3. ఉప్పువలె మరియు వెలుగువలె ఉండుటకు, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుటకు తీర్మానించుకున్న రీతిగానే, మన సంఘాలు ఆత్మీయంగా ఎదుగుటకు కూడా తీర్మానించుకోవాలి.

**అవసరమైన మెటీరియల్స్:**

- పున:సమీక్ష కొరకు మాడ్యూల్-1 (అవసరమైతే)
- చార్టు పేపర్ లేదా వైట్ బోర్డు
- మార్కర్లు
- 5వ పాఠం నుండి బొమ్మలున్న కార్డులు

**పరిచయం:**

---

మనం ఉప్పువలె, వెలుగువలె ఉండే ప్రజలుగా ఎలా ఉండాలో నేర్చుకున్నాం. ఇప్పుడు ఉప్పువలె వెలుగువలె ఉండే సంఘాలుగా ఎలా అవ్వాలో నేర్చుకోబోతున్నాం. ఈ క్రింది ప్రశ్నతో మన పాఠ్యాంశాన్ని ప్రారంభిద్దాం: సంఘంగా, పేదవాళ్ళను సంరక్షించడం మరియు పొరుగువారిని ప్రేమించాలి అనే ఆజ్ఞకు మనం లోబడుతున్నామా?

**పెద్ద బృంద కార్యచరణ:**

సమయానికి సూచనలు: తరగతిని రెండు భాగాలుగా చేయండి, ప్రతి గ్రూపుకి మరొక గ్రూపు వినకుండా వేర్వేరు సూచనలు ఇవ్వండి

- గ్రూపు - 1 : ఈ ప్రశ్నకు సమాధానమివ్వండి: మీ సంఘం ఏం చేస్తుంది? మీ సంఘం చేసే కార్యక్రమాల పట్టికను తయారుచేయండి (సాధ్యమైతే వాటిని రాయండి)
- గ్రూపు - 2 : ఈ ప్రశ్నకు సమాధానమివ్వండి: ఉప్పువలె, వెలుగువలె ఉండే సంఘం ఏం చేయాలి? చేసే పనుల జాబితాను రాసి, పట్టిక తయారు చేయండి. ప్రశ్నలకు జవాబులు చెప్పుటకు ఉపయోగపడే యెషయా 58:1-11 మరియు లేదా 1 యోహాను 3:16-18 లేఖన భాగాలను చదవండి.

ప్రతి గ్రూపు వారి జాబితాను చెప్పాలి

ఉప్పువలె, వెలుగువలె ఉన్న సంఘం చేస్తున్న దానితో మీ సంఘం చేస్తున్న దానిని పోల్చిచూడండి: మీ సంఘం ఉప్పువలె, వెలుగువలె ఉన్న సంఘమా? దీనులైన వారిని అవసరతలో ఉన్నవారిని సంరక్షించి, ప్రేమించమని దేవుడు చెప్పిన మాటకు సంఘముగా మనం విధేయత చూపుతున్నామా?

- అలాగైతే, ఆయన సంఘంలో దేవుని ప్రేమ ఎంత సజీవంగా, ఎంత క్రియాశీలకంగా ఉందో దాన్నిబట్టి ఆనందించుటకు కొంత సమయాన్ని తీసుకొనండి! సమాజంలో ఇతరులను సంరక్షించడం ఏ విధంగా దేవునికి మహిమను తీసుకొని వస్తుందో కొన్ని ఉదాహరణలు పంచుకొనండి, మనల్ని భూమికి ఉప్పువలె, లోకానికి వెలుగువలె చేసినందుకు దేవునికి వందనాలు చెప్పండి.
- ఒకవేళ ఆవిధంగా లేకపోయినట్లయితే ఎందుకు లేదు? (చర్చించుటకు సమయాన్ని ఇవ్వండి)

**సంఘం కొన్ని విషయాలలో విధేయత చూపుతూ, మరికొన్ని విషయాలలో అవిధేయత కలిగి ఉండవచ్చు.**

**ఆజ్ఞ:**

---

అవసరతలో ఉన్నవారి పట్ల మనం ప్రేమతో వ్యవహరించాలని స్పష్టంగా చెప్పే ఈ లేఖనభాగాన్ని వినండి (1 యోహాను 3:16-18 వరకు చదవండి)

"ఆయన మన నిమిత్తము ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడా సహోదరుల నిమిత్తము మన ప్రాణము పెట్టబద్ధులమై యున్నాము. ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ ఎలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను, నాలుకతోను కాక క్రియతోను, సత్యముతోను ప్రేమింతము"

బృందాన్ని (గ్రూపు) వారి సమాజానికి ప్రేమ చూపడం, మరియు దీనులైన వారిని సంరక్షించడం సంఘం యొక్క అవసరత మరియు బాధ్యత అని నమ్ముతున్నారో లేదో అడగండి. దీనులను సంరక్షించడం మరియు సమాజాలను మార్పులోనికి తీసుకురావడం అనేది మన ఇష్టానికి చేసేది కాదనే విషయం వాళ్ళు నమ్మడం చాలా ప్రాముఖ్యం. ప్రార్థన లేదా ఆరాధనవలె, ఇది కూడా దేవుని చేత ఇవ్వబడిన ఆజ్ఞ.

**సహాయకునికి సూచనలు:**

ఇతరులను సంరక్షించమని దేవుడు మనల్ని ఆజ్ఞాపించాడని, ఆ పని చేయకపోతే మనం అవిధేయతలో జీవిస్తున్నట్లే అని తరగతిలో ఉన్నవారు అంగీకరించేవరకూ ఈ భాగాన్ని దాటి ముందుకి వెళ్ళవద్దు.

**పర్యవసానాలు:**

దేవుడు ఆజ్ఞను ఇచ్చినప్పుడల్లా, దానికి మనం స్పందించే దాన్నిబట్టి పర్యవసానం ఉంటుంది. విధేయతలో జీవించడానికి ఆశీర్వదించబడటం ఫలితం! దేవుని ఆజ్ఞకు లోబడకుండా జీవించడం చెడు ఫలితాలను తీసుకురావడమే కాక మన జీవితాలపట్ల దేవుని యొక్క ఉన్నత ప్రణాళికలకు మనల్ని దూరం చేస్తుంది! అవిధేయత వల్ల ఇతరులు అనుభవించిన పర్యవసానాలను గుర్తు చేసుకోవడం మంచిది: ఇది మనకు ఒక హెచ్చరిక! మన కార్యచరణలో గ్రూపు 2, యెషయా 58వ అధ్యాయం నుండి వాక్యాన్ని చదివే అవకాశం కలిగి ఉంది. ఈ లేఖన భాగాన్ని జాగ్రత్తగా విని,

తన ప్రజలు, ఇతరులను సంరక్షించుట, ప్రేమించుట అనేఆజ్ఞకు విధేయత చూపకపోతే దేవుడు ఎలా ప్రతిస్పందిస్తాడో ఆలోచించండి.

యెషయా 58:1-11ని చదవండి లేదా 2వ గ్రూపు నుండి ఎవరో ఒకరిని గట్టిగా చదవమనండి

⇨ **ఇతరులను ప్రేమించి, సంరక్షించాలనే ఆజ్ఞకు లోబడకపోతే దేవుడు ఎలా స్పందిస్తాడు.**

గమనిక: పాఠం-4లోని నాటికలో మొదటగా పరిసయ్యుల వలె నటించిన వ్యక్తిని జ్ఞాపకం చేసుకొనండి. ఈ లేఖన భాగంలో ఇశ్రాయేలీయులు పరిసయ్యులవలె ఉన్నారు. ఇశ్రాయేలీయులు ఆత్మ సంబంధమైన కార్యాలు చేస్తున్నప్పటికీ కూడా దేవుడు వారి ప్రార్థనలను వారి ఉపవాసములను తిరస్కరించాడు ఎందుకంటే వారు ఆకలిలో ఉన్నవారికి ఆహారమియ్యలేదు, దిక్కుమాలిన బీదలకు ఆశ్రయమియ్యలేదు, వస్త్రహీనుడైన వానికి వస్త్రమియ్యలేదు మొ॥నవి. ఈ లేఖనభాగం మనం మన జీవితాలను పరీక్షించుకొనెలా చేస్తుంది.

⇨ **సంఘంగా మనం మన సమాజంలో ఉన్నవారిని సంరక్షించకపోవడం ద్వారా పాపం చేసామా?** లేదా సంఘం తాను తీసుకున్న తీర్మానాలను నెరవేర్చకపోతే వచ్చే ప్రమాదం ఏమిటి?

⇨ **దీనివల్ల ఎలాంటి పర్యవసానాలు వచ్చాయో ఆలోచించగలరా?** ఒకవేళ సంఘం విధేయత కలిగి ఉన్నట్లయితే, ఆశీర్వాదం పొందుకుని ఆనందిస్తాము! ఒకవేళ సంఘం దీని విషయంలో అవిధేయత కలిగి ఉన్నట్లయితే, నిద్రమెల్కోని, ధీనులైన వారిని గుర్తించవలసిన సమయం ఇది, మరియు దీనికి కఠినమైన పర్యవసానాలు ఉంటాయి.

⇨ **దీనిని గూర్చి మనం ఏం చేయవలసిన అవసరం ఉంది?** ఒకవేళ సంఘం విధేయత కలిగి ఉండినట్లయితే, వారు తీసుకున్న తీర్మానాల విషయంలో యధార్థంగా ఉండవలసిన అవసరం ఉందని, సాధ్యమైతే ఆ తీర్మానాలను మార్చడం లేదా, వాటికి క్రొత్తవి జతచేయవలసిన అవసరం ఉందని గుర్తించాలి. ఒకవేళ సంఘం అవిధేయత కలిగి ఉన్నట్లయితే, పాపాన్ని జయించుటలో మనం నేర్చుకున్న విషయాలను తిరిగి ఆలోచించుకోవాలి. 1) పాపాన్ని గుర్తించుట, 2) ఒప్పుకొని పశ్చాత్తాపపడుట, తరువాతి మెట్టు ఒప్పుకొని విడిచిపెట్టుట అని గ్రూపుకి గుర్తుచేయుటకు బొమ్మలు చూపండి.

## తీర్మానం:

---

దేవుని ఆజ్ఞను మనమెలా అవిధేయులమయ్యామో గుర్తించడం మాత్రమే సరిపోదు; ఆయనకు విధేయులమవ్వడానికి మనం తీర్మానించుకోవాలి, వ్యక్తిగత జీవితాల్లో పాపాన్ని జయించుటకు తీసుకున్న తీర్మానాల వలె, మన సంఘాలు కూడా, దేవునికి విధేయులగుటకు సహాయపడే తీర్మానాలు చేసుకొనవలసిన అవసరత ఉంది.

## సహాయకునికి సూచనలు:

ఒకవేళ సంఘం, ప్రతిదినం ప్రేమకార్యాలు చేయుటలో సమర్పణ కలిగి ఉన్నట్లయితే, ఈ సమయాన్ని తీసుకొని ఇది వరకే వారు చేసిన తీర్మానాలను గుర్తుచేసుకొని, వాటిని పునఃసమీక్షించాలి, ఒకవేళ సంఘం తాను తీసుకున్న తీర్మానాలకు లోబడి ప్రేమ కార్యకార్యాలు చేయకపోతున్నట్లయితే, అప్పుడు ఈ పాఠ్యాంశాన్ని కొనసాగించండి.

**వ్యక్తిగత ప్రతిస్పందన:**

కొంత సమయం మౌనంగా ఉండి, ఈ క్రింది ప్రశ్నల గురించి ఆలోచించండి.

⇨ **దేవునికి విధేయత చూపుటలో భాగంగా ధీనులకు సేవ చేయాలని, మీ సంఘం తీర్మానించుకోవాలని మీరు కోరుకుంటున్నారా?**

> చాలా జాగ్రత్తగా ఆలోచించండి, మీరు దేవునికి ప్రమాణం చేస్తున్నారు ఇది చిన్న విషయం కాదు. మనం దేవునికి వాగ్దానం చేసినప్పుడు, ఆ వాగ్దానాన్ని ఘనపరచుటకు మనం చేయగలిగినదంతా చేయాలి. మీరు సిద్ధంగా ఉన్నారా? ఈ విషయంతో దేవునికి విధేయులై యుండాలని కోరుకుంటున్నారా?

⇨ **అలాంటి తీర్మానం చేసుకొనుటకు ఇష్టపడని వారెవరైనా ఉన్నారా?**

> ఎవరైనా ఉన్నట్లయితే ఎందుకో తెలుసుకొనండి. ఒకవేళ ఒక వ్యక్తి ఉన్నట్లయితే, అతనికున్న ఇబ్బందులను గూర్చి మాట్లాడే ప్రయత్నం చేయండి, కాని, ఈ విధంగా చేయుటకు వారు నిర్ణయించుకొనే వరకూ, వారు ఈ తీర్మానంలో భాగంగా ఉండకపోవడం మంచిదని చెప్పండి.

మనం స్పష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నట్లయితే, అప్పుడు ఆ ప్రణాళికను మరెంతో జాగ్రత్తగా నెరవేర్చాలి. మనం తీసుకున్న తీర్మానం విషయంలో మనం నిశ్చయత కలిగి లేకపోతే, మనం దాన్ని సులభంగా మర్చిపోతాము. తరువాతి పాఠ్యాంశం చివర్లో మన తీర్మానాలు రాయడానికి సమయాని తీసుకుందాం.

**ముగింపు:**

---

మనం చేయుటకు ఓడిపోయిన విషయాల నుండి దూరం జరిగి, దేవుడు మనల్ని చేయమని ఆజ్ఞాపించిన వాటివైపు తిరగడం మనకు ఆశీర్వాదమిస్తుంది.విరిగిన మనస్సును, పశ్చాత్తాపము గల ఆత్మను ఘనపరుస్తానని దేవుడు చేసిన వాగ్దానాన్ని బట్టి ఆయనకు కృతజ్ఞతలతో ప్రార్థన చేయండి. కీర్తన 51లో దావీదు ప్రార్థించిన రీతిగా, మనం కూడా మన సంఘం కొరకు ప్రార్థించాలి, నీ రక్షణానందమును మరలా పుట్టించుము మరియు సత్యంవైపు, విధేయతవైపు మేము కొనసాగుతూ ఉండగా, సంఘముగా మాకు సమ్మతిగల మనస్సును అనుగ్రహించుము. మా మార్గాలలో మా ఆలోచనలలో ఉన్న వెర్రితనాన్ని, అజ్ఞానాన్ని చూపినందుకు మీకు వందనాలు. మీ మాటకు విధేయత చూపలేదన్న అపరాధ భావన నుండి మమ్మల్ని విడిపించండి, మీరు ఇష్టమైనది చేయుటకు మాలో స్థిరమైన మనస్సుని నూతనముగా పుట్టించుము.

------ // ------

## పాఠము 9 - క్రియ చేయుటకు తీర్మానించుకొనుట

**ముఖ్య ఆలోచనలు:**

1. సమాజాన్ని మార్చాలని కోరిక కలిగి ఉప్పువలె, వెలుగువలె ఉండే సంఘాలకు సమర్పణ, ప్రార్థన, ప్రణాళిక మరియు వాస్తవమైన లక్ష్యాలు ఉండటం అవసరం.
2. ప్రేమ కార్యాలను, వ్యక్తిగతంగాను, గ్రూపులుగా, సంఘాలుగా, పెద్ద సంఖ్యలో నిరంతర ప్రాతపదికన చేయాలి.

**అవసరమైన మెటిరియల్స్:**

⇨ వివిధ రకాలైన ప్రేమ కార్యాల జాబితా (క్రింద 9.1ని చూడండి)

⇨ నిరంతరం కొనసాగించే బోధన జాబితా (క్రింద 9.2ని చూడండి)

⇨ కాగితం (లేదా తీర్మాన పత్రం?)

⇨ పెన్నులు

**పరిచయం : మార్పు చెందిన గ్రామం:**

---

8వ పాఠంలో, మన సమాజాలను ప్రేమించి, మార్పు చెందించాలనే దేవుని ఆజ్ఞకు లోబడాలనే తీర్మానం తీసుకోవడం చాలా ప్రాముఖ్యమని మనకు జ్ఞాపకం చేయబడింది. ఈ పాఠ్యంశంలో, మనం సంఘం ద్వారా చేయవలసిన ప్రేమ కార్యాలకు ఆచరణాత్మక తీర్మానాలు తీసుకోవడంలో సమయం గడుపుదాము. మొదటిగా ఈ చిన్న గ్రామం యొక్క సమర్పణ మరియు మార్పును బట్టి ప్రోత్సహించబడదాము.

**<u>వాస్తవ కథ :</u> ఒక గ్రామం మార్పుచెందడం**

ఎంతో లోపటి ప్రాంతంలో ఉన్న గ్రామం ఒకటి ఉంది. ఈ గ్రామం పర్వతాలమధ్యలో ఎంతో సాధారణంగా ఉంటుంది. ఈ గ్రామంలో సారా తయారుచేసేవారు మరియు పొగాకు పెంచి, పొగత్రాగేవారు. వారు అప్పుడప్పుడు పనిచేసేవాళ్ళు, కాని తరచుగా వాళ్ళు తయారుచేసిన నాటుసారా త్రాగేవాళ్ళు. శుభ్రత అనేది చాలా తక్కువగా ఉండేది; నెలకొకసారి మాత్రమే స్నానం చేసేవారు; ఎప్పుడో ఒకసారి వాళ్ళ చేతులు కడుకొనేవారు, వారికి మరుగుదొడ్లు ఉండేవికావు. వాళ్ళ దుస్తులు చిరిగిపోయి ఉండేవి, వాళ్ళ పిల్లలు చాలా చిన్న దుస్తులు ధరించెవారు.

ఆర్థికంగా, గ్రామంలో ఎంతో ఇబ్బంది పడేవారు. మెయిన్ రోడ్‌కి వారి గ్రామానికి మధ్య కాలిబాట తప్ప పక్కా రోడ్డు అంటూ ఏమి ఉండేది కాదు. ఈ కారణంగా మెయిన్ రోడ్‌కి దగ్గరలో పొలాలున్నవారితో పోల్చితే సగం రేటుకే ఈ గ్రామ ప్రజలు తమ పంటలను అమ్ముకోగలిగేవారు. ఇలా తక్కువ లాభాలు రావడం వల్ల వాళ్ళు పొల్లాల్లో పంటలు పండించుటకు తక్కువ ప్రయత్నం మాత్రమే చేయగలిగేవారు. అక్కడ కొంత మంది క్రైస్తవులు ఉన్నారు కాని దేవుని గూర్చి వారికి అంతగా తెలియదు! ఈ ఊరికి సరైన రోడ్ల

లేనికారణాన, వారికి పాస్టర్ కాని, సంఘ నాయకులు కాని ఎవరూలేరు, వారందరూ కలిసి ఆరాధించడానికి ఒక స్థలమంటూ ఏమి లేదు. మరియు ఆత్మీయంగా ఏమాత్రం ఎదగడం లేదు.

టి.సి.టి. శిక్షణ పొందిన తరువాత, సంఘం టిసిటి కార్యక్రమాన్ని స్టడీ చేయడం ప్రారంభించింది మరియు వాళ్ళు తరువాత 3 సంవత్సరాలు చిన్న చిన్నగా ప్రేమ కార్యాలు చేయడం ప్రారంభించారు, అది చివరకు పెద్ద కార్యక్రమంగా అభివృద్ధి చెందింది. వారు ప్రారంభించిన పెద్ద కార్యక్రమాలలో, మెయిన్ రోడ్ నుండి వారి గ్రామానికి ఉన్న రోడ్డుని పెద్దగా చేయడం. 10 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాన్ని ఒక కారు రాగలినంత వెడల్పుగా చేసారు. ఈ మార్గంలో వ్రేలాడే వంతెనను కూడా నిర్మించారు. ఈ వంతెన, మరియు రోడ్డు నిర్మించడం వల్ల, వారి పంటలకు విలువ పెరిగింది. ప్రజలు, వారి ఆదాయాన్ని అయిదురెట్లు పెంచుకునేటందుకు, వారి పొలాలలో పనిచేయడం ప్రారంభించారు! వారు ఇప్పుడు మంచి లాభాలను పొందటం వలన, వారు మద్యం త్రాగడం తగ్గించి, ఎక్కువగా కష్టపడటం మొదలుపెట్టారు. దానివల్ల ఇప్పుడు వారు ఎప్పుడూ సంపాదించే దానికంటే 10 రెట్లు ఎక్కువగా సంపాదిస్తున్నారు.

ఈ గ్రామం ఇప్పుడు అభివృద్ధి చెందని గ్రామంగా లేదు కాని చాలా త్వరితంగా అభివృద్ధి చెందింది. ఈ ప్రజలు, ఆరోగ్యానికి సంబంధించిన పాఠాలను వారి జీవితాలలో పాటించడం మొదలుపెట్టారు, అంతేకాదు వారి గ్రామంలో ఆరోగ్య సూత్రాల తరగతులను అందించారు. దానివల్ల ఇప్పుడు ప్రజలందరూ సాధారణంగా వచ్చే వ్యాధులకు వైద్యం చేయడం నేర్చుకున్నారు మరియు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు అదేవిధంగా కూరగాయల తోటలను కలిగి ఉన్నారు. వారు అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు, దీనికి స్పందిస్తూ ప్రభుత్వం వారికి ఒక పాఠశాలను అందించింది. వారి చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలవారికి విద్యుత్ (కరెంట్) లేకపోయినప్పటి దేవుడు వారికి విద్యుత్ సరఫరాను అందించారు.

ప్రేమ కార్యాలు చేయడం ద్వారా జీవితాలు ఎలా మారతాయో అన్నదానికి ఈ గ్రామం చుట్టూ ఉన్న గ్రామాలకు ఒక ఉదాహరణగా మారింది మరియు వారేమి నేర్చుకొన్నారో దానిని వారి గ్రామాల్లో పాటించడం ప్రారంభించారు. ఆర్.డబ్లు మూల్యాంకనంలో వారిని, ఎన్ని ప్రేమ కార్యాలు చేసారు అని అడిగితే లెక్క చెప్పలేకపోయారు. గడిచిన మూడు నెలల్లో ఎన్ని చేసారు అని అడిగినప్పుడు వారు లెక్కించలేకపోయారు. ఒకప్పుడు వారానికి ఒకటి లేదా రెండు ప్రేమకార్యాలు చేసామని చెప్పేవారు కానీ ఇప్పుడు అది వారికి జీవిత విధానంగా మారింది.

వారు చేయవలసిన అవసరత ఉన్నదేదైనా వారు చూసినట్లయితే వెంటనే దానిని చేసేవారు.

⇨ ఈ గ్రామంపై ప్రేమకార్యాల ప్రభావాలు ఏమిటి?

⇨ ఈ ఒక్క సంఘం, దేవుని గూర్చిన అతి తక్కువ జ్ఞానంతో, మొత్తం గ్రామాన్నే ఎలా మార్చగలిగింది?

⇨ మీ సంఘం ఈ సంవత్సరానికి కొన్ని చిన్న కార్యక్రమాలు మరియు ఒక పెద్ద కార్యక్రమాన్ని చేయుటక సమర్పించుకోగలదని భావిస్తారా? ఈ ఆలోచనలను భవిష్యత్ కొరకు జ్ఞాపకం ఉంచుకొనండి. ప్రజలు భవిష్యత్ కొరకు ఆలోచించగలుగునట్లు పురికొల్పుట కొరకు మాత్రమే ఇది.

**ప్రార్థన:**

దేవా, ఒకరినొకరు ప్రేమించే విషయంలో వారి సమర్పణ ద్వారా ఈ గ్రామంలో మీరు తీసుకొని వచ్చిన మార్పుని బట్టి మీకు వందనాలు. సంఘంగా మేము మా పొరుగువారిని ప్రేమించుటకు తీర్మానించుకొనుచుండగా మాకు సహాయం చేయమని అడుగుచున్నాము. మా ప్రేమ కార్యాల ద్వారా మీకు మహిమ తెచ్చే విధంగా మా సమాజంలో నిజమైన మార్పుని తీసుకొనివస్తారని మేము నమ్ముచున్నాము! ఆమెన్.

**ప్రేమ కార్యాలలోని రకాలు:**

వారి సమాజంలో ఎంతో గొప్ప మార్పుని చూసిన సంఘాలు, అన్ని రకాల ప్రేమకార్యాలు చేయుటకు తమని తాము సమర్పించుకున్న సంఘాలు మరియు ఈ సంఘాలు నిరంతరం అంటే ప్రతినెల లేదా ప్రతి రెండు వారాలకు ఈ కార్యాలు చేసేవి! సంఘంగా మనం మన సమాజంలో మార్పుని తీసుకురావడానికి సహాయపడే 5 మార్గాలను చూద్దాం. (వీటిని చదవండి మరియు ఇతరులకు కూడా చదవమని ఆహ్వానించండి).

దీనిని ముందుగానే వైట్ బోర్డుపై గానీ, ఫ్లిప్ చార్టుపైన గానీ సిద్ధపరచుకోవాలి

**1)** **వ్యక్తిగత ప్రేమకార్యాలు :** మన కుటుంబానికి, పొరుగువారికి, సహోద్యోగులకు మొ॥ వారికి సేవ చేయడం.

**2)** **బృందాలు (గ్రూపులు) (మాడ్యూల్ 2 & 6)** పంచుకోవడం / చిన్న గ్రూపులలో ప్రార్థించుట / పనిని బృందముగా కలిసి అమలుచేయడం

**3)** **సంఘము యొక్క ప్రేమకార్యాలు -** సంఘ యొక్క కార్యక్రమాలు, 1-2 రోజుల్లో అమలుచేసేవి

**4)** **పెద్ద కార్యక్రమాలు -** పెద్ద కార్యక్రమాలు 2 రోజులకు మించి సమయాన్ని తీసుకుంటుంది (రోడ్లు వేయడం, నిర్మించుట మొ॥నవి)

**5)** నిరంతర విద్య

- అధికారిక విద్య : అధికారిక విద్య అంటె అర్థం కొన్ని పాఠాలు ఉదాహరణకు ఆరోగ్య శిక్షణకు సంబంధించిన పాఠాలు బోధించుటకు బృందాన్ని ఏర్పాటు చేయుట.
- అనదికారిక విద్య : అనధికారిక విద్య అంటే, మీరు పనిచేసే పొలంలో, భోజనం సమయంలో ప్రతివారం ఎదైనా ఒక పాఠాన్ని నేర్పించుటకు ప్రయత్నం చేయడం ఇది మీ సంఘంలో ప్రోత్సహించుటకు, మీరు ప్రతివారం ఒక పాఠాన్ని చదవాలి. అప్పుడు మీరు వారంలో మీరు వ్యక్తులను కలిసినప్పుడు వారికి బోధించుటకు జ్ఞాపకం చేసుకోగలరు.

**చిన్న బృంద కార్యాచరణ:**

**సహాయకునికి సూచనలు :** తరగతిని నాలుగు గ్రూపులుగా విభజించండి. పైన పేర్కొన్న సంఖ్యలో నుండి గ్రూపుకి ఒక సంఖ్యను కేటాయించి ఆ ప్రేమ కార్యాల కొరకు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయుటకు 5-10 నిమిషాల సమయం గడపమని చెప్పండి.

- ఈ కేటగిరికి సరిపోయే విధంగా, మీ సంఘం చేసే ఒక ప్రేమ కార్యం ఏమిటి?
- ఈ పనులను మీరు ఎంత తరచుగా చేస్తారు?
- ఈ పనులు చేసే క్రమంలో మనం ఎదుర్కొనే కొన్ని సవాళ్ళు ఏమిటి?
- ఈ సవాళ్ళను మనం ఎలా అధిగమించవచ్చు?

ఇది చేయడం అయిన తరువాత గ్రూపు మొత్తానికి పంచుకొనుటకు చిన్న గ్రూపులను రమ్మని పిలవండి.

**నిరంతర బోధన (Ongoing Teaching):**

---

నిరంతర విద్య అనేది, ప్రేమకార్యాల జాబితాలో అయిదవది. మనం ఉప్పువలె, వెలుగువలె ఉండే సంఘంగా ఉండాలనుకున్నట్లయితే, నిరంతర విద్య అనేది కీలకమైన అభ్యాసం. మన చుట్టూ ఉన్నవారి జీవితాలను మెరుగుపరచడానికి, ఇది వారికి జ్ఞానాన్ని పంచుతుంది! నిరంతర విధానంలో బోధించడానికి కొన్ని మార్గాలున్నాయి. (పెద్దగానైనా చదవండి లేదా ఈ నాలుగు విషయాలు చదవడానికి నలుగురు వ్యక్తులను రమ్మని పిలవండి)

*దీన్ని ముందుగానే వైట్ బోర్డు లేదా ఫ్లిప్ చార్ట్‌పైన రాసి సిద్ధంగా ఉంచుకొనండి.*

1) సంఘ కాపరి ప్రసంగాలు : ప్రజలు తమ చుట్టూ ఉన్న ప్రజలకు సేవ చేయాలనే పిలుపుని గూర్చి ఆలోచించునట్లు సంఘ కాపరి తన ప్రసంగం ద్వారా గుర్తుచేయడం ఎంతో ప్రాముఖ్యం.

2) చిన్న బృంద అధ్యయనం: చిన్న బృందాలలో అధ్యయనం చేయడం, వ్యక్తిగతంగా ఆత్మీయతలో అభివృద్ధి చెందుటకు, ఒకరినొకరు జవాబుదారీ కలిగివుండుటకు మరియు బృందంగా లేదా వ్యక్తిగతంగా మన పొరుగువారికి సేవచేయునట్లు ఒకరినొకరు ప్రోత్సహించుకొనుటకు సహాయపడుతుంది.

3) సమాజంలో ఉన్నవారికందరికి అధికారిక తరగతులు : మీరు మాడ్యూల్ నుంచి ఆరోగ్యం గూర్చి, గానీ, వివాహాన్ని గూర్చి మరియు కుటుంబం గురించి లేదా ఆర్థిక విషయాల నిర్వహణను గూర్చి ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని, దానిని చర్చి ఆరాధన అయిపోయిన తరువాత కాని లేదా వారంలో ఒకరోజు కాని వారికి నేరుగా బోధించవచ్చు. ఇది క్రైస్తవులు మరియు సమాజంలో ఉన్న క్రైస్తవేతరులు కలిసి నేర్చుకొనుటకు, సంబంధాలను బలపరచుకొనుటకు అవకాశం కల్పిస్తుంది. మరియు వారి మధ్య చక్కటి సంబంధాలు అభివృద్ధి చెందుటకు ద్వారాలను తెరుస్తుంది.

4) అనధికార బోధన అవకాశాలు: ఎవరికి ఎక్కువగా ఇవ్వబడిందో వారి నుండి ఎక్కువగా కోరబడుతుంది అని బైబిల్ మనకు బోధిస్తుంది (లూకా 12:48). మనమేమి నేర్చుకున్నామో దానికి వేరే వాళ్ళకు అందించడంలో మనం నమ్మకస్థులముగా ఉండవలసిన అవసరం ఉంది. కొన్ని ప్రాంతాలలో, గ్రూపుల ద్వారా లేదా వారిని దర్శించే విధానం ద్వారా, ఈ విధంగా బోధించుట సాధ్యమవుతుంది. కొంతమంది వారికి అవకాశం దొరికినప్పుడల్లా ఈ పాఠాలను బోధించడం మంచిదిగా అనిపిస్తుంది. ఉదాహరణకు, మీరు ఇతరులతో కలిసి పొలములో పనిచేస్తున్నట్లయితే, వారితో కలిసి పనిచేసేటప్పుడు లేదా భోజనం చేసేటప్పుడు మీరు నేర్చుకున్న దానిని వారికి నేర్పించవచ్చు. మీరు నేర్చుకున్న దానిని వేరే వారికి నేర్పించుటకు మీ జీవితంలో ఉన్న సహజసిద్ధమైన అవకాశాలను గూర్చి ఆలోచించండి.

ఈ ప్రశ్నలను పరిగణలోనికి తీసుకొనండి:

- సంఘ నాయకులు : మన ప్రసంగాలలో, ఇతరులకు సేవ చేయాలనే ఆలోచనను, ఇతరులతోనూ, మనతో మనకును మరియు సృష్టితోను మన సంబంధాన్ని పున:నిర్మించాలనే ఆలోచనను ఎంత తరచుగా చెబుతాం?
- మనం నేర్చుకున్నదానిని ఇతరులకు నేర్పించుటకు మనం ఎంతగా అవకాశాలను కల్పించుకుంటాం?
- నేర్పించే అవకాశాలను మనం ఎలా అభివృద్ధి పరచుకుంటాము? అలా చేయడానికి వేరే ఏమైనా సాధారణ సమయాలు ఉన్నాయా?
- మీరు శిక్షణనివ్వడానికి మీకు ఏమైనా అదనపు నైపుణ్యతలు / వనరులు అవసరమా? అవి ఏమిటి

**సహాయకునికి సూచనలు:**

ఆలోచనలను పంచుకొనండి, ఒకరినొకరు ప్రోత్సహించుకొనునట్లు నిరంతర భోదనను తాము ఎలా చూస్తున్నారో పంచుకొనమని తరగతిలో ఉన్నవారిని ఆహ్వానించండి. సాక్ష్యాన్ని పంచుకోవడం, ఒకరినొకరు బలపరచుకొనుటకు మరియు ప్రేరేపించుకొనుటకు ఒక గొప్ప విధానం! వారు ఇంకా ఏఏ విషయాలలో మంచి నైపుణ్యతను కలిగిలేరో పంచుకొనుమని ఆహ్వానించండి. ఆ విషయాలలో వారు అభివృద్ధి చెందునట్లు వారిని ప్రోత్సహించండి.

**ప్రణాళిక విధానం:**

---

బృందమంతా ఆడే ఆట:

> ప్రేమ కార్యాల ప్రణాళిక కొరకు నిర్దేశించబడిన సోపానాలను (steps)ని మీరు చదువబోతున్నారని బృందానికి చెప్పండి 'ప్రార్థించండి' అని మీరు చెప్పనప్పుడల్లా, వారు తమ మోకాళ్ళను వంచి, చేతులను జోడించి మరలా లేచి నిలబడాలి. తరగతికి దీనిని వివరించండి. పెద్ద హెడ్డింగ్స్‌ని చదువుతూ, ప్రతిసారి 'ప్రార్థన' అనే పదాన్ని చదివినప్పుడు నొక్కి చెప్పండి (ఉదాహరణకు, నెంబరు-1: ప్రతిరోజు కలవండి..., నెంబర్-2: కలిసిప్రార్థించండి..., నెంబర్-3: అవసరతలను అంచనావేసి ప్రార్థించండి...) మరియు మీరు ప్రార్థన అనే మాట పలికినప్పుడల్లా తరగతిలో ఉన్నవారు మోకాళ్ళూనుతారు. ఈ విధంగా రెండవసారి (లేదా మూడవసారి) చెయ్యండి. ప్రతి అంశాన్ని చదవండి, చదివిన ప్రతీసారి మరింత వేగంగా చదవండి. చివరికి వచ్చేసరికి, గ్రూపు ప్రార్థనలో క్రిందికిపైకి ఎగురుతుంటారు.

ప్రణాళికకు కేంద్రబిందువు ఏంటి? ప్రార్థన!

ఇప్పుడు ప్రతి అంశాన్ని దాని వివరణలను చదవండి

1) **ప్రతిరోజు కలవండి** : సంఘంగా మీరు ప్రతిరోజూ కలవాలి. జీవితంలో బిజీగా ఉంటూ, మీరు ఏమి చేయాలో దానిని మర్చిపోవడం చాలా సులభం. కనీసం నెలకు ఒకసారి ప్రార్థించడానికి, ప్రేమ కార్యాలను గూర్చి చర్చించడానికి మరియు ప్రణాళికలు సిద్ధం చేయడానికి కలుసుకొనండి.

2) **కలిసి ప్రార్థించండి:** కేవలం దేవుని శక్తి మరియు జ్ఞానం ద్వారా మాత్రమే మనం మన సమాజాలను నిజంగా మార్చగలము. ఆయన లేకుండా ఈ పని చేయడం అసాధ్యం కాని ఆయనతో మనం నిజంగా మార్పుని తీసుకొని రాగలము. ప్రార్థన యొక్క ప్రాముక్యతను ఎన్నటికిని మర్చిపోవద్దు; ప్రార్థన అవసరం లేకుండా దీనిని మన క్రియలే సరిపోతాయనే ఆలోచనతో మోసపోకండి.

3) **అవసరతలను అంచనావేసి ప్రార్థించండి:** ప్రతి వ్యక్తి సమావేశానికి వచ్చేటప్పుడు తమచుట్టూ ఉన్న అవసరతలను గూర్చి చర్చించుటకు సిద్ధపడి రావాలి. ప్రతిదినం మీ జీవితంలో కొనసాగుతూ ఉండగా, చేయవలసిన పనులను చూడటం లేదా సహాయం చేయవలసిన అవసరత ఉన్న ప్రజలను చూడటం చేయాలి. ఏ అవసరతలు, లేదా పనులుచేయాలో సమావేశంలో అందరు కలిసి చర్చించాలి. మీరు ఏం చేయాలో దేవుడు మీకు చూపిస్తున్న దానిని బట్టి మరియు సమాజాన్ని ప్రభావితం చేయుటకు ప్రణాళికలు వేయుటలో సహాయం చేయమని అందరూ కలిసి దేవునికి ప్రార్థించండి.

4) **ప్రణాళిక సిద్ధం చేసి ప్రార్థించండి:** అవసరమైతే మాడ్యూల్-1లోని ప్రణాళికలు చూడండి

5) **ప్రార్థించి, అమలుపరచండి:** ఒకతేదిని, సమయాన్ని నిర్ణయించండి మరియు అవసరమైన పనిముట్లను మరియు వ్యక్తులను సిద్ధపరచండి.

6) **మూల్యాంకనం చేయండి మరియు దేవునికి కృతజ్ఞతలతో ప్రార్థించండి:** సమాజంలో వచ్చిన ప్రభావాన్ని చూడండి జవాబుదారితనం అనే పాఠ్యాంశంలో దీనిని ఎలా చేయాలో, మీ మూల్యాంకనం చేయాలో మరింత ఎక్కువగా నేర్చుకుంటాము.

**గుర్తుంచుకొనండి:**

పెద్దగా, ఒక్కసారే చేసేదానికంటే చిన్నగా, నిరంతరం చేయడం ఉత్తమం. చిన్న ప్రాజెక్టులు, మీరు విజయం సాధించుటకు అవకాశమిస్తాయి. పెద్దగా సంవత్సరానికి ఒకసారి చేసేదానికంటే, చిన్న చిన్న కార్యక్రమాల ద్వారా నిరంతరం చేయడం సమాజం చూసినప్పుడు, ఇది ఎంతో గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఒక పెద్ద కార్యక్రమం చేయడం ఎంతో గొప్ప సంగతి, కానీ, ఆ తరువాత సంఘం సమాజం కొరకు ఏమి చేయకపోతే, ఇది త్వరితంగా దాని ప్రభావాన్ని కోల్పోతుంది.

## తీర్మానాన్ని రాయడం

---

ఇప్పటి వరకు మీరేమి చేయకపోయినట్లయితే, ఇప్పుడు మీరు కొంత సమయాన్ని తీసుకొని, మీ తీర్మానం రాయవచ్చు. మీ సంఘం అమలు చేయగలిగిన ప్రేమకార్యాల కొరకు కొన్ని ఆలోచనలు మీరు ఇప్పటికే పంచుకొన్నారు కాబట్టి, మీరు మొదటి మెట్టుకి దగ్గరలోనే ఉన్నారు.

1) ఒక పట్టికను సిద్ధం చేయండి: వచ్చే 12 నెలల్లో మీరు చేయగలిగిన ప్రేమకార్యాలను గూర్చి, పెద్ద ప్రాజెక్టులను గూర్చి, నిరంతరం బోధన కార్యక్రమాలను గూర్చి అందరూ సమావేశమవ్వడాన్ని గూర్చి ఆలోచించండి. సాధ్యమయ్యే అవకాశాల పట్టికను సిద్ధం చేయండి.

2) ప్రాజెక్టులను / ప్రాంతాలను ఎన్నుకొనండి: ఇక్కడ పేర్కొన్న ప్రతి ప్రాంతాల కొరకు మీరు చేయుటకు ఇష్టపడే ప్రాజెక్టులను గుర్తించండి. యదార్థంగా, వాస్తవికంగా, ఉండండి. గతంలో 5 ప్రేమ కార్యాలు చేయుటకే మీరు ఇబ్బంది పడినట్లయితే, ఈ సంవత్సరం ఎక్కువగా పెద్ద ప్రాజెక్టులు చేయుటకు ప్రణాళిక వేసుకోవద్దు.

3) సులభంగాను, స్పష్టంగాను ఉండాలి : మీ తీర్మానాలు స్పష్టంగాను, మీరేమి చేయుటకు ప్రణాళిక వేసుకున్నారో దానికి తగ్గట్టుగానూ ఉండేలా చూసుకొనండి "ఈ సంవత్సరం మేము ప్రేమా కార్యాలు చేయాలనుకుంటున్నాము" అని రాయకండి. మీరు ఎన్ని చేయగలరో ఆలోచించండి "మేము కలుసుకుంటాము" అని రాయకండి ఎంత తరచుగా కలుసుకొని పక్కా ప్రణాళికలు వేస్తారో వివరించండి.

4) తీర్మానం రాయండి : మీరు మీ జాబితాను / పట్టికను తయారుచేసినప్పుడు, మీరంతా దానికి ఏకీభవించేలా ఉండాలి. తీర్మానానికి నమ్మకంగా ఉండేలా సహాయం చేయమని దేవునికి ప్రార్థించండి.

**ఈ ఉదాహరణను చదవండి లేదా చూపించండి:**

> **దేవునికి విధేయత చూపి, మీ సమాజానికి, దేవుని ప్రేమను తీసుకురావాలనే కోరిక కలిగి ఉన్నాం. ఈ సంవత్సరం మేము ఇది చేయడానికి తీర్మానించుకున్నాము.**
>
> - నెలకొక ప్రేమ కార్యం చేస్తాము.
> - నెలకొకసారి సంఘ ఆరాధన ముగిసిన తరువాత ఆరోగ్య సూత్రాలను భోధించి, ఈ తరగతిలో విన్నవారు, ఆవారంలో ఎవరికో ఒకరికి నేర్పించమని ప్రోత్సహిస్తాము.
> - ప్రేమ కార్యాలను ప్రణాళిక వేయడానికి ప్రతినెల అందరం కలుసుకుంటాము.

తీర్మానాలు రాయడానికి 20 నిమిషాల సమయం తీసుకొనండి.

**ముగింపు:**

---

సంఘముగా మనం ప్రేమకార్యాలు చేయుటకు తీర్మానించుకున్నాము! ఆ ప్రేమ కార్యాలు

- సమాజాలకు ఆయన ప్రేమను వివరించుటకుగాను, దేవుని ఆజ్ఞకు లోబడుటకు ఒక మార్గం.
- ప్రేమ కార్యాలు, సంఘముగా, ప్రజలందరి యెదుట మన వెలుగును ప్రకాశింపచేయుటకు మనల్ని బలపరుస్తాయి.
- ప్రేమ కార్యాలు మన సమాజంలో మార్పుని తీసుకొని వస్తాయి.
- ప్రేమ కార్యాలు సత్క్రియలు చేయుటకు ఒకరినొకరం ప్రోత్సహించుకొనుటకు సహాయపడతాయి (హెబ్రీ. 10:24)

మన సమాజంలో మార్పుని తీసుకురావడానికి మనం తీసుకొనే తీర్మానాలకు ప్రణాళికలు కలిగివుండాలని మనకు తెలుసు. ప్రార్థన లేకుండా దీన్ని మనం చేయలేము. ప్రేమకార్యాలకు మనల్ని మనం సమర్పించుకొంటూ ఉండగా, మన జీవితాలను, మరియు మన సమాజాలను దేవుడు మారుస్తాడని మనం నమ్మాలి.

సంఘంగా మన ఓటములను గుర్తించి, పాపం నుండి తొలగి, కలిసి పనిచేయుటకు తీర్మానించుకొని హెబ్రి. 10:22-25లో ఉన్న సత్యం, ఈ సంఘ విషయంలో నిజమవ్వాలని ఇప్పుడు ప్రార్థించండి:

"మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యదార్థమైన హృదయములతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పంచుకొందము. కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా ఆలాగు చేయుచు ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము".

------ // ------

## పాఠము 10 - ప్రేమైక జీవన విధానం

**ముఖ్య ఆలోచనలు:**

1. మన సమాజానికి ఉప్పువలె, వెలుగువలె ఉండుటకు ప్రతి ఒక్కరిని ప్రేమకార్యాల చేయుటవైపు నిరంతరం పురికొల్పుట ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికి ఉప్పువలె, వెలుగువలె ఉండవలసిన అవసరం ఉంది.

2. ప్రేమ కార్యాలు అప్పుడప్పుడూ చేయుట కాకుండా, మన జీవిత విధానంగా మారడం సంఘంగా మన లక్ష్యం.

**మెటీరియల్స్:**

⇨ చార్టు లేదా వైట్ బోర్డు

⇨ మార్కర్లు

⇨ నాటిక కొరకు ఉత్తరకాలు

**సహాయకునికి సూచనలు:**

---

ఈ పాఠ్యాంశం సంఘనాయకుల కొరకు ఉద్దేశించబడింది. ఈ పాఠ్యాంశం, వారి సంఘాలలో ఎక్కువ మందిని ప్రేమ కార్యాలు చేసేవారిని చేయుటను గూర్చి ఆలోచించుటకు సహాయం చేస్తుంది. ఒకవేళ మీరు సంఘ సభ్యులకు దీనిని బోధిస్తున్నట్లయితే ఈ పాఠ్యాంశాన్ని దాటి నేరుగా 11వ పాఠ్యాంశానికి వెళ్లవచ్చు.

**పరిచయం : పరిచర్య చేసే జీవిత విధానం:**

9వ పాఠ్యాంశంలో సంఘముగా, మన సమాజానికి పరిచర్య చేస్తామని తీర్మానం చేసుకున్నాము (లేదా గతంలో తీసుకున్న తీర్మానాలను నూతన పరచుకున్నాము) ప్రేమకార్యాల ద్వారా సంపూర్ణంగా మార్పుచెందిన గ్రామాన్ని జ్ఞాపకం చేసుకొనండి. చివర్లో, వారు చేసే ప్రేమకార్యాల లెక్క వారు చెప్పలేకపోయారు. ఎందుకంటే, వారు సమాజానికి సేవచేయడం వారి జీవిత విధానంగా మారిపోయింది - అదే వారి జీవిత విధానం! మీ సంఘాన్ని గూర్చి అలా చెప్పగలిగితే ఎంత అద్భుతంగా ఉంటుందో కదా? ప్రేమ కార్యాలు చేయాలనే ప్రేరేపణను కోల్పోవడం చాలా సులభం కాని బైబిల్ దీని విషయంలో మనల్ని ప్రోత్సహిస్తుంది! గలతీ. 6:9 చదవండి.

> "మనము మేలు చేయుటయందు విసుకకయుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము"

ఈ పాఠ్యాంశంలో, మన సంఘం, పరిచర్యను అప్పుడప్పుడూ కాకుండా, జీవిత విధానంగా మార్చుకోగలుగునట్లు సహాయపడే కొన్ని మార్గాలను చూద్దాం.

**ప్రేమ కార్యాలను ప్రోత్సహపరచుటకు 5 మార్గాలు**

నిరంతరం ప్రేమకార్యాలు చేయునట్లు ఒకరినొకరు ప్రోత్సహించుకొనుటకు చాలా మార్గాలు ఉన్నాయి. వాటిలో 5 మార్గాలను చిన్న గ్రూపులలో చేస్తూ, వాటిని గూర్చి ఆలోచన చెద్దాము.

**బృంద కార్యచరణ:**

ఇద్దరిద్దరుగా లేదా చిన్న గ్రూపులలో, క్రింద పేర్కొనబడిన ప్రోత్సాహక మార్గాలను చేయుట ద్వారా ప్రేమ కార్యాలలో ఒకరినొకరు పురికొల్పుకొనవలెను. ప్రతి క్రియ యొక్క చివర్లో:

- పాత్రను పోషించిన వ్యక్తిని "ప్రోత్సహించుటకు మీరు ఏమి చేసారు?" అని అడగండి.
- పాఠాన్ని చదవండి / వివరించండి.
- చర్చించుటకు ప్రశ్నలను అడగండి.

గ్రూపు -1: **ధృవీకరించుట**

వారు చేసిన పనికి కృతజ్ఞతలు పొందడాన్ని ప్రతి ఒక్కరు ఆనందిస్తారు. ఒక వ్యక్తి మరొక వ్యక్తికి సేవ చేయుటలో బాగా కష్టపడుతున్నట్లు నటించాలి. సేవ చేయించుకొనుచున్న వ్యక్తి కృతజ్ఞతలు చెప్పవచ్చు లేదా చెప్పకపోవచ్చు. అతను ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు, చర్చ్ నుండి ఎవరో ఒకరు అతన్ని కలిసి అతను చేసిన ప్రేమకార్యానికి అతనికి కృతజ్ఞతలు చెబుతారు. అతను ఇంటికి వెళ్ళేలోపు ఇదే విధంగా ఒకటికంటే ఎక్కువసార్లు జరుగుతుంది.

పాఠం: "కృతజ్ఞత / వందనాలు" అనే చిన్న మాటతో అతను చేసిన పనిని గుర్తించడం / ధృవీకరించడం. ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రాముఖ్యంగా సాధారణంగా ఎవరూ గుర్తించని ప్రేమకార్యాల విషయమై మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

ప్రశ్న: ప్రేమకార్యాలు చేయుటలో తమ సామర్ధ్యాన్ని వినియోగించే ఏ వ్యక్తి మీరు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నారు?

గ్రూపు 2 : **గుర్తించుట (కనీసం ముగ్గురు వ్యక్తులు)**

మనం చేసే పనికి ఇతరుల యెదుట గుర్తించబడటం అనేది గొప్ప ప్రోత్సాహకం. ఇతరుల ముందు ఒక వ్యక్తిని తక్కువ చేయడం చాలా సులభం కానీ, ఇతరుల ఎదుట ఒక వ్యక్తిని గురించి గొప్పగా మాట్లాడకపోవడం మాత్రం సులభం కాదు. ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు టీ త్రాగుతూ లేదా రోడ్‌పై నడిచివెళ్తూ కలిసి మాట్లాడుకుంటున్నట్లు నటించండి. మొదటి వ్యక్తి రెండవ వ్యక్తి చేసిన ప్రేమకార్యాన్ని చూసిన సంగతిని మిగిలిన వాళ్ళతో చెప్పాలి. ఆమె చేసిన కార్యాలను బట్టి రెండవ వ్యక్తిని పొగడండి. ఇతరులు కూడా రెండవ వ్యక్తి చేసిన మంచి పనిని బట్టి అతని గుర్తించి పొగడాలి.

పాఠం : ఇతరుల యెదుట గుర్తించబడటం, గౌరవించబడటం అనేది ఎంతో గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

ప్రశ్న : ఈ గదిలో ఉన్నవారిలో, ఇతరులకు పరిచర్య చేసే ఒక వ్యక్తిని ఇప్పుడే గుర్తించగలరా?

గ్రూపు -3 : బృందముగా ఆనందించుట మరియు కలిసి పనిచేయుట

అన్ని పనులు సంతోషాన్నివ్వవు, కానీ, ఆ పనులను సంతోషకరంగా మార్చుట ద్వారా దు:ఖంతో ఉన్న పనులను ఆనందంగా మార్చవచ్చు. మొదటి వ్యక్తి అంతగా సంతోషించక పనిని చేస్తున్నట్లు నటించాలి (నేలను ఊడవడం లాంటి పని) అతను ఆ పని చేయడంలో సంతోషించడం లేదనే వాస్తవం వారికి అర్ధమయ్యేలా వివరించాలి. రెండవ వ్యక్తి పాటలు పాడుతూ, లేదా బాగా తెలిసిన పాట రాగాన్ని ఈలవేస్తూ వచ్చి పనిలో జాయిన్ అవ్వాలి. మొదటి వ్యక్తి నవ్వుతూ అతనితో కూడా పాడటం మొదలు పెట్టాలి. వారిద్దరు కలిసి పాటలు పాడుతూ పనిని చేయడం కొనసాగించాలి. గ్రూపులో ఉన్న వ్యక్తులను బట్టి దీనిని మరలా మరలా చేయాలి. ఎంత ఎక్కువ మంది పాటలు పాడుతూ కలిసి పనిచేస్తే అంత ఉత్తమంగా ఉంటుంది!

పాఠం : పనిని సంతోషించే విధంగా చేయడం అనేది ఎంతో వినోదంగానూ మరియు ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. కలిసి పనిచేయడం, పనిలోనికి సంతోషాన్ని తెస్తుంది.

ప్రశ్న : పరిచర్య చేయడం మరింత సంతోషకరంగా మార్చగలిగే కొన్ని మార్గాలు ఏమిటి? సాధ్యమయ్యే సమాధానాలలో బృందంగా పనిచేయడం, పెద్ద పనిచేసిన తరువాత ఆనందించుటకు సమయం కేటాయించడం, వినోదకరమైన వాతవరణాన్ని సృష్టించడం, ప్రజలకు వారి వ్యక్తిత్వానికి సరిపడే పనిని కనుగొనేలా సహాయం చేయడం, ప్రజలు వేరే వారికోసం ఎదురుచూడకుండా అన్ని ముందుగానే సిద్ధపరచుకోవడం, గొడవలు తగ్గించడం మొ॥నవి కూడా ఉంటాయి.

గ్రూపు -4: ఒక గొప్ప ఉద్దేశం:

మన పనిని చేయడం మనం కొనసాగించినా, కొనసాగించకపోయినా, దానిపట్ల మనం కలిగివుండే దృక్పదం అనేది చాలా ప్రాముఖ్యం. ఈ విధంగా నటించండి. భవన నిర్మాణం జరుగుతున్న ఒక ప్రాంతంలో కొంతమంది పనివాళ్ళు నిర్మాణ పనులు చేస్తున్నారు. దగ్గరుండి చూస్తున్న ఒక వ్యక్తి, ముగ్గురు పనివాళ్ళను వేరుగా కలిసాడు "ఏమి చేస్తున్నారు" అని ప్రతి ఒక్కరిని అడిగాడు? మొదటి వ్యక్తి, కఠినముగా, 'నువ్వు చూడట్లేదా? నువ్వే పిచ్చోడివా? నేను ఈ రాళ్ళను మోస్తున్నాను? అని సమాధానమిస్తాడు. రెండవ వ్యక్తి తన స్వరంలో గర్వంతో "నేను ఒక అందమైన చర్చిని కడుతున్నాను" అని సమాధానమిస్తాడు. మూడవ వ్యక్తి సంతోషంతో "దేవుని రాజ్యం కట్టుటకు సహాయపడుతున్నాను" అని చెప్తాడు.

పాఠం : మనమందరం మనం చేసేపని ముఖ్యమైనది అని భావించాలి అని కోరుకుంటాం. పువ్వులు సిద్ధపరచడం లేదా ఆవరణాన్ని ఊడవడం లాంటి సాధారణ పనులు ఎంతో ప్రాముఖ్యమైనవి ప్రజలు అర్ధం చేసుకొనునట్లు సహాయం చేయడం, వారు చేసే పని యొక్క విలువను గుర్తించడానికి, ఎక్కువకాలం ప్రోత్సహం కలిగి ఉండడానికి సహాయపడుతుంది.

ప్రశ్నలు : ఏ వ్యక్తి తాను చేసే పని చాలా ప్రాముఖ్యమైనదని భావిస్తాడని మీరు అనుకుంటున్నారు? వాస్తవానికి వారు చేసేపనులు విభిన్నమైనవా? ప్రజలు తాము చేసే పని యోగ్యమైనదని, ప్రాముఖ్యమైనదని భావించేటట్లు ఎలా చేయగలము?

**ఆప్షనల్ కార్యచరణ:**

ప్రేమ కార్యాలు చేయుటకు ప్రజలు ప్రోత్సహించబడే అయిదు మార్గాలను మనం ఇప్పటివరకూ చూసాము: దృవీకరించుట, గుర్తించుట, సంతోషించుట, ఇతరులతో కలిసి పనిచేయుట మరియు గొప్ప ఉద్దేశ్యాన్ని కలిగి ఉండుట. నేను వీటిలో ఒక్కొక్కటి చెప్తునప్పుడు మీరు ఏ మార్గాన్ని బట్టి ఎక్కువగా ప్రేరేపించబడ్డారో అది చెప్పినప్పుడు లేచి నిలబడండి (వాటన్నింటిని మరలా పట్టిక చేసి, వచ్చిన ఫలితాలను బేరిజు వేయండి)

- అందరూ ఒక పద్ధతిని ఎన్నుకొన్నారా? సాదారణంగా వారంతా విభిన్నమైన పద్ధతిని ఎన్నుకొంటారు.
- అందరూ విభిన్నంగా ప్రేరేపించబడ్డారు కనుక మన సంఘాలలో అన్నిరకాల ప్రజలను ప్రేరేపించే ఒక ప్రణాళికను సిద్ధపరచుకోవాలని చెప్పండి.
- వీటిలో ఎక్కువమందిచే ఎన్నుకోబడిన పద్ధతి ఏదైనా ఉందా? దానినే ఎక్కువ మంది ఎన్నుకొనుటకు కారణమేమైఉండవచ్చు? మీ సంఘంలో ఉన్న ప్రజలను ప్రోత్సహించుటకు ఈ పద్ధతిని ఉపయోగించగలిగిన మార్గాలు ఏమైనా ఉన్నాయా?

**సహాయకునికి సూచనలు:**

ఈ క్రింద ఇవ్వబడిన రెండు కథలు, వేర్వేరు సంఘాలు, ప్రేమకార్యాలను ఏవిధంగా ప్రోత్సహించాయో వివరించుట చేత బృందాన్ని ప్రోత్సహించి ప్రేరేపించుటకు ఉద్దేశించబడినవి. మీకున్న సమయాన్ని బట్టి, మీ గ్రూపు యొక్క నేపధ్యాన్ని బట్టి, ఏ కథను, దాని కార్యచరణను ఉపయోగించుకోవాలో నిర్ణయించుకొనండి.

మొదటి కథ, పాస్టర్ క్రింద ఉండే వ్యక్తుల బృందానికి సరిపోతుంది, అదేవిధంగా రెండవ కథ, పాస్టర్ గారికి / ఇతర నాయకులకు చక్కగా సరిపోతుంది. ఒక్క కథను ఎన్నుకోవడంలో ఏమాత్రం ఇబ్బంది పడకుండా, తరువాత ముగింపునకు వెళ్ళండి. ఒకవేళ రెండు కథలు ఉపయోగకరంగా ఉండి, గ్రూపు సభ్యులు వినడానికి ఆసక్తి కలిగి, ఎక్కువగా దృష్టిని కేంద్రికరించినట్లయితే, మీరు రెండవ కథను ఉపయోగించుటకు నిర్ణయించుకోవచ్చును.

**మొదటి కథ : ఒకటి నుండి అనేకం**

---

కలిసి పనిచేయడం ఐక్యమత్యాన్ని నెలకొల్పుతుంది మరియు ఇంకా మంచి పనులు చేయుటకు పురికొల్పుతుంది! మాడ్యూల్-2లో రోమా 12వ అధ్యాయం నుండి ఉన్న మన పాఠ్యాంశాన్ని జ్ఞాపకం చేసుకొనండి. మనమందరం సంఘం అనే ఒక శరీరంలో భాగాలుగా ఉన్నాం. అన్ని భాగాలో పనిచేసినప్పుడే శరీరం ఎంతో ఉన్నతంగా పనిచేస్తుంది. అన్ని బాగాలు ఒకే పని చేయవు కాని, అందరం ఏదో ఒక పనిమాత్రం చేస్తాము. మనమందరం క్రియాశీలకంగా ఉన్నట్లయితే, వ్యక్తిగతంగా చేసేదానికంటే ఎక్కువగా చేయగలం మరియు మన పరిచర్య చేస్తూ ఉండగా ఒకరినొకరం ప్రోత్సహించుకోగలము. ఓడిపోయిన ఒక ప్రేమకార్యం, అనేకులకు ప్రేమకార్యంగా మారుటలో ఎలా విజయం సాధించిందో తెలిపే ఈ కథను వినండి.

కొన్ని సంవత్సరాలు, చర్చి ఆవరణను ఊడవడానికి నియమించిన వ్యక్తి నిరంతరం ఎందుకు మారుతున్నాడో అర్థంకాక, సంఘం ఆశ్చర్యానికి గురైంది. ఎవరో ఒకరు ఆ పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారు. సంఘంలో వేరే పనులు స్వచ్ఛందంగా చేసేవారు కొన్ని సంవత్సరాల పాటు అదే పనిలో కొనసాగేవారు కానీ ఈ పని చేసేవారు ఎంతో త్వరగా మారిపోయేవారు? ఎందుకు తాము మానివేయాలనుకుంటున్నారని వాలంటీర్స్‌ని అడిగితే, స్పష్టమైన సమాధానం చెప్పడానికి వారు అయిష్టత కనబరిచేవారు. ఎవరో ఒకరు సంఘ ఆస్తికి ఒక బృందం ఉంటే మంచిదని సలహా ఇచ్చారు. ఇలా చేయడం యోగ్యమని చర్చి భావించి, తోటకు సంబంధించి ఒక బృందాన్ని ఏర్పాటు చేసారు.

ఈ రోజు చాలా మంది తండ్రులు, కొడుకులు మరియు ఇతర పురుషులు తోటకు చెందిన బృందంలో సభ్యులుగా ఉన్నారు. వారందరూ ప్రతి శనివారం ఉదయం 7 గం॥లకు కలుసుకుంటారు. వాళ్ళు ప్రార్థనతో ప్రారంబించి, ఇద్దరిద్దరుగా, పనిచేయడానికి, వివిధ పనులకు వెళ్తారు. ఇద్దరు చెట్లు కొమ్మలు నరకడానికి, ఇద్దరు ఊడవడానికి మొ॥నవి; ఉదయం 9 గం॥లకు అందరూ కలిసి కాఫీ తాగి, వారి జీవితాలలో జరిగే విషయాలను ఒకరితో ఒకరు పంచుకుంటారు. అందరికి పంచుకొనే అవకాశం ఉంటుంది. ఆ తరువాత ప్రార్థనతో ముగిస్తారు. తరువాత మరలా అందరూ కలిసి పనిచేయడానికి తిరిగివెళతారు. ప్రతివారం ఎవరో ఒకరి భార్య అందరి కొరకు భోజనం సిద్ధపరచి తీసుకొస్తుంది. అందరూ కలిసి భోజనం చేస్తారు. భోజనం చేసిన తరువాత, ఏపనైనా అందరూ కలిసి చేసి ముగిస్తారు. ఇప్పుడు ప్రజలు కొన్ని సంవత్సరాలుగా తోట పని బృందములో సభ్యులుగా ఉన్నారు. వారికి ఆరోగ్యం మంచిగా లేకపోతేనో, లేదా ఇతరత్రా కారణాల వల్లనో, వారు ఆ బృందం నుండి తప్పుకుంటారు.

చర్చించండి:

- వాలంటీర్లు ఎక్కువ కాలం పనిచేయుటకు దొహదపడింది ఏమిటి.
- కలిసి పరిచర్య చేయడం చాలా ప్రాముఖ్యమని మీరెందుకు అనుకుంటారు?
- ఐక్యమత్యం పెంపొందించడానికి వారు చేసిన కొన్ని పనులు ఏమిటి?
- ప్రజలు కలిసి పనిచేయునట్లు మనం ఏవిధంగా సహాయపడగలమో కొన్ని ఆలోచనలు ఏమిటి?

మీరు ఒకరినొకరు ప్రోత్సహిస్తూ ఉండగా, దేవుడు కూడా సంఘంలో ఉన్న సభ్యులందరిని ప్రేమకార్యాలు చేయుటకు ప్రోత్సహించాలని ప్రార్థించండి. ఈ విధంగా ఆయన వెలుగు మీ వెలుగు ద్వారా ప్రకాశిస్తూ, అందరికీ వెలుగునిస్తుంది.

ఆప్షన్ : ముగింపునకు నేరుగా వెళ్ళండి

**రెండవ కథ : పరిచర్య చేసే సంఘం**

---

మన సంఘాలు నిరంతరం ప్రేమకార్యాలు చేసే జీవిత విధానాన్ని (ఎప్పుడో ఒక్కసారి కాదు) అభివృద్ధి చేసుకొవాలనే కోరిక మనం కలిగి ఉన్నట్లయితే, అప్పుడు మనం మన సంఘం కోసం ప్రార్థన చేయుటకు తీర్మానించుకోవాలి. అప్పుడు మనం దేని గురించైతే మాట్లాడుతున్నామో దానిని చేయవలసిన అవసరత, మరియు

ప్రేమకార్యాలను నిరంతరం చేయవలసిన అవసరత ఉంది. తమ సంఘం, ప్రేమ కార్యాలు చేయుటను వారి జీవిత విధానంగా చేసుకొనుటకు ఎంతో కష్టపడిన సంఘాన్ని గూర్చిన కథను విందాము.

పాస్టర్ జేమ్స్, తాను కొంత ఓడిపోయినట్లుగా భావించాడు. ప్రజలు తన సంఘంలో పరిచర్య చేయాలనికోరుకునేవాడు కానీ, అది ఎలా చేయాలో అతనికి తెలియదు. అతని స్నేహితుడు ఒకాయన పాస్టర్ మోషే ఫోన్ నెంబర్ ఇచ్చి, సలహా కొరకు అతనికి కాల్ చెయ్యమని చెప్పాడు. అతను పాస్టర్ మోషేను పిలిచాడు. కొద్ది సమయం వారు సంభాషించుకున్న తరువాత పాస్టర్ మోషే, అతని సంఘంలో పరిచర్య చేసే వాతావరణాన్ని సృష్టించాలని అతనికి చెప్పాడు. పాస్టర్ జేమ్స్, పరిచర్య చేసే వాతావరణం అంటే ఏమిటో తనకు తెలియదని ఒప్పుకొన్నాడు. బాధపడకండి కొన్ని సంవత్సరాల క్రితం వరకు నాకు తెలియదు. మా ఆరాధనలలో ఒకదానికి రండి, నేను చెప్పిన దాని అర్థమెంటో నేను మీకు చూపిస్తాను అన్నాడు. చర్చి ద్వారం వద్దనే పాస్టర్ జేమ్స్, పాస్టర్ మోషేను కలిసారు. పాస్టర్ మోషే, కేవలం తనకున్న పెద్ద సంఘాన్ని చూపడానికి కాదు. యదార్థంగా తనకి సహాయం చేయాలనుకుంటున్నాడని చూసి అతను ఎంతో సంతోషించాడు.

వారు సంఘం లోపలికి వెళుతూ ఉండగా పాస్టర్ జేమ్స్ ఒక పెద్ద పోస్టర్ని గమనించాడు. దానిపై "పరిచర్య దినం, రోజున అందరూ భాగస్వాములవ్వండి అని రాసివుంది". దాని క్రింద 2 థెస్స. 3:13 నుండి "సహోదరులారా మీరైతే మేలు చేయుటలో విసుకవద్దు" అనే వచనం రాయబడి ఉంది. దాని క్రింద ప్రతినెలా, దాని క్రింద 2 లైన్లతో రాయబడి ఉంది. మొదటి వరుసలో, ఆల నెలలో చేసిన ప్రేమకార్యాల సంఖ్య, రెండవ వరుసలో సహాయం పొందిన వ్యక్తుల సంఖ్య, మూడవ వరుసలో సహాయం చేయుటలో భాగస్వాములైన వ్యక్తుల సంఖ్య రాసివుంది.

"ఇది ఏంటి" అని పాస్టర్ జేమ్స్ అడిగాడు. ప్రతినెల మాకు పరిచర్య దినం ఉటుంది. ఆ రోజుల్లో మా సంఘంలో ఉన్నవారు వీలైనంత మంది పరిచర్యలో పాల్గొనునట్లు మేము ప్రయత్నిస్తాం. నేను బోధించినప్పుడల్లా, ప్రజలను దీనికి నమోదు చేసుకొనమని ఆహ్వానిస్తాను మరియు సంఘంలో ఉన్న ఇతర వ్యక్తులు కూడా, వారి రోజువారి సంభాషణలలో ఇతరులను ఆహ్వానిస్తారు. కొంతమంది తోటలో పనిచేయడం లేదా గదికి రంగులు వేయడం ద్వారా సంఘంలో పరిచర్య చేస్తారు. మరికొంతమంది, ఎవరో ఒకరి ఇల్లు బాగుచేయడంలోనూ, లేదా పిల్లలకు ఫన్డే నడిపించుట ద్వారా సమాజంలో పరిచర్య చేస్తారు. ఇలాంటి పోస్టర్లు మా సంఘంలో చాలా చోట్ల ఏర్పాటు చేసాం. ఈ పోస్టర్లు పరిచర్య దినాన్ని గూర్చి ప్రజలకు జ్ఞాపకం చేస్తాయి మరియు ఎంతమంది ప్రజలు పరిచర్య చేస్తున్నారో చూడడానికి సహాయం చేస్తాయి. అదేవిధంగా వారు కూడా దీనిలో భాగస్వాములవ్వవలసిన అవసరతను గుర్తుచేస్తాయి. ప్రతినెల, ఎన్ని ప్రేమకార్యాలు చేయగలిగామో, ఎంతమంది సహాయం చేసారో, ఎంత మంది ఈ పనిలో భాగస్వాములయ్యారో రాస్తాము. ప్రతినెల ఈ పనిలో భాగస్వాములయ్యే వారి సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తాము: అని పాస్టర్ మోషే వివరించారు.

పాస్టర్ జేమ్స్, సంఘమంతటా తిరిగి చూస్తున్నప్పుడు అతను చెప్పింది నిజమని గమనించాడు. వేర్వేరు వచనాలతో ఉన్న అనేక పోస్టర్లు గోడలకు ఉన్నాయి. వెనకాల ఉన్న గోడకు గతంలో జరిగిన అనేక కార్యక్రమాలకు తాలుకూ ఫోటోలు చాలా ఉన్నాయి. ఇళ్ళు కడుతున్న ప్రజలు, రోడ్లు బాగుచేస్తున్న ప్రజలు, చర్చిని శుభ్రం చేస్తున్న ప్రజలు, పిల్లలకు బోధిస్తున్న ప్రజలు, వివిధ రకాల పనుల్లో భాగస్వాములైన వ్యక్తుల ఫోటోలు అనేకం ఉన్నాయక్కడ. ఆ ఫోటోలకు పైన, "పరిచర్యలో పాలిభాగస్తులవ్వండి, భాగస్వాములవ్వండి" అని రాసి ఉంది.

పాస్టర్ జేమ్స్ ఒక కుర్చిలో కూర్చున్నాడు. పాస్టర్ మోషే ఆరాధనను ప్రారంభించుటకు సిద్ధపడుతూ ఉండగా స్నేహపూర్వకంగా ఉండే ప్రజలు, ద్వారం దగ్గర నిలబడి ప్రతిఒక్కరిని పలకరించడం, ఒక మహిళ, గ్రుడ్డివారు, ముసలివాళ్ళు, కుర్చీలలో కూర్చొనుటకు సహాయం చేస్తూ, వారికి టీ ఇవ్వడాన్ని పాస్టర్ జేమ్స్ గమనించాడు. ఈ సంఘంలో అతను ఎంతో గొప్పగా ఆహ్వానించబడ్డాడని భావించాడు. మరియు దీనిని తన సంఘంలో అమలుచేస్తే బావుంటుందని అనుకున్నాడు.

ఆరాధన ప్రారంభమయ్యింది, యవనస్తులు ఒక నృత్యం చేసారు మరియు సంఘం పాటలు పాడారు. ఆరాధన తరువాత, ప్రజలు, వారి సాక్ష్యాలు పంచుకొనే అవకాశం పొందారు. ఒక వృద్ధ మహిళ ముందుకొచ్చి, ఆమె తన భర్తను ఎలా కోల్పోయిందో ఇప్పుడు తనకుతాను తన మనవడిని ఎలా సంరక్షిస్తుందో చెప్పింది తరువాత ఆమె, తన ఇల్లు ఎంతగా పాడైపోయి, నీళ్ళు కారుతుందో, మరియు తన మనవడు తన చదువులో ఎంతగా వెనుకబడి ఉన్నాడో వివరించింది. తరువాత కొంత మంది యవనస్తులు తన మనువడి దగ్గరకు వచ్చి, తన చదువులో ఫెయిల్ అవ్వకుండునట్లు, ట్యూషన్ కార్యక్రమానికి రావలిసిందిగా ఆహ్వానించారు. సంఘం తన పట్ల చూపిన జాగ్రత్తను బట్టి ఆమె ఎంతో గొప్పగా భావించి, సంఘానికి కృతజ్ఞతలు చెప్పాలనుకుంది. ప్రతి ఒక్కరు చెప్పబడిన సాక్ష్యాన్ని బట్టి కదలించబడ్డారు. పాస్టర్ మోషే గారు ముందుకు వచ్చి, ఇంటిని బాగుచేసిన బృందాన్ని ట్యూషన్ చెప్పిన బృందాన్ని ముందుకు వచ్చి నిలబడమని చెప్పారు. వారు ముందుకొస్తూ ఉండగా సంఘమంతా వారికి గట్టిగా అభినందనలు తెలిపారు. వారు ఎంతో ఆనందంతో ఉన్నారు మరియు వారు త్వరగా కూర్చున్నారు. పాస్టర్ మోషే గారు ఆ మహిళ కొరకు మరియు పరిచర్య కొరకు త్వరగా ఒక ప్రార్థన చేసారు - సహాయం చేయాలన్న వారి కోరికను బట్టి, దేవుడు వారిని వాడుకొన్న విధానాన్నిబట్టి, దేవునికి వందనాలు చెప్పారు. మరియు సంఘం వారి ప్రేమకార్యాల ద్వారా నిరంతరం దేవుని నామానికి మహిమ తీసుకువచ్చేలా సహాయం చేయమని దేవుని అడిగారు. తరువాత పాస్టర్ మోషే గారు, సంఘానికి మరో 2 వారాలలో పరిచర్య దినం వస్తుందని గుర్తుచేసారు. వారు దేవుని రాజ్యాన్ని కట్టాలనుకున్నట్లయితే, ఈ శరీరమంతా కలిసిపనిచేయవలసిన అవసరత ఉందని గుర్తుచేసారు. శరీరంలో పనిచేయని భాగమంటూ ఏది ఉండదని, మానవ శరీరంలాగానే, ఏదైనా ఒక భాగం పనిచేకపోయినట్లయితే శరీరమంతా పనిచేయదని వారికి గుర్తుచేసారు. ఆ తరువాత ముందు తమ పేరు నమోదు చేసుకున్నవారు 'పరిచర్య దినం' నాడు, వారితో కలిసి పనిచేయుటకు ఎవరినైనాఅడిగారా లేదా అన్ని వివరాలు అడిగారు. ఆరాధన కొనసాగుతూ ఉండగా, పాస్టర్ జేమ్స్, అప్పటివరకూ అతను చూసిన వినిన సంగతులను పరిగణలోనికి తీసుకున్నాడు ఈ సంఘం నుండి చాలా మంది ప్రజలు నిరంతరం ప్రేమకార్యాలు చేయుటలో భాగస్వాములవ్వడంలో ఏమైనా ఆశ్చర్యం ఉందా? పరిచర్య వాతావరణం అభివృద్ధి చేయాలి అని పాస్టర్ మోషే చెప్పినప్పుడు ఆయన ఉద్దేశ్యం ఏమిటో అతను చివరకు అర్థం చేసుకున్నాడు.

ఈ క్రింది హెడింగ్స్‌ని చార్ట్‌పైన లేదా వైట్ బోర్డుపైన రాయండి. ప్రతి హెడింగ్‌కి ఈ కథలో ఉన్న సంఘం సేవ చేయడాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేయుటకు ఏం చేసిందో గుర్తించండి.

- బోధించడం మరియు నేర్పించడం: పాస్టర్, సేవ చేయడాన్ని గూర్చి బోధించి, సేవ చేయుటకు ఇతరులను ఆహ్వానించాడు.

9వ పాఠ్యాంశంలో నిరంతర విద్యాబోధన గురించి మనం చర్చించాము. మీ సంఘంలో ఉన్న నాయకులు,

పరిచర్య చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించడం కీలకం. మన ప్రజలు, వారి సమాజాలకు సేవ చేయుటకు దేవుని పిలుపును గూర్చి వారికి తెలియకపోతే, వారు సేవ చేయకపోవడంలో ఆశ్చర్యపడవలసింది ఏమి లేదు.

- పరిచర్య చేయడాన్ని ప్రాధాన్యతగా పెట్టుకోవాలి : పోస్టర్లు నమోదు చేయించడం, జ్ఞాపకం చేయడం ఒక సంఘం లేదా ఒక బృందం ప్రేమకార్యాలు చేయాలనుకున్నట్లయితే, మనం (సంఘం) పరిచర్యను ప్రాధాన్యతగా పెట్టుకోవాలి. మీరు ప్రజలతో సంభాషించేటప్పుడు కూడా పరిచర్యను గూర్చి మాట్లాడేలా చూసుకోవాలి.

- అవకాశాలను సృష్టించుకోవాలి: ప్రేమ కార్యాల కొరకు నమోదు చేసుకోవాలి. కలిసి పనిచేయడానికి వ్యక్తులను ఆహ్వానించాలి.
ప్రేమ కార్యాలు చేయడం ద్వారా, ఇతరుల కూడా పాలిభాగస్థులవునట్లుగా మనం అవకాశాలను సృష్టిస్తాం. చాలాసార్లు, ప్రజలకు తాము ఎలా పరిచర్య చేయాలో తెలియకపోవచ్చు. విభిన్నమైన రకాల పనులను చేయుటకు ఆలోచించండి, అప్పుడు సంఘం యొక్క ప్రేమ కార్యాలలో అన్ని రకాల ప్రజలు భాగస్వాములౌతారు.

- సంఘస్తుల యొక్క నైపుణ్యాన్ని మరియు తలాంతులను ఉపయోగించుకోవడం -విధవరాలి కథలో నుండి ఉదాహరణలు.
సాధ్యమైతే సంఘంలో ఉన్నవారందరూ అనగా పిల్లలు, పెద్దలు, వికలాంగులు మరియు పేదవారిని కూడా పరిచర్యలో భాగస్థులను చేయడం చాలా ప్రాముఖ్యం. ప్రజలు ఏం చేస్తే తాము ఆనందిస్తారో అడగడానికి సమయం కేటాయించండి మరియు వారి ఆసక్తికి అనుగుణంగా వారిని ఎలా ఉపయోగించాలో ఆలోచించండి.

- ప్రజలను ఆహ్వానించండి : సంఘంలో ఉన్న వ్యక్తులు, సేవకొరకు ఇతరులు తమ పేర్లు నమోదు చేసుకొనుటకు ఆహ్వానించాలి.
చాలామంది ప్రజలు, వారు ఆహ్వానించబడనంతవరకూ స్వచ్ఛందంగా సేవ చేయుటకు ముందుకు రారు. యేసు తనతో కూడా పరిచర్య చేయుటకు తన శిష్యులను ఆహ్వానించిన రీతిగానే, మనం కూడా సేవ చేయుటకు ఇతరులను ఆహ్వానించే వ్యక్తులముగా మారాలి.

- స్వచ్ఛందంగా సేవ చేసేవారు నిరంతరం పురికొల్పబడుతూ ఉండాలి: ఫోటోలతో ఆనందించడం, ప్రేమకార్యాల యొక్క సంఖ్యను కనిపెడుతూ ఉండుటకు లక్ష్యాలు పెట్టుకోవాలి.
వాలంటీర్లకు ఏమి చెల్లించము కనుక వారు చేయగలిగిన దానికంటే ఎక్కువగా వారికి పని అప్పగింపకూడదని మనం గుర్తుంచుకోవాలి. మనం మాట్లాడుకున్న అంశాలు, ధృవీకరించుట, గుర్తించుట మొ॥వాటి విషయంలో వారు అలసిపోయినప్పటికీ నిరంతరం సేవ చేయునట్లు వారిని పురికొల్పుతూ ఉండాలి.

- వీటిలో ఏదైనా సంఘానికి తగినట్లుగా ఉన్నాయా?

- మీ సంఘం నేపధ్యంలో ఉత్తమంగా పనిచేసే ఆలోచనలు ఏమైనా ఉన్నాయా?

మీరు ఒకరినొకరు ప్రోత్సహిస్తూ ఉండగా, దేవుడు కూడా సంఘంలో ఉన్న సభ్యులందరిని ప్రేమకార్యాలు చేయుటకు ప్రోత్సహించాలని ప్రార్థించండి. ఈవిధంగా ఆయన వెలుగు, మీ వెలుగు ద్వారా ప్రకాశిస్తు, అందరికీ వెలుగునిస్తుంది.

**ముగింపు:**

---

మన సమాజాలలో ఉప్పువలె, వెలుగువలె ఉండడానికి మనం ఒకరినొకరం ప్రేమకార్యాలు చేయుటకు నిరంతరం ప్రోత్సహించుకుంటూ, ఒకరినొకరం ఉప్పువలె, వెలుగువలె ఉండవలసిన అవసరం ఉంది. మనమందరం వివిధ మార్గాల్లో సేవ చేసే సామర్థ్యాన్ని కలిగిఉన్నాం. మరియు ఆవిధంగా చేయుటకు మనకందరికి ప్రోత్సాహం అవసరం. ఎఫెసీ **4:16**లో "సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తనతన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా... ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది" అని చెప్తున్నది. మనకున్న వరాలను ఉపయోగించుకొనుటకు మనకు అవకాశాలు ఇవ్వబడుతుండగా మనం ఎదుగుతాం!!

సంఘంగా మన నిరీక్షణ ఏంటంటే- ప్రేమ కార్యాలు చేయడం ఏదో సమయానుగుణంగా చేయడం కాకుండా, జీవిత విధానంగా మారాలన్నదే.

వారి సంఘాల కొరకును ఒకరికొరకు ఒకరును ప్రార్థించుటకు ఇతరులను ఆహ్వానించండి. వాగ్దానం చేసినవాడు నమ్మదగినవాడు. ఆమెన్!!

------ // ------

## పాఠము 11 – ముగింపు – నమ్మకంగా ఉండటం

**ముఖ్య ఆలోచనలు:**

1. ఉప్పువలె, వెలుగువలె ఉండే సంఘాలుగా మనం తీసుకున్న తీర్మానాలను మనం నెరవేర్చవలసి ఉంది. అప్పుడు మనం సంఘముగా నిస్సారం కాకుండా ఉంటాము.

2. మన పురోగతిని పరీక్షించుకొనుటకు సాదారణ విధానాలు వాడటం, మన తీర్మానాలకు నమ్మకంగా ఉ ండుటలో ఎంతో ఉపయోగపడుతుంది.

**సహాయకునికి సూచనలు:** ఇది మాడ్యూల్ యొక్క ముగింపు ఇది 30 నిమిషాల సమయాన్ని తీసుకుంటుంది.

### పున:సమీక్ష:

---

**సహాయకునికి సూచనలు:**

మాడ్యూల్‌ని పునఃసమీక్షించుకొనుటకు కొంత సమయాన్ని తీసుకొని, ప్రతి సారాంశం నుండి ముఖ్య ఆలోచనలను నొక్కి చెప్పండి. విద్యార్థులను ఏఏ ఆలోచనలు వారిలో నిలిచియున్నావో ఈ మాడ్యూల్ ఫలితంగా వారు ఎంత విభిన్నంగా పనులు చేస్తారో పంచుకోమని అడగండి.

### నమ్మకంగా ఉండుట:

---

మూడవ పాఠ్యాంశంలో, మనం ఉప్పువలె, వెలుగువలె ఉండుట వలన దేవుడు మహిమపరచబడతాడని మాట్లాడుకున్నామని గుర్తుచేయండి. వ్యక్తిగతంగానూ, సంఘంగానూ, దేవుని మహిమ మన అత్యంత ప్రాముఖ్యమైన లక్ష్యం. ఇప్పుడు మనం తీర్మానం తీసుకున్నాము, కనుక మనం తీసుకున్న తీర్మానాన్ని అనుసరించుటలో జాగ్రత్తపడుటకు ఇష్టపడాలి, ఫలితాలను బేరీజు వేసుకోవాలి, వాటిని ఇతరులతో దేవుని మంచితనానికి సాక్ష్యములుగా పంచుకోవాలి.

- మీరు ఎప్పుడైనా, ఏదైనా చేస్తానని వాగ్దానం చేసి మర్చిపోయారా?
- మీ వాగ్దానాన్ని నెరవేర్చడం మర్చిపోయినప్పుడు అది ఎలా అనిపించేది?

### 11.1 మన విధేయతను కొల్చోవడం:

---

మనం మన విధేయతను నాలుగు ప్రాంతాలలో కొల్చోవచ్చు.

1. కార్యచరణ : ఎన్నిప్రేమ కార్యాలు చేసామో, ఎంత తరచుగా ఇతరులకు సేవ చేసామో, ఎంతమంది సహాయం పొందారో లాంటి వివరాలు నమోదు చెయ్యండి.

2. ఫలితాలు : మనం చేసిన కృషి యొక్క ఫలితాన్ని చూడవచ్చు. అనేకమైన ప్రేమ కార్యాలు చేసిన తరువాత కూడా మనమెలాంటి ఫలితాలను చూడకపోయినట్లయితే, ఏం జరుగుతుందో, ఎందుకు ఫలితం

కనబడటంలేదో ఆలోచించుకోవాలి. దీనికి ఎక్కువ సమయం అవసరమేమో లేదా మీరు మరింత నమ్మకంగా ఉండాలేమో లేదా దానర్థం మీరు మీ క్రియలను మార్చాల్సిన అవసరమున్నదేమో.

3. దృక్పథం : చెడు దృక్పదంతో పనికి నమ్మకంగా ఉండటం, విధేయత కాదు. హీనమైన మనస్సుతో సహాయం చేయడం, ఉప్పువలె, వెలుగువలె ఉన్నట్లు కాదు, మనం ప్రేమకార్యాలను మన హృదయములలో ప్రేమతో చేస్తున్నామా లేక వేరొక కారణంతో చేస్తున్నామా?

4. దేవుడు మహిమ పొందుతాడు: ఉప్పు మరియు వెలుగును గూర్చిన లేఖన బాగంలో, మనం మనుష్యుల ఎదుట చేసే సత్క్రియలు ఎవరిని మహిమపరుస్తాయని యేసు మనకు గుర్తుచేసారు? దేవునిని మహిమపరుస్తాయి. దేవునికి మహిమ రావాలనే ఆలోచనే మీరు కలిగివున్నారా లేదా అని నిరంతరం పరీక్షించుకోవాలి.

**చిన్న బృంద కార్యచరణ:**

- మీ విధేయతను కొలవగలిగే మార్గాలను గూర్చి ఆలోచించండి. ఈ స్థానంలో మీరు పెట్టాలనుకొనే కొన్ని మెట్లు (steps) ఏంటి?

**ముగింపు:**

---

మీరు భూమికి ఉప్పయి ఉన్నారు! లోకానికి వెలుగైవున్నారు. ప్రేమ కార్యాలు చేయుటలో మీరు నమ్మకంగా ఉండటం, పరలోకమందున్న మన తండ్రికి మహిమయు, మీ సమాజానికి మార్పును తీసుకొస్తుంది.

దేవుడు యెషయా 58లో ఇశ్రాయేలీయులకు, వారు బీదలను అవసరతలో ఉన్న వారిని సంరక్షించుటలో నమ్మకంగా ఉన్నప్పుడు ఏం జరుగుతుందని చెప్పాడో జ్ఞాపకం చేసుకొనండి. 8వ వచనం ఏం చెబుతుందో విని, నమ్మకత్వం వైపు నడుచుటకు ప్రోత్సహించబడండి.

"ఆలాగున నీవు చేసిన యెడల నీవెలుగు వేకువ చుక్కవలె ఉదయించును స్వస్థత నీకు శీఘ్రముగా లభించును" నీ నీతి నీ ముందర నడుచును, యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును.

దేవుడే మిమ్మును వెలుగువలె చేయువాడు. ఆయనే మన ప్రేమ కార్యాల ద్వారా మన భూమిని స్వస్థపరచువాడు. నీవు మొదలు పెట్టిన సాధన, సేవ చేసే జీవిత విధానంవైపు నిన్ను నడిపిస్తుంది. మరియు నీ ద్వారా దేవుడు పొందే మహిమ, నిన్ను వెంబడిస్తుంది. దేవునికి మహిమ కలుగును గాక.

దేవుని యొక్క వాగ్ధానాన్నిబట్టి, ఆయన నమ్మకత్వాన్ని బట్టి కృతజ్ఞతలు చెబుతూ ప్రార్థనతో ముగించండి.

------ // ------